Regd. No. H. 18. ఏడి ప్రతి 30 పైసలు శుక్రవారం 5-11-71

గణేష్ డ్రై ఫ్రూట్స్ సెంటర్ ఫోన్: 387.
పిస్తా, బాదం, జీడిపప్పు, చెర్రిస్‌ఫ్రూట్స్, అన్నిరకాలు
పైరకాల ఆల్ మిక్చర్స్‌బాక్సు
మా స్పెషాలిటి.
మావద్ద కిలో డ్రై ఫ్రూట్స్ కొన్న వారికి ఒక స్పెషల్ బాల్ పెన్ ఉచితం.
గణేష్ కాఫీవర్క్సు,
ట్రంకురోడ్డు - నెల్లూరు.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 43 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 44

6-11-71 శనివారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
BATTLE OF EL ELAMEN
బ్యాటిల్ ఆవ్ ఎల్ ఎలామెన్
భయంకర యుద్ధచిత్రం (కలర్)

మరో రెండు మంత్రిత్వాలు?
ప్రధాని తిరిగి వస్తేనే అడ్‌హాక్ కమిటీ

ముఖ్యమంత్రి నరసింహారావుగారు మళ్లీ ఢిల్లీవెళ్లారు. వచ్చేటప్పుడు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ చేత్తో పట్టుక వస్తారో లేదో తెలియదు. బహుశా ప్రధాని మంత్రి విదేశ యాత్రనుంచి తిరిగివచ్చే వరకు ఈ విషయమై నిర్ణయం జరగక పోయినా ఆశ్చర్యం లేదు.

ముఖ్యమంత్రి మాత్రం కేంద్ర ఆర్థిక మంత్రితో మన రాష్ట్ర ప్రభుత్వపు-రిజర్వు బ్యాంకు నుండి తీసుకున్న ఓవర్ డ్రాఫ్టుల గూర్చిన్నీ, ప్లానింగ్ కమిషన్‌తో మన వార్షిక ప్రణాళిక గూర్చిన్నీ సమాలోచన చేసేటందుకు ఢిల్లీ వెళ్లి వస్తానని చెప్పారు. ఢిల్లీ అంటూ వెళ్ళిన తరువాత అక్కడ పెద్దలతో కలిసినప్పుడు అన్ని విషయాలు మాట్లాడక తప్పదు. సంజీవయ్యగారిని కలుసుకున్నప్పుడు ప్రధానంగా ఈ విషయం గూర్చే మాట్లాడి ఉంటారు.

అనుకున్న దానికంటే త్వరలోనే మూడవ మంత్రుల జాబితాను ముఖ్యమంత్రి ప్రకటించారు. ఐదుగురు మంత్రుల ప్ర... ణ

మా హైదరాబాదు విలేఖరి

స్వీకరణకూడా జరిగిపోయింది. ఈ జాబితాలో ఆశ్చర్యాన్ని కలిగించినది చెంచు రామానాయుడుగారి పేరు వుండడం. అలాగే డాక్టర్ చెన్నారెడ్డిగారికి సన్నిహితుడైన యస్. వెంకటరామారెడ్డి పేరు అందులో లేకపోవడం.

మంత్రుల ఎంపిక పద్ధతినిబట్టి అటు బ్రహ్మానందరెడ్డిగారిని ఇటు డాక్టర్ చెన్నారెడ్డిని కూడా అసలు అధికారానికి వీలయినంత దూరంలో వుంచాలని ముఖ్యమంత్రి వుద్దేశిస్తున్నట్లు కనిపిస్తున్నది. కాంగ్రెసు అధినాయకుల వుద్దేశానికి కూడా ఇది అనుకూలంగా వుండవచ్చునన్నది సందేహంలేదు. ఐతే కాంగ్రెసు అధ్యక్షుడు సంజీవయ్యగారి కోరికలను మన్నించక ముఖ్యమంత్రికి తప్పలేదు. బ్రహ్మానందరెడ్డిగారి ముఖ్యానుచరులను, చెన్నారెడ్డిగారి అనుచర వర్గాన్ని వీలయినంత దూరంలో వుంచాలనుకున్నప్పుడు అదితప్పదు. ఐతే శాఖల పంపిణీలో ముఖ్యమంత్రి తమకు నమ్మకమైన వారికే ముఖ్యమైన శాఖలను ఇచ్చారు. కొన్ని కారణాలుగా క్రితం మూడు సంవత్సరాల నుంచి హోం శాఖకు పూర్వం లేని ప్రాముఖ్యత వచ్చింది. దాన్ని ముఖ్యమంత్రి తమ వద్దనే ఉంచుకున్నారు. ఆర్థిక శాఖను ఎని

—కొరవ 12 వ పేజీలో



రవాణామంత్రి శ్రీ గోపాల నాయుడుకు విందుచేసి, తమ సమస్యలను వివరిస్తున్న నెల్లూరు బస్ యజమానుల సంఘాధ్యక్షుడు శ్రీ కలవకూరు వెంకురెడ్డి (కె. వి. ఆర్.) ఎడమవైపు కూర్చొనివున్నవారు మంత్రి గోపాలనాయుడు; ఆయనప్రక్కనే జి. వ. చేర్మెన్ శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి

కరెస్పాండెంటు - ప్రిన్సిపాలు వ్యక్తిగత స్పర్థలతో

వీధినబడిన వెంకటగిరి కాలేజి!

వెంకటగిరి విశ్వోదయకాలేజి వ్యవహారాలు ముప్పైమూడువ పద్మాయి. కాలేజి కమిటీకి, ప్రిన్సిపాల్‌కుమధ్య యింతకాలం సాగుతుండిన ప్రచ్ఛన్నయుద్ధం యిప్పుడు బహిరంగమై, రచ్చలు రావిళ్ళలో కాలేజి తృప్తిపడ్తా-ది. ప్రశాంతంగా సాగవలసిన విద్యారంగం యుద్ధరంగమై కూచున్నది. బాగుకోరవలసినవారే, అభివృద్ధి కాంక్షించవలసినవారే యిందుకు మూలకారకులై, కాలేజిని విధ్వస్తనుచేసి నగ్నంగా నడివీధికెక్కించారు. అదృశ్యం అత్మహత్యా సదృశంగా వుంది; కాలేజి అభ్యున్నతిని

మా ప్రత్యేక విలేఖరి

వాంఛించే మాలాంటివారు యెంతో బాధకరంగా వుంది.

అసలువిషయం-వద్ద వుగింపలో విన్నవుగింప! అంతా విడమర్చిచూస్తే- చెప్పుకోదగిన విభేదాలు వుండడానికి అవకాశంలేదు. అనవసరమైన ఆవేశాలు, అవాంఛితమైన కావేషాలుమినహా యింకేమీ కనుపించడంలేదు.

1968లో వెంకటగిరికాలేజి స్థాపించినప్పుడు, కావలి విశ్వోదయులో పర్మనెంట్ లెక్చరర్‌గా వుండిన శ్రీ వై. వి. చలపతిరావునుమూడేళ్ళ లీనుమీద ప్రిన్సిపాల్‌గా నియమించుకున్నారు. ఆ లీవ్ గత జూన్ 30 తేదికి పూర్తయింది. ఇంక దయచేయమంటుందాయన్న కమిటి; పొమ్మనిలేదంటాడు చలపతిరావు. ఇది సామరస్యంగా పరిష్కరించుకోదగిన సమస్యే అయినా, స్పర్థలు రేగి, పట్టుదలలు పెరిగి, చివరికి తడిసి మోపెడయింది. కాలేజి స్టాఫ్‌లో చీలిక, కమిటీలో రెండువర్గాలు, ఆఖరుకి విద్యార్థులుగూడా రెండుపక్షాలుగా చీలి కాలేజిని భ్రష్టుపట్టిస్తున్నారు.

కాలేజి నిర్వహణాధిపత్యం వహిస్తున్న ఎడ్యుకేషనల్ సర్వీస్ సొసైటి అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింహారావుకు, ప్రిన్సిపాల్ శ్రీ చలపతిరావుకు ఇటీవల కొంతకాలంగా బేదాభిప్రాయాలు యేర్పడ్డాయి. చలపతిరావు లీవ్‌పీరియడ్ పూర్తికాగానే,ఆయన్ని మాతృసంస్థ అయిన కావలికాలేజికి సరెండర్‌చేసి, క్రొత్తప్రిన్సిపాల్‌ను నియమించుకోవాలని నరసింహారావు వుద్దేశం. లీవ్ పీరియడ్ యింకోనెలకు ముగుస్తుందనగా యీ ప్రతిపాదన కమిటీలో పెట్టి తీర్మానించారు. నెలనోటీసుకుబదులు, నెలజీతం యిచ్చివంపాలనుకొన్నారు. అందుకు చలపతిరావుకూడా అంగీకరించారట. అంతటితో అయితే యేచిక్కూ వుండేదికాదేమో! ఆతర్వాత చలపతిరావుమీద కొన్ని అభియోగాలు మోపి, షోకాజ్‌మెమో యివ్వారట. అడ్డాన్నిటిలో చాలావరకు వున్నాయంటారు. ఎట్లాగూ పోయేవానిమీద అభియోగాలు మోపడం తొందరపాటుగా కనిపిస్తుంది. చివరికి అవన్నీ వుపసంహరించుకొన్నారట. నెలజీతం తీసికొని వెళ్ళిపోవడానికి వొప్పుకున్న చలపతిరావు యీడార్జి మెమో రావడంతో తిరుక్కొన్నాడు; పట్టుదలకు పోయినట్టున్నాడు; ఆరునూరైనా కాలేజి వదలకూడదని నిశ్చయించుకొన్నట్టున్నాడు. నేరుగా హైదరాబాద్ రైలెక్కాడు. డి. పి. ఐ. వద్దకువెళ్ళి, కమిటీ వుత్తరువుమీద స్టే తెచ్చాడు. చలపతిరావు 'టెర్మినేషన్ ఆర్డర్' అమలుజరపవద్దు- అని డి.పి.ఐ. తాకీదుపంపాడు. కమిటీ నిర్ణయానికి యీ విధంగా యెసరు పెట్టడానికి చలపతిరావు ప్రయత్నించడంతో నరసింహారావు తదితరులు గట్టిపట్టు పట్టారు. కాలేజికి ప్రభుత్వం నుండి యేమీ గ్రాంటు రావడంలేదు; ప్రభుత్వమీద ఆధారపడిలేదు; ఇక డి. పి. ఐ. ఆర్డర్లను లాతరు చేయవలసిన అవసరం యేముంది- అన్నారట. అది తెలిసికొని చలపతిరావు మళ్ళీ హైదరాబాదుకు పరుగులెత్తాడు. నరసింహారావుకూడా ఆసమయంలో హైదరాబాద్‌లోనే వున్నాడట. మన మాజీ కలెక్టరు శ్రీ యస్. ఆర్. శంకరన్ - వెంకటగిరి కాలేజి ట్ల అత్యంత శ్రద్ధాసక్తులు వున్నవాడుగనుక- యిద్దరిమధ్య రాజీకి ప్రయత్నించారట. ఎవరి వైఖరివల్లనైతేనేమి రాజీ కుదరలేదు. చలపతిరావు హైకోర్టువారి పట్టాడు. డి. పి. ఐ. ని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖ కార్యదర్శిని, వెంకటగిరి విశ్వోదయను, తిరుపతి యూనివర్సిటీని ప్రతివాదులంచేసి రిట్ వేశాడు; కమిటీ నిర్ణయంమీద స్టే తెచ్చుకున్నాడు. వెంకటగిరి విశ్వోదయతప్ప మిగతావారు ఎక్స్‌పార్టీ అయ్యారు. హైకోర్టు స్టే ఆర్డరు

—కొరవ 12 వ పేజీలో



ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంలో నెల్లూరు జనసంబంధశాఖవారు కవులను సన్మానించారు. చిత్రంలో ఎడమనుండి కుడికి: సమైక్య ఆంధ్రప్రదేశ్ పటాన్ని వ్రాసిన ఆర్టిస్టు మునకుమార్, కొండవీటి రామకృష్ణయ్య, కె. వెంకటశివయ్య, ఆకుల సుబ్రహ్మణ్యం, మాలిశారెడ్డి, దీపాల పిచ్చయ్యశాస్త్రి, నవులూరి మాలకొండయ్య.

కాకినాడ ప్రి. డి. ము. కోర్టులో

O.S. 664/1966. E.P. 611/1970.

నున్న సత్తిరాజు —డి. హెచ్. ఆర్.
పాలిక వీరమ్మ —జె డెట్టర్.

ఈ దిగువ షెడ్యూలుదాఖలా జె డి. ఆర్. తాలూకు స్థిరాస్తిం పై డిక్రీదారు నిమిత్తం తే 31-11-71 ది ఉదయం 11 గంటల లగాయతు బహిరంగముగ వేలముకాబడును పాడుకొనువారు డిక్రీహోల్డరు అడ్వకేటు గారిని కలువవలయును.

షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా కాకినాడ తాలూకా టి. వేమవరం గ్రామం తాలూకు, పట్టా నెం. 11 రు 2, 3 జిరాయితి వల్లం యు 3-80 సెంట్లు (1.87 హె) హద్దులు:- [తూ] పుంత. [ప] దయినేటి కాల్వ. [ఉ] నిమ్మగడ్డ దినవారాయణ భూమి. [ద] పాలిక హాను. సదరుహద్దుల మధ్యస్తమైనభూమిన్ని అందలి నానావిధ వృక్షములు యావత్తును హక్కులు నిబవసర్లు వగైరా తోసహా వేలంకాబడును.

వాది కిమ్మతు రు. 6000/-
అమీనా కిమ్మతు రు. 76000/-

—పి గోవిందకుమార్
డి. హో. అడ్వకేటు.

పార్వతీపురం డి.ము. కోర్టులో

S. C. No. 132 of 1971.

వెద్దా జగ్గారావు —వాది.

Shantilal Dhanji & Co
219 Narshinath Street
Near Jain Temple Bombay-9.
—Defendant.

To
Shantilal Dhanji & Co
219 Narshinath Street
Near Jain Temple Bombay 9.
—Defendant.

ఈ నెంబరు ప్రతివాది కంపెనీకి పంపించిన 500 దాటలతా బకీను 170-90 పైసలు ప్రతివాది ల్లరాబట్టే నిమిత్తం పై కోర్టులో దావాను దాఖలుచేసిరి. యీ నెంబరు ప్రతివాది సమన్లు పుచుకొనక evade చేయుచున్నారు. యీనెంబ దావా ప్రతివాదికి నోటీసునిమిత్తం 8-11-71తేది వాయిదాపడినది గాన యీ నెంబరు ప్రతివాది 8-11-71 తేది పై కోర్టులో పగలు 11 గంటలకు హాజరుకావలెను, లేనియెడల అతని పరోక్షమందు విమర్శించబడునని ఇందుమూలముగా ప్రకటనచేయడమైనది.

—ఆర్. రామలింగస్వామి.
వాదితరపు అడ్వకేటు.

నంద్యాల ప్రి.ము.మే. కోర్టులో

S. C. 174/70 E. P. 67 71

గోతారిసాయిగారి లబ్జుర్ భాదరు—
—వాది. (డి. హో.)
మిడుతూరు చిన్నయెర్రన్న S/O పుల్లన్న, అయలూరు. —ప్రతివాది (జె. డి.)

షెడ్యూలులో కనన ప్రతివాదితాలూకు ఆస్తిని వాది డిక్రీ బాకీక్రింద పై కోర్టువారు 8-12-71 తేదిన వుదయం 11 గంటలకు వేలం వేయుదురు. కావలసిన సవాలుదార్లు పబ్లిక్ వేలములో పాల్గొనవచ్చును.

షెడ్యూలు :- నంద్యాల స. డి. లోని అయలూరు గ్రామము పొలములోని భూమి వివరము:-

స. డివి.	స. నెం.	విస్తీర్ణము.
"	333/2	0-24 సెంట్లు
"	333/1	0-12 సెంట్లు

మరియనునుబేను మాలపంపుది.

—ఎ. శేషపాని, అడ్వకేటు

పసిరికలు-
-కామెర్లు
భయపడపనిలేదు
డాక్టర్ సి. రామయ్యంగార్
రంగనాయకులపేట – నెల్లూరు.

జమీన్‌రైతు

శ్రీ విరోధికృతు కార్తీక బహుళ తదియ శుక్రవారం 5-11-1971

ఒరిస్సా జలప్రళయం

కరువులు, వెల్లువలు మనకు నిత్యసమస్యలై పోయినాయి. అభివృద్ధికి, అభ్యున్నతికి, ఆహార స్వయంపోషకత్వానికి మానవ కృషి జరుగుతుంటే; దాన్ని వమ్ముచేస్తున్నది ప్రకృతిశక్తి. ఒకరకంగా ఇది ప్రకృతి-మానవునిమధ్య సంఘర్షణగానే కనబడుతుంది.

లేకుంటే ఉత్తర భారతదేశం వెల్లువల నష్టాన్నుండి ఇంకా పూర్తిగా తేరుకోలేదు. దక్షిణాది రాష్ట్రాలు దుర్భిక్షంతో, తిండి కరువుతో సతమతమైపోతున్నాయి. ఇంతలోనే ఒరిస్సాలో జలప్రళయం. అక్టోబరు 29,30 తేదులలో అక్కడ ప్రకృతి విలయతాండవమే చేసింది.

ఉత్తరాది వెల్లువలు, దక్షిణాది దుర్భిక్షము ఒకయెత్తు; ఈ ఒరిస్సా బీభత్సం ఇంకో ఎత్తు. దీనితో పోల్చాగింది, గత సంవత్సరం తూర్పుబెంగాల్‌లో (బంగ్లాదేశ్) సంభవించిన పెనుతుఫాను, ఉప్పెన. ఇప్పుడు ఆ తుఫాను ఉప్పెనలే ఒరిస్సాలో ఘోరకలిని కలిగించాయి. నూటపదిమైళ్ళ వేగంతో గాలి ప్రచండంగా వీచింది; దానితోకూడా కుండపోతగా వర్షం; ఇది చాలదన్నట్లు సముద్రం పొంగి పదిహేను అడుగుల ఎత్తున ఉప్పెన గ్రామాలను చుట్టుముట్టింది. నూరుమైళ్ళపొడవు, ముప్పై మైళ్ళ నిడివిగల ప్రాంతం ఈవిలయానికి గురయింది. పారిపోయి ప్రాణాలు రక్షించుకునే తరుణంకూడాలేదు. ఎక్కడికి పరుగెత్తుతారు? ఎంత దూరంపోతారు? వేనకువేలమంది నిండు ప్రాణాలతో బలియైపోయ్యారు. దాదాపు ఇరవై ఐదు వేలమంది ప్రాణాలు కోల్పోయివుంటారని అనధికార అంచనా. అధికార్లు ఐదు వేలు అంటున్నారు. అది పాతికవేలుకాని, ఐదువేలుకాని; ఆ బీభత్సపు విస్తృతిని బట్టి వూహించి చెప్పడమేకాని, ప్రమాదానికి గురైన ప్రాంతాలతో ఇంకా సంబంధాలే సాధ్యంకాలేదు. రోడ్లులేవు, టెలిగ్రాములులేవు, టెలిఫోన్లు లేవు; అన్నీ పునర్ధ్వంసంఐతే, రాకపోకలకు అవకాశం కలిగితేతప్ప, ప్రాణనష్టాన్ని గూర్చి సరైన అంచనారాదు; వచ్చే వీలులేదు.

దరిద్రుడు తలగడగబోతే వడగండ్లవాన వచ్చినట్లు; పాకిస్తాన్ తుపాకులను తప్పించుకొని, వూపిరుంటే వుప్పుతమ్మ కొని బ్రతుకవచ్చునని, కట్టుగుడ్డలతో మనదేశానికి పారిపోయివచ్చిన బంగ్లాదేశ్ కాందిశీకులనేకమంది, ఈ ఒరిస్సా విలయంలో చిక్కుకొనిపోవడం, హృదయ విదారకమైన విషయం. ఒక్క క్యాంపులోనే రెండువేల ఐదువందల వరకు స్త్రీలు పురుషులు, వృద్ధులు పిల్లలు దుర్మరణం పాలయ్యారు. వారిని మృత్యువు ఇక్కడకు కూడా తరుముకొనిరావడమనేది విధి బలీయమనుకోవలసిందే.

ప్రాణనష్టమే ఇంత భయంకరంగావుంటే, ఆస్తినష్టం ఇంకెంత బీభత్సంగా వుంటుందో వూహకు అందనిది కాదు. యాభైలక్షల మందైనా ఈ వుపద్రవంలో చిక్కుకొని, నష్టపోయి వుంటారని అంచనా. రెండుజిల్లాలు దెబ్బతిన్నాయి. నూటికి తొంభై ఇళ్లు నేలమట్టమై వుంటాయంటారు. ఇకవైశాలం పంట కూడా చేతికిరాదు. ఇక ప్రభుత్వ ఆస్తులకు కూడా విపరీతమైన నష్టం సంభవించింది. ఈ శతాబ్దంలో ఇంతటి విలయం లేదని చెప్తున్నారంటే, ప్రకృతి ఎంతక్రూరంగా విరుచుకపడిందో విదితమవుతుంది. నష్టం కొన్నివందల కోట్లుగా లెక్కవేస్తున్నారు. ఇటువంటి సందర్భాలలో కలిగే నష్టం అసలు పూర్తిగా లెక్కకురాదు.

అప్తులను, ఇల్లు వాకిళ్ళను, గొడ్డగోద, సర్వస్వం కోల్పోయి విలపిస్తున్న ఒరియా సోదరులపట్ల భారతజాతి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి లండన్ నుండి పంపిన సానుభూతి సందేశం జాతి అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తున్నది. ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ బీభత్సానికి గురయిన ప్రాంతాన్ని సందర్శించారు; సహాయక కార్యక్రమాలకు రెండుకోట్ల రూపాయలు మంజూరుచేశారు. బాధితుల సహాయం విషయంలో ఆర్థికలోపం అనేది అడ్డు రాదని ప్రకటించారు. ఇంతతొందరలో క్షణాలమీద ఆపదలో వున్న ఒరియా ప్రజల సహాయానికి భారత ప్రభుత్వం రావడం అభినందనీయం.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ విశ్వనాథదాస్ సహాయక కార్యక్రమాలను యాభైకోట్లయినా కావాలన్నారు. సర్వస్వం కోల్పోయిన యాభైలక్షలమంది బాధితుల పునరావాసానికి అది పెద్ద మొత్తంకాదు. కాని భారత ప్రభుత్వం స్థితి బాగులేదు. ఒకవైపు యుద్ధ సన్నద్ధం కావలసివస్తున్నది; ఇంకోవైపు ఈ పాటికే వరదలకు, క్షామాలకు గురియైన ప్రాంతాలకు కోట్లకుకోట్లు సహాయం చేయవలసి వస్తున్నది. వీటన్నిటికి మించి కోటిమంది బంగ్లా కాందిశీకులను పోషించవలసివస్తున్నది. తలకు మించిన భారంతో, ఆర్థిక అననుకూలాలతో అది సతమతమైపోతున్నది. ఒరిస్సా వంటి వుపద్రవాలు వచ్చినపుడు ఎక్కువగా సహాయపడమని కోరేవారే, అదనంగా పన్నులు వేసినపుడు వ్యతిరేకిస్తారు, విమర్శిస్తారు. భారతప్రభుత్వ స్థితికూడా సానుభూతి చూపతగిందిగానే వుంది!

అంతా సహాయం ప్రభుత్వం చేయడం సాధ్యంకాదు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలుకూడా యథాశక్తి తోడ్పడాలి. ముఖ్యంగా ధనికులు సహాయపడాలి. దేశంలో ఒకప్రాంతం నష్టానికి గురైతే, తక్కిన ప్రజలు తమను ఆదుకోగలరనే విశ్వాసాన్ని ఆప్రాంతం వారికి కల్గించాలి. దేశప్రజలు ఆపదలో వున్న ఒరియా సోదరులను అన్నివిధాల ఆదుకోగలరనే ఆశిస్తాము. ప్రకృతి కర్కశతకు గురియైన ఆ దురదృష్టవంతులకు మరొకసారి సానుభూతి తెల్పుతున్నాము.

WANTED

For R. V. M. High School, Venkatagiri Town Qualified Grade II Telugu Pandits Apply to Correspondent with a copy to the Dist. Educational Officer, Nellore.

C. SITARAMA SASTRI,
Correspondent
R. V. M. High School,
Venkatagiri Town (Nellore Dt.)

జనవాణి

మేము బ్రతకాల్నా వద్దా?

చూస్తూ చూస్తుండగానే సేర బియ్యం 160 పైసలు పలికింది. మనం తెప్పర్లేలోగా పుట్టి ధాన్యం రూ 900 లు దాటినా ఆశ్చర్యపడనక్కరలేదు. పండే పూర్ణలోనే పరిస్థితి యిలాగుంటే వరన్నాన్ని స్వామి బుగ్గిగా చూచుకొనే ప్రాంతాలవారికడ గండ్లు వేరే వివరించాల్నా!

మాసూళ్లలో పుట్టి రూ. 540 లు. దొంగరవాణో, ధాన్యాన్ని దాచివుంచడమో, సమర్థవంతమైన ధరల కంట్రోలు పద్ధతి లేనందునో, ధరలను అదుపులో పెట్టలేని ప్రభుత్వపు అశక్తతో-కారణాలు ఏవైతేనేం ధరలు చుక్కలంటేయి. ఏమన్నా దేశం మొత్తంమీదగాని, రాష్ట్రంలోగాని పంట తగ్గిందాలంటే, అదీలేదు. ధరేమో హద్దు అదుపులేకుండా పెరిగిపోతున్నది. మాసూళ్లకు యివతల పుట్టికి రూ 300 లు ధర పెరిగింది. ఫలితంగా బీదవాళ్ళ బ్రతుకు దుర్భరమైంది.

పరిస్థితిని సాకల్యంగా ప్రభుత్వం పరిశీలించి ధరలను అదుపులో పెట్టడానికిగాని, స్థిరీకరించేందుకుగాని జాగ్రత్తలు వహించాలి; సత్వర సహాయక చర్యలకు పూనుకోవాలి. పరిస్థితి చేయిదాటిపోతే తిండి దొంగలు బయలుదేరుతారు. అశాంతి మరింత హెచ్చితే సంఘ విద్రోహశక్తుల విజృంభిస్తాయి.

ప్రజలలో అలజడి లేదనుకోవడం పొరపాటు. ఇప్పుడిప్పుడే ఆందోళన మొదలైంది. పరిస్థితులు విషమిస్తే అది పరాకాష్ఠకు చేరుకోవచ్చు. వర్షాలు ఆలస్యంగా పడడంతో నాట్లు, కలుపులు ఇంకా పూర్తిగాలా. యీ వారాంతానికి అవీ ముగియవచ్చు. చేతుల్లో నల్లగింజలు అయితం దడంతో బియ్యంధర వాటింతగా బాధించడంలే. పనులైపోయినప్పుడుగాని ఎబ్బర గోలెత్తరు. ఇక మధ్యతరగతి కుటుంబాలు, ఉద్యోగులసాద వినవక్కరలేదు. పండిన పంట సగం కాలానికి కూడా రాని చిన్న రైతులు అప్పులతో సతమతమౌతున్నారు, 'పెట్టుబడుల' వలలలో చిక్కుకొంటున్నారు.

మాసూళ్ళ యివతల ధాన్యంధర వివరీతంగా పెరగడంలో అర్థం కర్థంలేదు. వ్యవసాయఖర్చులు ఎక్కువైనాయా అంటే పెద్ద మార్పేమీలేదే! మరి, ఏమిటీఘోరం! ధరలు పెరగడానికి ఎవరు కారకులు? ఎవరు పరిస్థితిని Expect చేసి నాలుగు చేతులా ఆర్జిస్తున్నారు?

వ్యవసాయ పెట్టుబడులను, ప్రజల కొనుగోలు శక్తిని పరిగణలోకి తీసుకొని న్యాయబద్ధమైన ధరను నిర్ణయించడం అవసరం. ప్రతియేటా ఈరోజుల్లోనే ధరలు పెరిగిపోతున్నాయి. ఇది శ్రద్ధగా గమనించవలసిన విషయం. మార్కెట్ రేటును యీ పీరియడ్‌లో కంట్రోలు చేసేందుకు తగు చర్యలు ముందుగానే తీసుకోవాలి. బలహీన వర్గాల కోసం పాటుపడుతున్నామన్న ప్రభుత్వం చేతలలో తనపన చూపించాలి. గత వేసవి మండుటెండల్లో వీచిన సోషలిష్టు పైరగాలికి పులకించిన సామాన్యుడు భ్రమచెంది పడిపోకుండా చూడవలసిన బాధ్యత పాలకులమీద ఉంది.

అడుగడుక్కు తక్కర్తి, లోభం, దగాలకు పాలుపడే నేటి వాతావరణంలో బియ్యం చౌకగా బీదలకు అందాలి. చౌకడిపోలలో సక్రమమైన పంపిణీ జరగాలి. బియ్యం దొంగలను, నేరస్థులను కఠినంగా శిక్షించాలి. సమర్థవంతమైన చర్యలు గైకొని బియ్యపు దొంగరవాణా ఆపాలి.

వ్యాపారంలో ధార్మికత, నైతికతకు స్థానం వుండన్నారు పూజ్య బాపూజీ. సొంత లాభం కొంతమానుక దేశక్షేమం, సోదర మానవ కళ్యాణం దృష్ట్యా వ్యాపారం ఉదారంగా వ్యవహరించాలి. తెగించాకా లాగడం ధర్మంకాదు. అతి ఎంతటి వివరీత పరిణామాలకు దారితీస్తుందో ఇటీవల చరిత్ర ఋజువుచేసింది. చరిత్రనుండి గుణపాఠం నేర్చుకోవడం అవసరం. భూస్వామ్యము కూడా ఒక కల్పన. భూస్వామ్యులను లొంగదీయడం కంటె ఆ పారిశ్రామికులను లొంగదీయడం సులభం- యీ అవ ప్రధను వీరు తొలగించుకోవడం మంచిది.

సోషలిష్టు సమాజాన్ని చట్టాలతోనే నిర్మించగల మనుకోవడం శుద్ధ అవివేకం. అంతెందుకు, ఏ ఉన్నత లక్ష్యాన్ని సాధించాలన్నా వ్యక్తి మనోవికాసంపై ఆధారపడి వుంటుంది. మంచి మనిషి మంచి సంఘానికి దోహదకారి. మనిషి పెరిగినపుడు ప్రభుత్వం యంత్రాంగంగా మాత్రమే పని చేస్తుంది. కాలుష్యం, దానవత్వం పెచ్చు పెరిగినపుడు చట్టం నిర్వీర్యమవుతుంది. ఆపిరాదనపుడు అధికృత, ప్రాథమిక హక్కులకు, మానవ సత్వాలకు భంగం వాటిల్లిందని గావుకేకలు పెట్టేకంటె సామాన్యానికి కావల్సి సంక్షేమ, స్వారాత్యాలకు బాటలు వేస్తే భంగపాటు పొంద నక్కరలేదు.

నెల్లూరు. —"సామాన్యుడు"

"అవమానం, అన్యాయం"

ఆంధ్రరాష్ట్రం తెచ్చిన అమరజీవి పొట్టి శ్రీరాములు నెల్లూరువారు. ప్రత్యేక రాష్ట్రం కోసం నెల్లూరుజిల్లా యువకులు 22 మంది ఆహుతైనారు. అటువంటి త్యాగాలుచేసిన ప్రముఖ జిల్లాకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం అన్యాయం; అది జిల్లాలోని రాజకీయవాదులందరికి అవమానకరమే. ఇప్పటికైనా నెల్లూరు ప్రముఖులొకరికి మంత్రిత్వమివ్వడం అవసరమని మనవిచేస్తున్నాను.

సూళ్ళూరుపేట — డా. కటారి మునుస్వామి, ఎం. ఎల్. ఎ.

అసమంజసం

నవంబరు 1 తేది వుత్సవంలో నెల్లూరు జనసంబంధ శాఖవారు "సమైక్య ఆంధ్రప్రదేశ్" అనే పటాన్ని కలెక్టరుగారిచేత ఆవిష్కరింపజేశారు. అందులో తెలంగాణా, రాయలసీమ, సర్కార్ ప్రాంతాలు వేర్వేరు రంగులలో చూపబడినవి ఆంధ్రప్రదేశ్ అంటే ఈ మూడుప్రాంతాలతో కూడినదే; దాన్ని ప్రత్యేకంగా 'సమైక్య' అని పిలువ బనిలేదు. ఆ విధంగా పిలవడం విభిన్న ప్రదేశాల సమూహ్య అనేతంగా వుంటుంది. తెలుగుజాతి అంతా ఒకటేనని, తెలుగువారందరిదీ ఒకేరాష్ట్రమని చెప్పుకుంటున్న వుడు, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన 16 ఏళ్ళ తర్వాత 'సమైక్య' అని పిలవడం అసమంజసం, అర్థరహితం. మూడు ప్రాంతాలను వేరువేరురంగులలో చూపడం, వేర్పాటు ధోరణులను గుర్తుచేయడమే అవుతుంది. నెల్లూరు జనసంబంధశాఖ ఈ విధంగా ఎందుకు చేయవలసివచ్చిందో తెలియదు.

కవిసమ్మేళనం జరిపించడం శ్లాఘనీయం. శ్రీ కె. వెంకటేశయ్యగారి వుపన్యాసము, పద్యాలు సాహిత్యప్రియులకు విందుగా వుండినవి.

నెల్లూరు. —ప. నాగభూషణం

సుప్రభాతం రచయిత

వెంకటేశ్వర సుప్రభాతం రచయిత ఎవరంటే 'వారపత్రిక' లో సందేహం వెలిబుచ్చబడింది. నాకు తెలిసిన సమాధానం ఈ క్రింద వ్రాస్తున్నాను:

—తరువాత 11 వ పేజీలో

బాంగ్లాదేశ్ పొంగు : వివిధదేశాల నిజస్వరూపం

ఉత్తరకొరియా చర్యపైమన మార్క్సిస్టులేమంటారు?

వారం వారం

మనం కేవలం రష్యాతోనేగాక ఇతర దేశాలతో—ముఖ్యంగా చైనాతో—సాధారణమైన సత్సంబంధాలుంచుకోడానికి పూనుకున్నంతవరకు రష్యాతో మన స్పెషల్ సంబంధం లేదా మనతో రష్యా స్పెషల్ సంబంధం గట్టిగా వుంటుంది. ఈ మర్మాన్ని మరువకుండా మన ప్రభుత్వం వర్తించినంతకాలం, రష్యావల్ల మనకు రాదగిన ప్రయోజనమంతా రానేవస్తుంది.

అట్లాకాక ఈ స్పెషల్ సంబంధంలో రష్యా ఆదేశించేటట్లుగానూ, మనం దానినిపాలించే విధంగానూ వున్నాగాని దిక్కులేదప్పుడు. ఉదా:- ఈ వంద్వుంలేదేలోపల లేక అంతకు కొంచెం తరువాత, యుద్ధం వస్తే రష్యా సాయం పూర్ణంగా లభ్యమవుతుంది. కాని ఆ యుద్ధం ముగిసినప్పుడు జరిగే పరిష్కారంలో రాజీ వుండకూడదు. పరిపూర్ణ స్వతంత్రమైన బాంగ్లాదేశ్ కనీసమైన పరిష్కారం. భారత-రష్యా స్పెషల్ సంబంధాలలో మొగ్గ రష్యా వైపున వుంటే మనం దెబ్బతింటాం. అక్కడ జాగ్రత్తపడవలసి వుంటుంది.

తాష్కెంట్ ఒప్పందం సందర్భంలో రష్యా పూనికను గ్రహించాము. ఆతర్వాత జరిగిన ఘటనలన్నీ రష్యా శక్తినీ, చిత్తవృత్తినీ తెలియబరచినవి. ఒప్పందాన్ని ఉల్లంఘించిన పక్షాన్ని గట్టిగా రష్యా ఖండించివుంటే, ఈనాటి పరిస్థితి రావలసిన పని లేకుండెను.

అందువలన చర్య మనది—పరిష్కారం మనది—తోడ్పాటు మాత్రమే రష్యాది! ఇటువంటి పొత్తుకాలాన్నికి అంగీకరించిది రష్యా సాయపడుతుందా అని అడుగుతారేమో పాఠకులు? తప్పక చేస్తుంది—చేయక తప్పదు గనక—గత్యంతరంలేదు గనక!

అగ్రరాజ్యాలు సమీపించిన కొలదీ మనకొక విధంగా బలమేగాని, మరొకవిధంగా మనముందరికాళ్ళకు బంధాలని మరువకూడదు. అందువలన, జాగ్రత్తగానుండి, ముక్తివాహినికి సంపూర్ణంగా సాయపడడానికి మనం పూనుకోవలెను; దాని ఫలితాలకై సిద్ధపడి, అవసరం రాగానే చర్యకు దిగవలెను; ఇందులో ఇతరుల తోడ్పాటు వేషరతుగా రావలెను. మన రక్షణకు, శ్రేయస్సుకు ఇంకోమార్గం లేదు.

జయప్రకాశ్ నెత్తిన నోరుపెట్టుకుని మొత్తుకున్నా, కృపలానీ కోరినా, ఇతర పార్టీలన్నీ కోరినా ఇదే. ఇంతటి ఏకగ్రీవమైన అనుకూలాభిప్రాయం ఇదివరకే సమస్యకూడా రాలేదు. ఈ సమస్య మనకు జీవన్మరణ సమస్యగనక ఆవిధంగా జరిగింది. మనం నమ్మిన ప్రభుత్వం మన విశ్వాసాన్ని వమ్ము చేయదనే ఆశింతాం.

* * *

బాంగ్లాదేశ్ పొంగు అగ్రరాజ్యాల నిజస్వరూపాన్నేగాక ఇతర చిన్నరాజ్యాల నైజాన్ని వెల్లడించింది. ఆఫ్రాసియా ఖండాలలోని ముస్లింరాజ్యం ఒక్కటీ ముజీబుర్ రహమాన్ నిర్బంధాన్ని ఖండించలేదు; మానవకారుణ్యభావంతోనైనా శరణార్థుల విషయం పెద్దగా పట్టించుకోలేదు.

కాని ఉత్తరకొరియావంటి రాజ్యం ఈ సమయంలో యాహ్యా ప్రభుత్వానికి ఆయుధాలు పంపిందని వింటూవుంటే ఏమనవలెనో తెలియడంలేదు. ఇంతకుపూర్వపు అర్డర్లు కావచ్చు రవాణాగాని కొత్త ఆయుధాలు కావని సమాధానమిస్తారా? పూర్వం వైనా పంపకపోతే, ఇక పంపేది లేదని చెప్పకూడదా? ఇదేనా విమోచనోద్యమం పట్లగల ప్రేమ?

ఐతే, ఈ ప్రాంతపు సంగతి సందర్భాలు సంపూర్ణంగా తెలియని స్థితిలో ఆయుధసాయానికి ఉత్తరకొరియా అంగీకరించివుండవచ్చునని ఆ రాజ్యపు చర్యను సమర్థించేవారుంటారేమో?

కాని మన మార్క్సిస్టులేమంటారు? యాహ్యా కిరాతకాన్ని ఖండించక దానికి సాయపడే ధోరణితో మావో చైనా ప్రవర్తించినందుకు మన మార్క్సిస్టులు ఖండించారు గదా! ఆ పిమ్మట ఎర్రటి ప్రపంచంలో ఒక తృతీయశక్తిని తయారు చేయడానికి పూనుకొని అందులో అగ్రస్థానాన్ని ఉత్తర కొరియాకు వీరిచ్చినారుగదా!

ఇప్పుడీ ఉత్తరకొరియా చర్యపై వీరేమంటారు?

* * *

ఉత్తరకొరియా అంటే ఆ దేశ మహానాయకుడైన కిమ్ ఇల్ సుంగ్ సూక్తులు జ్ఞప్తికి వస్తున్నవి. తన దేశంలోని విద్యాబోధననుగూర్చి ప్రస్తావిస్తూ ఒక ప్రసంగంలో ఆయన ఇట్లనెను: "పురాతనకాలం నుండీ మన ప్రజలకు చాల అభివృద్ధి చెందిన సాంస్కృతిక జీవనం వున్నది. సమభావం కావలెననే వాంఛ వారికి ప్రగాఢమైనది. ధనము, అధికారములకంటె సత్యము—నైతికవర్తనముల ప్రధానములని వారి విశ్వాసం. ఇది మన ప్రజలందు గల రమ్యమైన గుణరాశి. యుగయుగాలుగా మనకీ పరంపర వస్తున్నది. ఇటువంటి నైతిక చరిత్రగల మనదేశంలో స్పష్టంగాతెలిసే ఉదాహరణలిచ్చి, విద్యాబోధనం చేయించవలెను."

ఇటువంటివాక్యాలు మనకు వివేకానందస్వామివంటి మహనీయులద్వారా ఏడుదశాబ్దాలక్రింతటనే వినిపించినవి. కాని, మన నవభారత నాయకులెవరైనా ఇటువంటి ధోరణి మనకు బోధిస్తున్నారా?

ఎంతసేపటికీ సంపాదన, సంపద పెంపు—ఇదేగదా ఆరాటం? పారకాటున గాంధీజీ, ఠాగూర్‌వంటివారెవరైనా కాస్త కదిలించిపోతే పిచ్చినటి? ధన్యవాచకాణి శ్రేష్ఠం, తత్ తదైవ ఇతరోజనః—అనిగదా గీతావాక్యం. ఇప్పుడు శ్రేష్ఠులెవరు? వారిని అనుసరిస్తూ సమాజంలో ప్రతిష్ఠను పొందేవారెటువంటివారు? దీనిని వివరించవలసిన అవసరం వున్నదా?

ఈ పరిస్థితి మారునంతవరకు మనకు నిజమైన విమోచనం కలగదు.

ఇది విన్నారా?

- అక్టోబర్ ఆఖరువారంలో బెంగళూర్ మహానగరంలో ముగ్గురు పీఠాధిపతులు (శృంగేరి, కామకోటి, పేజావర్) ప్రజలకు ధర్మప్రబోధం చేశారు. స్త్రీలకు ప్రత్యేకంగా వారిచ్చిన సందేశం: "మీరు తక్షణం పవిత్రమైన ప్రతిజ్ఞచేయండి. మీకొడుకుల పెండ్లిండ్లలో కట్నం అడగవద్దు, ఇచ్చినా స్వీకరించవద్దు. కట్నాలడిగేదిలేదనీ, స్వీకరించేదిలేదనీ శపథంచేయండి".

  తలిదండ్రులకు స్వాములవారలింకొక సందేశమిచ్చారు: "మీయిండ్లకు సమీపంలోవున్న ఆలయాలకు నిత్యం పిల్లలను పంపండి. అక్కడకు వారిని వెళ్ళవలసిందనిప్రోత్సహించండి. మీసంప్రదాయానుసారంగా రెండు నిమిషాలు ప్రతిదినం ప్రార్థన చేయవలసిందని పిల్లలను కోరండి".
- అరవిందయోగి ఎంతటి మహనీయుడో వివరించవలసిన అవసరంలేదు. అరవిందాశ్రమముండే పుదుచ్చేరిలో కేంద్రప్రభుత్వం ప్రతిపాదించిన ఒక విశ్వవిద్యాలయానికి అరవింద విశ్వవిద్యాలయం అనేపేరుపెడితే బాగా వుంటుందని పుదుచ్చేరి ప్రభుత్వం సూచించింది. ఆ కేంద్రపాలిత రాష్ట్రంలోని పార్టీలన్నీ అందుకు తమఅంగీకారాన్ని వెలిబుచ్చినవిగద ఆ సంగతిని కేంద్రప్రభుత్వానికి తెలియజేయడమైనది.

  ఇదితెలియగానే డి.ఎం.కె. పార్టీకి చెందిన విద్యార్థిబృందం ఒకటి విశ్వవిద్యాలయానికి తమ తమిళనాడు ముఖ్యమంత్రి

—కొరవ 9 వ పేజీలో

ఐ. రా. స. లో చైనా ప్రవేశం.....

నీ గొయ్యి నువ్వే తవ్వుకున్నావే ఓ ప్రపంచసంస్థా! ఇక ఈభవనంలో అడుగు పెట్టము— అని శపించి తాయ్‌వాన్ ప్రతినిధి ఐక్యరాజ్యసమితి సమావేశం నుంచి మావోచైనా ప్రవేశాన్ని ఆమోదించే ప్రతిపాదనపై వోటింగ్ రాకముందే వెళ్ళిపోయినాడు. అంతట చంగ్ - కై - షేక్ గర్జించాడు:"ఇకమావో చైనాపైదాడే దితథ్యం"

ఇంతలో మావోచైనా ఏమన్నదంటే "అమెరికన్ సైన్యబలం తాయ్‌వాన్ నుంచి తరలిపోవలెను. తాయ్‌వాన్ చైనాలో భాగం. అది ఇందులో కలిసిపోతుంది." ఇది వూహించే కాబోలు, తాయ్‌వాన్ రక్షణకై చేసిన ఏర్పాట్లన్నీ నిశ్చలంగా వుంటవని అమెరికా ప్రభుత్వం ప్రకటించింది.

చైనా ఐ. రా. స. లోకి వచ్చినందుకు అమెరికన్లు ఆనందించారు. చైనావిశాలమైన మార్కెట్ వారి దృష్టిలో వున్నది. కాని తాయ్‌వాన్ను తొలగించినందుకు ప్రపంచసంస్థపై ఆగ్రహించారు. ఆ సంస్థకిచ్చే విరాళాలను సర్కార్ నిల్పివేస్తుందని నిగ్సన్ అన్నాడు. కాని అమెరికన్ రాజ్యసభలో అత్యధిక సంఖ్యాకులువిరాళాలిచ్చి వేయవలసిందన్నారు.

మనదేశంలో రాతారాత తాయ్‌వాన్ తొలగింపు విషయమై ఎక్కువగా బాధపడ్డారు. మనప్రభుత్వం మొదట్నించి రష్యావలెనే ఏకచైనా వాదాన్ని, ఐరాసలో చైనా ప్రవేశాన్ని కోరింది. అందువలన దానికేమి బాధ కలుగలేదు. పైగా హర్షించింది. మన ప్రధానమంత్రి పర్యటన మధ్యంలో ఈ వార్త విని సంతోషాన్ని ప్రకటించింది, స్వాగతం పలికింది.

చైనా ప్రవేశం జరిగింది గనక తాయ్‌వాన్ గొడవపై రభసలు మళ్ళీ ఆరంభించకుండా, సామరస్య భావంతో అన్ని పక్షాలవారూ నడుచుకోవడం మంచిదని జయప్రకాశ్ అన్నారు.

చైనా ప్రవేశంతో ఐరాసలో కొత్తదిక్కు రాగలదని ఒకరంటున్నారు. ఇప్పుడు

లోకవృత్తం

రష్యా—అమెరికాలు అంగీకరిస్తే ఒక సమస్య తేలిపోతుంది. ఇకమీద చైనాకూడా కలిసి రావలెను. ఈ మూడు రాజ్యాలు అన్ని సమస్యల మీద కలిసివస్తవా అన్నది పెద్ద సంశయం.

అనుభవమే సంశయనివారణ చేస్తుంది.

* * *

ఇంత గొప్ప నాటకాన్ని ఐరాసలో ప్రవేశ మిప్పించినందుకు చైనా అమెరికా ప్రెసిడెంట్ పర్యటనకై బ్రహ్మాండంగా స్వాగత సన్మానాలు సిద్ధం చేస్తున్నదా? తెలియదు.

నిగ్సన్ దూత కిసింజర్ మళ్ళీ చైనా వెళ్ళివచ్చాడు. జనవరి తర్వాత పర్యటన అని మాత్రమే మనకు చెబుతున్నారు. ఇతర మర్మాలు ఏమేమి చైనాలో చర్చకు వచ్చినవో తెల్పలేదు.

అమెరికాను మర్యాదగా చైనా లొంగదీసుకొని వచ్చేటట్లున్నది. చైనా పైకి ఆర్భాటం చేసినా కడకు అమెరికాతో—మళ్ళీ మాట్లాడితే—తాయ్‌వాన్‌తో రాజీపడిపోతుందని రష్యన్లు అన్నారు. ఇప్పుడు వారి అభిప్రాయంలో మార్పువచ్చి వుంటుంది.

ఒక అడుగు వెనక్కు వేసినట్లు వేసి రెండడుగులు ముందుకు వేసి కార్యసాధన చేయవలెనని చైనా సంకల్పమేమో?

ఇంతకూ ఆ లిన్‌పియావో సజీవంగానే వున్నాడట; ఆయనకూ గౌరవప్రదమైన స్థానం ఏదో ఒకటి వుండనే వున్నదట. మావో తన బొమ్మలను అనేక తావుల నుంచి తీసివేయించమని స్వయంగానే ఆదేశించాడనికూడా అంటున్నారు.

ఈ చైనా వారి మర్మాలు తెలుసుకోవడం కష్టమే. తనకండ్ల ఎదుట తన సర్వాధికారం ఒకరికి దత్తమైపోతూవుంటే, ఒకరికిగాకుంటే ఒక సముదాయానికి దక్కిపోతూవుంటే దానిని హర్షించి, తన ప్రాముఖ్యాన్ని ఇక తగ్గించివేయడానికి ఒక రాజ్యనాయకుడు ప్రయత్నించడం విశేషమేమరి!

ఇటాయిల్‌లో టెంగోయర్, యుగోస్లావియాలో మార్షల్ టిటో ఆ కోవకు చెందినవారు.

మన రాజకీయవేత్తలు ఇటువంటి దృశ్యా

—కొరవ 9 వ పేజీలో

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

నెల్లూరు థర్మల్ స్టేషనులో బిల్డింగులకు
సున్నము వేయుటకు, రంగులు వేయుటకు

టెండరు నోటీసు

స్పెసిఫికేషన్ నెం 5/71-72

ఈ దిగువ నుదహరించిన పనులు చేయుటకు సీల్డుటెండర్లు దిగువ సంతకం చేసినవారిచే 16-11-71 తేది పగలు 3 గంటలవరకు తీసుకొని అదే రోజు సాయంకాలం 4 గంటలకు హాజరైన టెండరుదారుల లేదా వారి అధికారము పొందిన ప్రతినిధుల సమక్షములో తెరువబడును. టెండరుదారుడు రూ 1000 లు వ్రాసుచేయబడిన డిమాండు డ్రాఫ్టురూపములో "డివిజనల్ ఇంజనీరు" ఆపరేషన్ అండ్ మెయింటెనెన్సు ఫతేఖాన్‌పేట నెల్లూరు వారిపేర స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా కోపూరులో జమకట్టవలయును. టెండరుడిపాజిట్టు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు.

వ. నెం.	పని వివరం	షుమారు చేయ వలసినది	MDSS No.	యూనిట్‌కొలత అంకెలలో అక్షరములలో	అంకెలలో అక్షరములలో రేటు
1.	నెల్లూరు థర్మల్ స్టేషన్ యందలి కాపురముంటున్న బిల్డింగులు మరి ఇతర బిల్డింగుల గోడలకు, సీలింగ్సులకు, సన్‌షేడ్ మొదలైనవానికి మంచి గుల్లసున్నములో రెండుసార్లు సున్నంవేయుట	3,30,000. చ. అ.	69	100 చ. అ. (నూరు చ. అ.)	
2.	వేయవలసినదగ్గర చూపబడిన ప్రకారం రెండుసార్లు గోపీరంగు వేయుట.	22,000 చ. అ.	70	100 చ. అ. (నూరు చ. అ.)	

పై పని 30-12-71 తేదిలోగా పూర్తిచేయవలెను. ఇతర వివరములు ఆఫీసునుండి పొందవచ్చును. పై తెలిపినప్రకారం రాని టెండర్లు నిరాకరించబడును. ఎటువంటి కారణములు తెలుపకనే టెండర్లు నిరాకరించుటకు క్రిందివారికి సర్వ అధికారము కలదు.

జి. వెంకటేశ్వరరావు,
డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్సు,
ఫతేఖాన్‌పేట, నెల్లూరు. ఫోన్: 467.

చారిత్రకాంశాలు

ఓ సోమశిలా!

ఇంతచరిత్రావుండీ నీకు చరితార్థత చేకూరలేదే!

ఓ సోమశిలా, అయినా ఏమి నీతాయ మానం! ఇటుగో నీకు పునాదిరాయి అన్నారు, అంగుళేదు; ముందు సాఙత్ ప్రధానమంత్రే వచ్చి పునాదిరాయి వేస్తుం దన్నారు; అ తర్వాత అమెరికా, ముఖ్య మంత్రి బ్రహ్మానంద రెడ్డి రాబోతున్నా రన్నారు, అంతలోనే అయన బ్రహ్మాం డంగా దిగిపోయారు. ఇప్పుడొచ్చిన ముఖ్య మంత్రికి నీపైకి ఎక్కడుందో ఎత్తిచూపించే నాదులేరి? నీకోసం వుద్యమాలు నడిపి, స్పెషల్ ట్రైట్లు నడిపిన మహానాయకులు, ఇప్పుడు నీ మాట మరిచి మంత్రుల కోసం రాయబారాలు నడపుతున్నారా?

నెల్లూరుకు కావల్సింది– మంత్రిపదవి కాదు, సోమశిల. ఇంతకు ముందొచ్చిన మంత్రులెవ్వరూ నీ నీటి బకీతను చెల్లించమని లేక పోయారు, శాశ్వతమైన నీకు ప్రాణ ప్రతిష్ఠ చేకూర్చ లేక పోయారు. రేపు రాబోయే మంత్రి (వస్తేగిస్తే) నీమీద గురిపెట్టించుకొంటాడనే గ్యారంటీ ఏముంది?

ఇంతకూ నే చెప్పొచ్చిందేమిటంటే, మన స్వాములు ఈ మంత్రుల రాయబారాల్లో మళ్ళీ నీకూట మర్చిపోయ్యారే అని. రేపు రాబోయే ఎన్నికల్లోగానే (అంగ్లాదేశ్ వుద్యాన రేపు ఎన్నికలు జరక్కపోవచ్చు నని అప్పుడే తోశ్యాలు చెప్తున్నారు కొందరు) నీకు పొక వునాదిరాయి వేయించే మాటేమిటి?

అయినా ఇప్పుడు నీ మాట వుచ్చరించే వారే కరువైపొయ్యారే. కానీ నీ పేరులోనే నొప్ప అర్థం ఇమిడివున్నట్టు తోస్తున్నది నాకు. అమెరికావాళ్లు చంద్రమండలంవెళ్ళి రెండుచోటుల్లో మూన్ రాక్‌లు (moon rocks) పట్టుకొచ్చారు. 'మూన్‌రాక్'కు సరియైన తెలుగు తర్జుమా నీ పేరే– సోమ శిల. అయినా ఆ మాటంటే ఏమోనగ

బం. గో. రె.

'పండ్రిళ్ళ' అని మనవారు అనవాదం చేస్తున్నారు. పోనీ నీ ప్రాజక్టును వ్యసా దించక పోయినా; నీపేరును తారుమారుగా వాడుకోడానికేమి – దొచ్చింది? ఎంత కొర గానిదానవై పొయ్యావు నువ్వు?

ఇప్పుడు మద్రాసువాళ్లు మంది నీళ్ళ కరువు తీర్చుకోడానికి నీమీద కన్నువేసి నట్టున్నారు. నీనీళ్ళతో వాళ్ళు దాహం తీర్చుకోవాలని, నీకు మోక్షం కలగజేయా లని, ఏదో ఆంధ్ర ప్రభుత్వంతో నీగురించి సంప్రతింపులు జరిపి మాట ఖరారు చేసుకో వాలని వువ్విళ్ళూరుతున్నట్టు ఈ మధ్య పేపర్లో చూశాను. అరవ్వాళ్ళ తలుక్కోబట్టి అయినా నీకు మందిరోజులు రాకుండా పోతాయా అనిపిస్తుంది. అరూపంగా నైనా నెల్లూరు పల్లెలు కాస్త నీపేరిట బాగుపడక పోతాయా అని ధైర్యం కల్గుతున్నది.

ఇదిట్టావుంటే ఐదేళ్ల నా అసామీ పరిశోధనలో 'పాత గ్రంథం' ఒకటి నా కళ్ళబడ్డది. అందులో మళ్ళీ నీగురించిన ప్రస్తావన వొకటి కనపడి నీ చరిత్రచూది ముగ్ధుణ్ణయ్యాను. కొండనుత్రవ్వి ఎలుకను బట్టి ట్టయింది నా పని. ఒక సమాదిరాయి మీద నీ పేరున్న దాఖలా కనపడింది; అదీ ఈ దాఖలా; ఇప్పటికి 107 సంవత్సరాల క్రితంనాటి దాఖలా; అదీ ఈ ఉదంతం:

"Died on 1863, 30th September-William Aug. Leslie, son of Godfrey Leslie, an engineer on Somasila Project (Anicut) aged 1 year 10 months 22 days, by the side of Nellore Somasila Road about 2 furlongs from 43rd mile stone,Athmakur Taluk.

Shall we all die
We should die all
All die shall we
Die all we shall"

–ఇదీ ఆ పునాదిరాయి మీదవున్న శిలా క్షరాలు. 1863 సంవత్సరం ప్రాంతంలో, అంటే నేటికి 107 సంవత్సరాల క్రితం, సోమశిల ప్రాజెక్టు సర్వేనాటిది 'గాడ్ పే లెస్లీ' అనే ఇంజనీరు పనిచేస్తుంటే, అత్మకూరు తాలూకా నెల్లూరు – సోమశిల రోడ్డుమీద 43 మైలు, 2 వ ఫర్లాంగురాయి దగ్గర, ఆ ఇంజనీరు కొడుకు, 1 సంవ త్సరం పదినెలలా 22 రోజుల వయస్సు కలిగిన దిన్నారికొడుకు చనిపోతే, అక్కడ సమాధిచేసి పూడ్చిపెట్టిన దాఖలా ఇది. పాపం ఆ కొడుకు పోయిన దుఃఖంలో ఆ ఇంజనీరు ఆ సమాధి రాయిమీద ఇట్టా వ్రాయించాడా–

"ఛాయం మన అందరికీ మరణం
మన అందరికీ మరణం ఛాయం
ఛాయం మరణం మన అందరికీ
మన అందరికీ ఛాయం మరణం."

–ఇదీ ఆకథ. 107 సంవత్సరాల క్రితం సోమశిలప్రాజెక్టు సర్వేకృషిలో పాల్గొన్న ఆ ఇంజనీరు గాడ్ పే లెస్లీ కథ. ఇంకకు

Andhra Pradesh State Electricity Board

TENDER NOTICE

1) Sealed Tenders in the prescribed tender forms will be received by the undersigned upto 15 Hrs. on 15—11—71 for the following works.

2. SP. No.	Description	Aprox. Value	E M.D. to be paid
15/71-72	Transport of Different materials from vairious stores of A. P. S. E. B. to Gudur Central Stores.	Rs 50,000 to 1,00,000	Rs 625/-
16/71-72	Unloading of all materials from Railway wagons at Gudur R S. and transporting the same to Central stores at Gudur including loading at Railway station, unloading at Gudur Stores and stocking neatly.	50,000 to 1,00,000	625/-
17/71-72	Supply of 12.5MM H.B.G. metal and sand at Gudur Central Stores.	25,000	Rs. 625/-

3) The tenders must be send in the prescribed tender application forms to be purchased from the office of the Divisional Engineer Operation Kotamitta Road, Nellore. The cost of each tender spacification is Rs. 5-15.

The specifications will be sold upto 17 Hrs. on 12—11—1971.

4) Tender conditions are available in tender forms. Tenders without earnest money deposit and not in the purchased forms will be rejected.

(Sd.) V. S. MURTHY,
Divisional Elecl. Engineer,
Operation : Nellore.

నెలకు రూ. 3750 లు ఆదాయం!



సైన్యంలో పనిజేసి రిటైరైన దేశముఖ్ అనే అయన మహారాష్ట్రలోని అమరావతిలో ఒక పాడివరిశ్రమ కేంద్రాన్ని నెలకొల్పాడట. మొహసానారకం గేదెలు 29 పెట్టా డట. ఇవి 2½ మోతలు 3 మాసాలు మాత్రమే పట్టిపోయివుండే రకాలట. ఈ పారమ్‌కు అతను స్టేట్ బ్యాంకినుంచి 1 లక్ష 20 వేలు అప్పు తీసుకున్నాడట. వడ్డితో రోజుకు 225 రూపాయలు పోగా అని నిరలాభం రోజుకు రూ. 125 లట. అంటే నెలకు రూ. 3750 లన్నమాట! ఎంతలాభసాటి స్వతంత్ర జీవనం!

మించి వివరమేమీ తెలియదు ప్రస్తుతానికి. ఈ వివరం నాకు తటస్థపడజేసిన గ్రంథం పేరు "List of European tombs in the Nellore district with inscriptions thereon.,, (నెల్లూరు జిల్లాలో యూరోపియన్ల సమాధిరాళ్ళ జాబితా, వాటిమీద వున్న శాసనాలతో సహా") ఇది 1904లో 'నెల్లూరు కలెక్టరేట్ ప్రెస్'లో ముద్రించబడిన గ్రంథం. విచిత్రమేమిటంటే, నెల్లూరు కలెక్టరాఫీసులోని రికార్డు రూములో మనకు ఈ గ్రంథమూ కనపడదు, అకలెక్టరేట్ ప్రెస్ వున్న వివరమూ మనకు తెలియకుండా పోయింది. మన చారిత్రక స్పృహ అమాత్రంలోవుంది. అది ఎక్కడ క్రిమిదష్టమై పోయిందో ఏమోగాని, ఉన్నవిషయమేమిటంటే ఈ 1971 లోకూడా మనం ఇంకా సోమశిల ప్రాజెక్టుగూర్చి సర్వే జరుపుతూనేవున్నాం. సోమశిల గొంగళి ఎక్కడే సింది, అక్కడేపడివుంది! ఇదీ మనపరిస్థితి.

107 సంవత్సరాల క్రితం ఆ ఇంజనీరు సర్వేపరితమేమిటో, ఎంతవరకుసాగిందో మిటో మనకు తెలియదు. ఏస్టేట్ ఆర్కివ్స్ శాఖలో ఆరికార్డు క్రమగ్గుతున్నదో బయటకు తీసే చరిత్రకారుడు కరువైనాడు మనకు. ఆ చరిత్రాఖిరుది వున్న సోవరుడూ లేడు మనకు. ఈసర్వేలో ఆఇంజనీరు ఇంకా వీమేమి అవస్థపడ్డాడో, ఎంత డబ్బు ఖర్చు పెట్టారో వివరాలేమి తెలియడం లేదుగాని 1872లో ముద్రింపబడిన "నెల్లూరు బాస్వెల్ మాన్యువల్"లో మాత్రం సోమ శిల ప్రాజెక్టుగూర్చి ఈక్రింది దాఖలా కన పడుతుంది; అలకించండి:

"Two extensive schemes (in Nellore dt.) for securing water ...are now (1868) in Embryo... the other scheme is to erect an anicut at Someswaram ..... by a channel working its way to Podalakur... and the Krishna patnam rivers... This project originated with the Madras Irrigation Company, who have already sunk a large amount of money in the preliminary works, and whose design was to make this both an irrigating and navigable canal..." ఇదీ ఆ ప్రస్తావన. (పేజీ 658)

—కొరవ 8 వ పేజీలో

టెలివిజన్ వ్యవసాయ విశ్వవిద్యాలయం!

రష్యాలో విడియోస్టార్లలో అగ్రికల్చరల్ సైన్సెస్ (వ్యవసాయ శాస్త్రాలు) విశ్వవిద్యాలయం ఒకటి నెలకొల్పబోతున్నారట– ఐదు శాల లతో. హైర్ పెంపకం, పశు సంవర్ధకం, పండ్లతోటలు, కూరగాయలు, సంయుక్త - ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలకు సంబంధించిన అర్థిక విషయాలు– ఇవి ఆ పాఠ్యాంశాలు.

ఈ యూనివర్సిటీలో చేరదలచిన విద్యార్థి కాలేజికి పోనవసరంలేదు. ఇల్లు కదలకుండా టెలివిజన్‌లో వుపన్యాసాలు వినవచ్చు; అభ్యుదయ వ్యవసాయ పద్ధతులను చూడవచ్చు మనం ఈ దశకు ఎవ్వడు రాగలమో!

ఆంధ్రలో జొన్నపంటపై పరిశోధన

ఆంధ్రప్రదేశ్‌లో 25 లక్షల హెక్టారుల నేలలో జొన్నపంటను వండించుతున్నారు. దీనిలో ఎక్కువభాగము వర్షాధారములోనే వండించుతున్నారు ఆంధ్ర ప్రదేశ్‌లో సాలీనా 12 లక్షల టన్నుల జొన్నపంట వండుతూంది. మన దేశములో జొన్న పంటను పండించే రాష్ట్రములలో ఆంధ్ర వ్యవసేశ విస్తీర్ణములో మూడవ స్థానము, పంటలో నాల్గవస్థానము ఆక్రమించుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ పరిశోధనా కేంద్రములనుండి ఇంతవరకు సుమారు 20 మేలైన జొన్నరకములు విడుదలచేయ బడినాయి.

సమన్వయీకృత జొన్నపథకమ్రింద సి ఎస్ హెచ్–1, సి ఎస్ హెచ్–2 అను రెండు జొన్నరకములు విడుదలచేయబడి నాయి. ఈ రెండు జొన్నరకములు 150 సెం. మీ. ఎత్తువరకూ పెరిగి, హెక్టారుకు 2,500 కి. గ్రాం. పంటనిస్తాయి. సి. ఎస్. హెచ్.-1 రకం సంకరజొన్న 100 రోజుల లోను, సి. ఎస్. హెచ్.-2 రకం సంకర జొన్న 115 నుండి 120 రోజులలోను కోతకు వస్తుంది. ఖరీఫ్ పంట కాలములో ఈ రకములను పండించినప్పుడు పంట కోతకు వచ్చినప్పుడు వర్షములు కురియు

ఐ. సి. ఎ. ఆర్.

టచే పంటనాణ్యత తగ్గిపోతుంది. అంతే కాక మొవ్వుతెగ కాండమును దొలుచు పురుగు మొదలైన వాటికి పైన పేర్కొనిన సంకరజొన్న రకములు లొనౌతాయి. ఈ లోపములను తగ్గించుటకు సి. ఎస్. హెచ్-3 అనే కొత్త సంకరజొన్న రకముకూడా రూపొందించబడింది.

పైన పేర్కొనిన మూడు సంకరజొన్న రకములుకాక సమన్వయీకృత జొన్న పథకమ్రింద 'స్వర్ణ' అనే జొన్నరకం రైతులకు విడుదలచేయబడింది. ఇది సంకర రకమునకు చెందినది కాకపోవుటచే దీనిని ఉపయోగించే రైతులు ప్రతిసారీ బిత్తనము లను కొత్తగా కొనవలసిన అవసరంలేదు. స్వర్ణరకంజొన్న సంకరరకములవలెనే ఎక్కువపంట దిగుబడియేగాక దీనిగింజలు పింగడరంగులో, ఆకర్షణీయముగా, పెద్ద దిగా వుంటాయి. ఈ జొన్న 110 రోజు లలో కోతకు వస్తుంది. సగ్గాయముగా వర్షపాతమువుండేటట్లు, వేరిలో పండిం చుటకు స్వర్ణరకంజొన్న అనువైనది. బీద లకు, తెగుళ్ళకు లొనుకాని సంకరజొన్న రకములను రూపొందించుటకు నిర్విరామ ముగా కృషి కొనసాగుతూంది.

—(ఐ. సి. ఎ. ఆర్.)

పడుగుపాడు హరిజనవాడకు సిమెంటు రోడ్లు

పంచాయతీ ఆదర్శం: ఇట్లా అందరూ 'యిష్టముండి సమష్టిగా పనిచేస్తే' ప్రతిగ్రామం బంగారం అవుతుంది!



పడుగుపాడు హరిజనవాడ సిమెంటురోడ్లకు ప్రారంభోత్సవం జరుపుతున్న కలెక్టరు శ్రీ ఎం. ఎస్. వీరరామవర్మ. చిత్రంలో ఎడమనుండి కుడికి వరుసగా: కావలి ఆర్. డి. ఓ. శ్రీ ఆర్. రామచంద్ర, కోవూరు సమితి ప్రెసిడెంటు శ్రీ కాటంరెడ్డి వెంకటరామరెడ్డి, కలెక్టరు శ్రీ వీరరామవర్మ, పడుగుపాడు పంచాయతీ ప్రెసిడెంటు శ్రీ కాటంరెడ్డి రామచంద్రారెడ్డి.

"అందరూ చెప్పిన అరచేతి వైకుంఠం అందుబాటులో లేదని అలిసిపోకోవద్దు: ఇష్టముండి సమష్టిగా పనిచేస్తే కల్ల బంగారమవుతుంది–"

అన్న కవి ఆశను అక్షరాలా నిజంచేసి, తన పాలనాధిపత్యంలో వున్న చిన్న గ్రామాన్ని అన్నివిధాలా ఆదర్శవంతమైనదిగా రూపొందించి, చిన్నవయసులో పెద్ద ఘనత సాధించుకున్న ఆదర్శ యువకుడు పడుగుపాడు సర్పంచ్ శ్రీ కాటంరెడ్డి రామచంద్రారెడ్డి. హరిజనోద్ధరణ, హరిజనసేవ – అన్న వొట్టిమాటలు వినివిని విసుగు పుట్టిన్న ఈ రోజుల్లో, రామచంద్రారెడ్డి హరిజనులకు గట్టిమేలు తలపెట్టాడు. పడుగుపాడు హరిజనవాడను సిమెంటు రోడ్డమయంచేసి, మురుగుకాలవలు కట్టించి, చక్కని 'సామాజిక మంటపం' నిర్మించి, 'యిది హరిజనవాడేనా'? అని ఆశ్చర్యంచెందేట్టు చేశాడు. సాధారణంగా హరిజనవాడలు చెత్తాచెదారంతో గలీజుగా అనారోగ్యానికి ఆటపట్టులన్నట్టు వుంటున్నాయి. ప్రభుత్వం హరిజనసేవ అని ఎంత ఖర్చుచేస్తున్నా, వాస్తవానికి వచ్చేప్పటికి అదంతా హుళక్కి అయిపోవడం మనం యెరుగనిదికాదు. కాని పడుగుపాడు హరిజనవాడ అందుకు భిన్నంగా, యెంతో పరిశుభ్రంగా, చూడ ముచ్చటగా వుందంటే- అది సర్పంచ్ రామచంద్రారెడ్డి, కోవూరు సమితిరాజు వెంకట్రామరెడ్డి–ల కార్యదీక్షా దక్షతకు నిదర్శనం. పడుగుపాడు సిరిగల పంచాయతి. ఆసిరి వూరిబాగుకోసం, ముఖ్యంగా హరిజనుల మేలుకోసం వినియోగపడడం ఆ పంచాయతి విశిష్టత. పదిహేడువేల రూపాయలు వెచ్చించి, హరిజనవాడలోని మెయిన్‌రోడ్డ కేగాక, చిన్నచిన్న సందులకు, యిరుకు గొందులకుకూడా సిమెంట్‌రోడ్లు వేసేశారు. మొత్తం ఒక పర్లాంగు 173 అడుగుల సిమెంట్‌రోడ్డు పడింది. ఆ రోడ్డుకు గత 30 తేది జిల్లా కలెక్టరు శ్రీ యం. యస్. వీరరామవర్మ ప్రారంభోత్సవం జరిపారు.

హరిజనవాడేకాదు, వూరుకూడా తారు రోడ్డతో నీట్‌గా అద్దంలాగా శుభ్రంగావుంది. ఒకసంవత్సరంలో లక్షరూపాయలు ఖర్చు పెట్టారట. ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయ్ స్కీమ్ లేకపోయినా మంచినీటి కొరత లేకుండా చేసికొన్నారు. వీధులంతా విద్యుద్దీపాలతో వెలిగించేశారు. చంద్రమౌళి నగర్, గిరిజన కాలనీలకు కూడా లైట్లు వేయించాలని చూస్తున్నారు. వీధులెప్పుడూ పరిశుభ్రంగావుండే యేర్పాట్లు చేసికొన్నారు. చిన్నలైబ్రరీ, రీడింగురూము, చిన్నపార్కు పెట్టుకొన్నారు. ఎలిమెంటరీ స్కూలుకు క్రొత్తగా గదులకట్టించాలని అనుకొంటున్నారట. ఇదిగాక పదహారువేల ఖర్చుతో ఇంకొక స్కూలు దిట్టమైన కట్టడంగా రూపొందుతూంది. జమ్మిపాలెం, జనమడుగు తదితర పరిసర గ్రామాలకు మంచిరోడ్లు వేయిస్తున్నారు.

ఇన్ని మంచిపనులు చేస్తున్నారు; ఐతే పాపం– రామచంద్రారెడ్డికి ఈతిబాధలు యీగలమోతలాగా చుట్టుకొని వున్నాయి. ఆ నాటిసభలో స్వాగతంచెపుతూ రామచంద్రారెడ్డి తన యిబ్బందులు ఏకరవు పెట్టాడు. కాంట్రాక్టర్లకు 40 వేలు అప్పు తేలాడట; చెల్లించే స్తోమత పంచాయితీకి లేక, మొహంతప్పించి తిరుగుతున్నాడట. ఏదో వెర్రి ఆవేశంలో, ప్లానుగీను లేకుండా యిన్ని పనులు నెత్తినవేసికొన్నామని ఆవేదన వెలిబుచ్చాడు. ఒక్క సంవత్సరంలో రూ 68,679 లు ఖర్చుచేస్తే, యింకా రూ 49,300 ల మేరకు పనులు నిలబడిపోయి వున్నాయట.

దీనికి అసలు కిటుకు యెక్కడుందయ్యా అంటే- పడుగుపాడు పంచాయతీ ప్రభుత్వానికి రూ 72,800 లు అప్పుయిచ్చివుంది. అదట్ను ప్రభుత్వం ఖజానాలో జమచేసికొని, జమాయించికూచున్నది. అందులో నగమైనా విడుదలచేసి మా పరువు కాపాడండి - అని రామచంద్రారెడ్డి అభ్యర్థించాడు. అందుకు కలెక్టరు సమాధానమిస్తూ, అదట్ను విడుదలచేస్తే పంచాయితీకి వడ్డీ నష్టమవుతుంది; అయినా జరుగుతున్న అభివృద్ధి నష్టపడకుండా వుండేందుకు వెంటనే కొంత మొత్తం విడిపించేట్టు చూస్తామన్నారు. సమితిరాజు వెంకట్రామిరెడ్డి చుట్టుపక్క గ్రామస్థుల యిబ్బందులను కలెక్టరుకు వివరించారు. హరిజనులకు ఇళ్ళస్థలాల విషయంలో, చౌకడిపోల విషయంలో వెంటనే తగుచర్య తీసికొంటామని కలెక్టరు చెప్పారు. కలెక్టరుచేత హరిజనులకు వస్త్రదానం చేయించారు. దాదాపు 120 హరిజన కుటుంబాలకు యింటికొక గుడ్డ చొప్పున దానంచేశారు. జిల్లా వెల్ఫేర్ ఆఫీసరు శ్రీ రామకోటయ్య మాట్లాడుతూ సిమెంటురోడ్లకు పెట్టిన మొత్తంలో సగం గ్రాంటు పంచాయితీకి యిప్పించాలని కలెక్టరును కోరారు.

హరిజనవాడలో సిమెంటురోడ్లు వేయడమన్నది మన జిల్లాలోనేకాదు, యావద్రాష్ట్రంలోనూ యిదే ప్రథమం. పడుగుపాడు పంచాయతీయే ఆ ఘనకీర్తి పొందింది. ఉత్తరాదిన యెక్కడో పాక సంపన్న గ్రామంలో సిమెంట్‌రోడ్లు వేసికొన్నారట కానీ, అదీ హరిజనవాడకుకాదు. రామచంద్రారెడ్డి యీ బృహత్కార్యాన్ని నిర్వహించి, రాష్ట్రం మొత్తంమీద ఆదర్శప్రాయుడైన సర్పంచ్ అనిపించుకొన్నాడు. ఇట్లాంటి వుత్సాహవంతులకు - వెర్రి ఆవేశంలో అనవసరంగా చేతులు కాల్చుకొన్నామే అన్న నిర్వేదభావం కలుగనివ్వకుండా, ప్రభుత్వం సహకరించి, ప్రోత్సహిస్తే యింకెన్ని మంచి పనులైనాచేయడానికి వుత్సాహం వుంటుంది. రామచంద్రారెడ్డి సోదరులను, పడుగుపాడు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా రామచంద్రారెడ్డి గారి గ్రామాభివృద్ధికృషిని అన్నివిధాల అమలు జరుపుతూన్న శ్రీ రాధాకృష్ణయ్యను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. అందరూ యిట్లా 'యిష్టముండి, సమష్టిగా పనిచేస్తే' ప్రతిగ్రామం బంగారం అయితీరుతుందికదా!

—మా వి.

★★ పల్లెల వార్తావళి ★★

ఆత్మకూరు కాలేజి

జూనియర్ కాలేజి ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. ప్రెసిడెంటుగా పి. సుబ్బరాయుడు, వైస్‌ప్రెసిడెంటుగా ఎస్. కె. మునీర్, గేమ్స్ సెక్రెటరీగా ఎం. వెంకటేశ్వర్లు, ఎల్. ఎ. సెక్రెటరీగా డి. నాగార్జునాచారి, జనరల్ సెక్రటరీగా ఎస్. కె. చాంద్‌బాషా, డ్రమెటిక్ సెక్రటరీగా ఎజ్. తిరిపాలు ఎన్నికైనారు.

మైకా లేబర్ గోల

కలిచేడు బేస్ హాస్పిటల్‌లో రోగులకు వుద్దేశించిన ఆహారాన్ని ఉద్యోగులు బయటకు దాటవేస్తుంటే పట్టించారట; అధికార్లకు కూడా చేశారట. పై అధికార్లందరికి కూడా తెల్పుకున్నారట. ఇటువంటి దోపిడీలు ఇదివరకుకూడా ఎన్నో పట్టిన్నట్లం జరిగిందట. కాని దేనిమీదా చర్యలేదట. పై వాళ్ళకు కూడా వాటాలుతేండే ఎందుకు చర్యతీసుకోకుండా వుంటారు అని మైకా కార్మికులు అనుమానిస్తున్నారు, గోలపెడుతున్నారు.

కోవూరు సమితి

సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో నెల్లూరు ట్యూబెక్టమీ క్యాంపులో జరిగిన ఆపరేషన్లలో యల్లాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 88 మందికి ఆపరేషన్లు చేయించి, జిల్లాలో ప్రథమస్థానాన్ని అలంకరించిందట. ఈ సందర్భంలో సమితి ప్రెసిడెంటు శ్రీ కాటంరెడ్డి వెంకటరామరెడ్డి అధ్యక్షతన సభజరిగింది. డిప్టీ డి. ఎం. హెచ్. శ్రీ కె. నాగేశ్వరరావు గత 2½ సంవత్సరాల కుటుంబ నియంత్రణ కార్యకలాపాలను సమీక్షిస్తూ, ప్రథమ– ద్వితీయ– తృతీయులుగా ఎన్నికైన కె. వరమ్మ, షేక్ మహబూబ్ బాషా, ఎం. సంతోషమ్మ గార్లను అభినందిస్తూ, మిగతవారుకూడా కష్టపడి పనిచేసి వారివలెనే బహుమతులు

—తరువ 11 వ పేజీలో

నెల్లూరులో కొత్తమంత్రి గోపాల నాయుడు

కొత్త మంత్రివర్గంలో మొదటి కొత్త మంత్రిగా శ్రీ కె. గోపాలనాయుడు నవంబరు మొదటితేదీ నెల్లూరు వచ్చారు. సభలు, విందులు వుపాహారాలు సందులేకుండా దంచుకొనిపోయారు. పాతికేళ్ళనుండి, ఆ లెక్కకొస్తే ముప్పయి నాలుగేళ్ళనుండి చూస్తున్నా మంత్రులంటే మనవాళ్లకు ఇంకా గ్లామర్ పోలేదు. మంత్రి అయ్యేదాకి ముందురోజువరకు మామూలు మనిషిగా వున్నవాళ్లు, మంత్రి అనేసరికి ఒక్కసారి ఆకాశానికి పెరిగిపోతున్నాడు. ఆయన పెరిగిపోవడంకాదు, మనం పెంచేస్తున్నాము. మామూలు మనిషిగా కనపడని ఆయన గుణాలు, మంత్రి అయిన మరుక్షణంనుండి మనకు కనపడుతున్నాయి. అందువల్లే మంత్రులు తాము మామూలు మనుష్యులు కామనుకుంటున్నారు; మానవాతీతుల మనుకుంటున్నారు; ప్రజలకు అందుబాటుకాకుండాపోతున్నారు. ఇటువంటి అభిప్రాయాలు చాలమందిలో కలుగుతుంటాయి; సమసిపోతుంటాయి. మంత్రులమోజుమాత్రం యథాప్రకారంగానే కొనసాగిపోతుంటుంది!

రవాణామంత్రి గోపాలనాయుడుగారు చిత్తూరుజిల్లావారు. నెల్లూరుతోకూడా బంధుత్వాలున్నట్లున్నాయి. గత సంవత్సరం నెల్లూరుకు రెండు పెళ్ళిళ్ళకుకూడా వచ్చిపోయారట. కాని మనకు తెలియదు. ఆయన అప్పుడు వుత్త ఎం. ఎల్. ఎ. ఇప్పుడు మంత్రికాబట్టి అందరికీ తెలిసింది. ఎందరెందరోవచ్చి ఆయనకు స్వాగతం

మా విలేఖరి

చెప్పారు; ఆయన బసచేసిన టి. వ. గెస్ట్ హౌస్‌వద్ద పడిగాపులు కాశారు. కొత్తగా అకస్మాత్తుగా పెద్దపదవి రావడంవల్ల కాబోలు కాస్త బిగుసుకున్నట్లుగా (రిజర్వ్‌డుగా) కనుపించారు కాని, నాయుడుగారు నిగర్వి గా, నెమ్మదస్తుడుగా వున్నట్లున్నారు.

బెజవాడ గోపాలరెడ్డిగారు 1947-48 లో రెండవసారి మద్రాసులో మంత్రి అయినప్పుడు, ప్రతిసభలో ఒకమాట అంటూ వుండేవారు. పది పదిహేనేళ్ళనాడు మంత్రిగా వచ్చినప్పుడు ఏ కోర్కెలు కోరారో, ఈనాడూ అవే కోరుతున్నారు– అనేవారు. కోర్కెల విషయంలోనే కాదు, ఏ మంత్రికి ఏ విషయం చెప్పుకోవాల అనే దానిలో కూడా మనం ముప్పయిఏళ్ళనాటి స్థితిలోనే వున్నామనిపిస్తుంది. ఏమంటే, ఏమంత్రికి ఏమి చెప్పుకోవాలో మనకు తెలియదు. హోంమంత్రికి రోడ్లసంగతి, విద్యామంత్రికి ఇరిగేషన్ విషయాలు, ఆరోగ్య మంత్రికి రవాణా సమస్యలు– ఈ విధంగా ఆయా మంత్రులకు సంబంధంలేని విషయాలు, అసందర్భంగా చెప్పుకోవడం అలవాటై పోయింది. అదీగాక, 'ఏ' మొదలు 'జడ్' వరకు అన్నిసమస్యలు ఏకరువుపెడుతూ వుపన్యాసాలు దంచడంకూడా అలవాటైపోయింది. మొన్న గోపాలనాయుడుగారి సభ విషయమే తీసుకోండి. ఆయన రవాణా మంత్రి. రవాణా విషయాలు చెప్పుకుంటే ఆయనేదైనా చెయ్యడానికి వీలుంటుంది.

—తరువ 8 వ పేజీలో

నిమిషాలలో మాయమయిన జలుబు !



అమృతాంజనం



జలుబు, తలనొప్పి, బెణుకులు, కండరాలనొప్పి—వీటిని చప్పున తగ్గించుకోండి. దారగా ఉన్న చోటుమీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం ఇస్తుంది. 78 సంవత్సరాలపైగా ఇంటింటి దీపమై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గర ఉంచుకోండి. అమృతాంజనం అరాతేకే పెద్దసీసాలలోనూ, చిన్న డబ్బాలలోనూకూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 రకముల మూలికల మిశ్రమం.
నొప్పులను, జలుబులను చప్పున, తప్పక తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్

నెల్లూరు గుసగుసలు

విమర్శకుడు

పీఠాలు బోర్డు తిప్పారు!

"ఆనాడు మేగోరె పాతకాంగ్రెస్‌నుండి కొత్తకాంగ్రెస్‌లోకి దాటితే బోర్డు తిప్పారని మాట్లాడారు వీరు. ఇప్పుడు బి. సి. కొండయ్య, వేమారెడ్డి వెంకురెడ్డి ఇత్యాదులు ప్రాధేయపడి కొత్త కాంగ్రెస్ గుడారంలో దూరితే గమ్మునున్నారు. ఎంత పక్షపాతం!" అని మమ్మొకను ఒక పాఠకుడు సూటిగా అడుగుతున్నాడు.

ఇందులో పక్షపాతం వుందనుకోవలసిన అవసరంలేదు; వుండదు. ఎవరు మారినా, మార్పేగదా! అందరూ స్వాములేగదా! విచారించ వలసిందేముంది?

కాని అప్పటికీ ఇప్పటికీ ఎంతో తేడా వుందనేది అందరం గమనించాలి. ఆనాడు పాతకాంగ్రెస్‌వేరు, ఈనాటి పాతకాంగ్రెస్‌వేరు. ఆనాడు దానికి ప్రజల సానుభూతి, బలం వున్నది. ఈ నాడు దాన్ని ప్రజలు తిరస్కరించారు. పార్లమెంటు మధ్యంతర ఎన్నికలు రాజకీయవాదుల మాటలనే మార్చివేసినాయి. హేమాహేమీలనుకునే వారే, ప్రజల తీర్పును శిరసావహించక తప్పదని తలవంచారు. కాలప్రవాహానికి ఎదురీదడం వివేకం కాదని సర్దుకున్నారు. అటువంటప్పుడు కొండయ్య, వెంకురెడ్డి గారలు కొత్తకాంగ్రెస్ ప్రవేశానికి దరఖాస్తు పెట్టుకున్నారంటే ఆశ్చర్యమే ముంది? విడ్డూరమేముంది? కమ్యూనిస్టులంతటి గిట్టనివారికి, జనసంఘం స్వతంత్ర పార్టీల నగపడనివారికి పాతకాంగ్రెస్‌కు భవిష్యత్తు లేదనుకునేవారికి గత్యంతరం ఏముంది? రాజకీయాల పరమార్థం పదవులే అనే మనస్తత్వం వ్యాపించిపోయి నప్పుడు, మార్గమేముంది?

ఏమైనా మేగోరె దూరదృష్టిపరుడు. మెళకువగలవాడు. అదృష్టవంతుడు. సందేహంలేదు!

. . .

కొండయ్య, వెంకురెడ్డిగారల కొత్త కాంగ్రెస్ ప్రవేశపు అనుమతి నేడో రేపో రావచ్చునంటున్నారు. కొండయ్యగారి ఎ. ఐ. సి. సి. సభ్యత్వం కూడా పునరుద్ధరింప బడవచ్చునంటున్నారు. దూరవలసినవాళ్లింకెవరూ వున్నట్టులేదు. ఇక జిల్లాలో పాత కాంగ్రెస్‌లేదు. అందరూ కొత్త కాంగ్రెస్‌కే జిందాబాద్!

సంజీవరెడ్డి రాక

శ్రీ ఆనం సంజీవరెడ్డి నిన్న నెల్లూరు చేరాడు. అంటే ఇక మంత్రిత్వం ఆశ లేనట్లేనా? ప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీలో ఏమైనా వుంటుందా?

శ్రీ బేగా రావ గోపాలరెడ్డికూడా నెల్లూరుకు వచ్చాడు. ఆయన పక్షంగా తుది ప్రయత్నం కూడా ఒకటి జరిగిందట. ఈసారి ముఖ్యమంత్రిని కలసుకొని రామగోపాల్‌కు మంత్రిత్వం ఇవ్వమని కోరిన కొత్తవారు వెంకటగిరి కుమారరాజా, ఓరేపల్లి, బి. సి. కొండయ్యగారలట.

వినివిని, వ్రాసివ్రాసి మంత్రిత్వాల విషయం 'స్టేల్' అయిపోయింది!

అధికార వర్గం

ఉదయగిరి బి. డి. ఓ. గా నియమింపబడిన శ్రీ అభిషేకంకు పక్షవాతమట; నెలరోజులు శలవు పెట్టాడట. ఆ స్థానంలో శ్రీ సి. కృపానందం నియమింపబడ్డాడు.

శలవు తర్వాత అభిషేకం వెంకటగిరికే వేయబడవచ్చునని వార్త. పాపం! వెంకటగిరి రాజాలు మంత్రిత్వానికి ఆశపడితే లేదు కాని, అభిషేకంగారిని వెంకటగిరికి వేయించుకుంటే అదే గౌరవప్రదమనుకున్నట్లుంది. అధికారంకోసం జుట్టు జుట్టు పట్టుకొని, వారి బదిలీల - రద్దులకోసం మంత్రుల గుమ్మాలవద్ద దేబిరించడానికి రాజకీయవాదులకు అభిమానం లేదు! ఒక్కొకరు ఒత్తిడి తెస్తుంటే, ఒక్కో నత్తనడ వేయడానికి ప్రభుత్వానికి సిగ్గులేదు!

ఆత్మకూరు తాసిల్దారుగా వుండిన శ్రీ నంగిరెడ్డిని కొత్త సివిల్ సప్లయిల మంత్రి శ్రీ చల్లా సుబ్బరాయుడు పి. ఎ. గా తీసుకున్నాడట. ఆయన స్థానంలో ఆత్మకూరు తాసిల్దారుగా శ్రీ టి. రామమూర్తి నియమింపబడినాడు.

కాలేజీల సమ్మె

జిల్లాలోని అన్ని కళాశాలల్లో విద్యార్థులు 1 తేదీ నుంచి సమ్మె చేస్తున్నారు. ఈ సంవత్సరానికి ఇదే మొదటి సమ్మె!

ఇంగ్లీషు మీడియం

నెల్లూరు పట్టణంలోని ఒక్క కాలేజీలో కూడా ఇంగ్లీషు మీడియం లేకపోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వి. ఆర్. కాలేజీలోనైనా ఒక సెక్షన్ వస్తుందని సంతృప్తితో మొదట్లో ఆశించారు. అదేమైపోయిందోమరి! విద్యార్థులు, వారి తల్లిదండ్రులలోని ఈ అభిప్రాయాన్ని ప్రభుత్వము, యూనివర్సిటీ గుర్తించి తీరాలి.

గూడూరు హిందీ

1972 ఫిబ్రవరి మద్రాసు హిందీప్రచార సభవారి ప్రవేశిక, విశారద, ప్రవీణ పరీక్షలకు గూడూరు కేంద్రంగా వుంటుందని; వివరాలు తనవల్ల తెలిసికోవచ్చునని గూడూరు హిందీప్రేమీమండలి కార్యదర్శి శ్రీ సుంకర చెంగయ్య వ్రాస్తున్నారు.

గూడ్సు పెట్టెలు బోల్తా: ఇరువురి చావు

2 తేదీ ఉదయం 10-30 గంటలప్పుడు మద్రాసుకు పోతుండిన గూడ్సురైలులోని 24 పెట్టెలు, అప్పయ్యగేటువద్ద పట్టాలు తప్పాయి. వాటిలోని ఇద్దరు మనుషులు మరణించారు; 4 ముర్రాబర్రెలు చచ్చాయి. ప్రమాద కారణమేమిటోమరి!

బూదనం కారు ప్రమాదం-ఒకరి చావు

28 తేది మ. 12 గంటలప్పుడు పాలిచర్లవారిపాళెంనుండి కురగొండకు పోతుండిన ఒక రైతుల బండిని బూదనంవద్ద ట్రంకురోడ్డుప్రక్క విప్పుకొని బండిమనిషి నిలబడివుండినాడట. తిరుపతినుండి గూడూరుకు వస్తుండిన అమెరికన్లకారు అతనిని గుద్దిందట; అతను పక్కనే అక్కడికక్కడే మరణించాడు. అతనిపేరు సులకా మస్తానయ్య; 22 ఏళ్ల అవివాహిత యువకుడు. పోలీసు, డ్రైవరును అరెస్టుచేసిందట కాని, మొక్కలాంటి పోషకకర్తను కోల్పోయిన ఆ పేదకుటుంబానికి ఏమి సహాయం- ఏది తప్పు?

ఆ ప్రమాదంలో మస్తానయ్యచావు ఎంత ఘోరంగావుందో ఈ పేజీలోని చిత్రమే మీకు చెప్తుంది!

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి 1-కి	860-00
దొంగసంబర్లు	,,	665-00
నల్లులు (హైబ్రిడ్)	,,	820-00
రాగులు	,,	700-00
మిరపకాయలు	మణుగు	30-00

ఘోరం! దారుణం!! హృదయవిదారకం!!!

ఆకలిమంటకు ఒక టీచరు ఆహుతి!

"If you have tears prepare to shed them now"

ధనధాన్య సమృద్ధిగల నెల్లూరులో ఒక విద్యావంతుడు ఆకలికి అలమటించి అలమటించి అన్నమో రామచంద్రా అంటూ అశువులు బాశాడంటే మన సోషలిస్టు ప్రభుత్వం వొప్పుకోదు సరికదా; మీరు కూడా నమ్మరు. కాని అది నిజం; నూటికి నూరుపాళ్ళు నిజం!

బి. వి. ఎస్. మూర్తి స్వస్థానం ఎక్కడో రాజమండ్రి అట. బి. ఎ., బి. ఇడి. చదువుకొని తెలంగాణాలో టీచరుగా పనిచేస్తుంటే, ప్రత్యేక రాష్ట్రోద్యమ సందర్భంలో నెల్లూరు మూలపేట గవర్నమెంటు ట్రెయినింగు స్కూలుకు మార్చబడి ఇక్కడే వుంటున్నాడు. నలభైయేళ్లు వుంటుంది వయస్సు. భార్య, ఆరుగురు పిల్లలు. అందరూ చిన్నచిన్న పిల్లలు. పెద్దపిల్లవాడు ఏడవతరగతి క్లాసులో చదువుతున్నాడు.

మూర్తి నెల్లూరుకు వచ్చిన తర్వాత కొంతకాలంపాటు జీతం వచ్చిందట. తొమ్మిదినెలలనుండి రాలేదట. ఎన్నిసార్లు వ్రాసినా, ఎంత మొత్తుకున్నా, ఎంత లబో దిబోమన్నా, ఫండ్స్ సర్దుబాటు కాలేదు అనేది విద్యాశాఖ జవాబట. ఇంకే యితర ఆస్తి లేదు, ఆధారమూలేదు. బియ్యం అప్పు; ఉప్పు పప్పు అప్పు; కాఫీ అప్పు; పాలు అప్పు; ఇంటి అద్దె అప్పు-ఒక టేమిటి, ఈ తొమ్మిదిమాసాలు ఎంతవరకు అప్పు దొరుకుతుందో అంతవరకు తెచ్చుకొని కాలం వెళ్ళబోశాడట. మరీ చివరిరోజుల్లో పిల్లలను పస్తుపెట్టలేక, భార్య అగ్గిపుల్లలకు మందుపెట్టే పనిచేసి రోజుకు రూపాయో రూకో సంపాయిస్తే, దాంతో కాలక్షేపం చేస్తుండినారట. అంగడివాళ్ళను అరువు అడిగి అడిగి, ఇవ్వలేమని వాళ్లు అన్నారట. హోటళ్లు వాకిళ్లు, వాళ్ళ ఫీజు ఎగవేశారట. పాలవాళ్ళను రెండుమూడు వందలవరకు ఇవ్వాలట, వాళ్లూ పాలు మానుకున్నారు. మునిసిపాలిటీ వారి మంచినీళ్లకప్పు బిల్లి కట్టనందున, చిన్నపిల్లలుకాని



అకలికి అలమటించి అశువులు బాసిన అభాగ్యుడు — మూర్తి

పుట్టలేదు; వారంరోజులనుండి మంచినీళ్లతో బ్రతుకుతూ, ఆకలికి అలమటించి, కుక్కి కృశించి, శుష్కించి, ఆఖరుకు 4 తేదీ తెల్లవారుఝామున కడతేరిపోయాడట.

మూర్తి మరణానికి అతని భార్యాపిల్లలు గొల్లుమని ఏడ్వడం కాదు; ఆ ప్రాంతంలో, అతను, అతని దుస్థితి తెలిసిన వారందరూ విలపించారు. చస్తే వాతవిద్యాలకు లేవని అంటుంటారే, ఆ నానుడి అతని విషయంలో నిజమైంది. శవం వద్ద దీపం వెలిగించడానికి కూడా చమురులేదు.

సంస్కృత కళాశాల అధ్యాపకులు, ఇతరులు చందాలు ప్రోగుచేసి అంత్యక్రియలు జరిపారట. వందో, రెండు వందలో భార్యాపిల్లలకు వసూలుచేసిఇచ్చారట. ఇదీ అన్యాయ విదారక వృత్తాంతం.

నిరుద్యోగానికి, నిరుపేదతనానికి ఆహుతవుతున్న విద్యావంతులు మన దేశంలో వేలు లక్షలు. ఏదో ఒక వుద్యోగం చేసుకుంటూ, వేతనంతో గడవక, క్రుంగికుమిలి చచ్చేవాళ్లు అసంఖ్యాకంగా వున్నారు. అది ఒకరి సమస్యకాదు, దేశం సమస్య కాని గౌరవమైన వుద్యోగం వుండి, ఒకపాటి వేతనం వుండి, అదిరాక ఆకలితో మలమలమాడి మరణించవలసి రావడమనేది ఘోరమైన విషయం; వ్యాకరణాలను పిండివేసే విషయం. విద్యాశాఖలో కాని, ప్రభుత్వంలో కాని శ్రద్ధ, అనావృష్టితో లేకుండా ఏ నెల జీతం ఆ నెల వచ్చి వుంటే, పదికాలాలపాటు పచ్చగా వుండవలసిన మూర్తి ఈ విధమైన విషాద మరణానికి గురయ్యేవాడుకాదా! ఇవిమామూలు చావులుకాదు; గొంతు పిసికి, చిత్రహింసకు గురిచేసి చంపడం వంటిది! మూర్తిలాంటి అభాగ్యపు టీచర్లు ఇంకెంతమంది వున్నారో-వారి విషయంలోనైనా ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందో, లేదోమరి!

తన ఆకలిమంట ఒకవైపు, తన భార్యాపిల్లల క్షుద్బాధావేదన ఇంకోవైపు, మూర్తి ప్రాణం ఎంతగా అల్లాడిపోయివుంటుందో గదా! ఆ అభాగ్యజీవికి ఆ లోకంలోనైనా ఆత్మశాంతిని ప్రసాదించమని బాష్పనయనాలతో భగవంతుని ప్రార్థిద్దాం! -మా.వి.

Andhra Pradesh State Electricity Board

TENDER NOTICE

SPECIFICATION No. S. T. 10/71—72

Sealed tenders in triplicate superscribed as "TENDER FOR SUPPLY OF COMMON SALT, FULL EARNEST MONEY DEPOSIT BY DEMAND DRAFT ENCLOSED: BOARD'S TERMS OF PAYMENT ACCEPTED" will be received by the undersigned upto 12-00 Noon on 25—11—1971 and opened at 2 p m on the same day in the presence of the Tendrers or their authorised representatives who may desire to be present.

Tender specification copies can be had o remittance of Rs. 5-15/- towards cost of each specification either in cash or by money order in favour of Chief Accountant Expenditure, Office of Superintending Engineer, Operation, Nellore on any working day from 9—11—1971 to 23—11—1971. Requisitions received beyond that date are liable to be rejected and money sent on this account will not be refunded under any Circumstances. No other mode of payment will be accepted.

Remittance towards cost of specification is not refundable. Tenderers who have purchased tender specifications need only quote. Tenders received after the due date and time will be rejected.

Tenders not accompanied with demand drafts, for full E. M. D., tender specification forms and also without superscription on the cover as mentioned in Para (1) will be returned unopened. The amount towards E. M. D. must be paid in the form of demand draft on State Bank of India, Nellore only. Telegraphic quotations will not be accepted. The board is not responsible for Postal delays

The Board reserves the right to reduce or enhance the quantities while placing orders. The undersigned reserves the right to reject any or all tenders without assigning any reasons therefor.


Y. S. K. MURTY,
Superintending Engineer,
Operation Circle,
Fathekhanpet, Nellore.

Grams: OPERATION
Phones: 398 & 718



బూదనంవద్ద కారు ప్రమాదంలో దుర్మరణం పాలైన కురుగొండ వాసి.

సభలు - సమావేశాలు



డెన్మార్క్‌లోని ఒక ఫోక్‌స్కూలులో నిర్వాహకులతో జనార్దనరెడ్డి, బాలకృష్ణారెడ్డి (వాకాడు) గారలు

వెనుకబడిన తరగతుల సమావేశం-సభ

ఎలక్షన్ సీజన్ దగ్గరపడుతుంటె- రాజకీయ నాయకులు యేదో ఒక పని కల్పించుకొని జనంముందు పడాలగదా! అధికార పక్షంవారైతే యేరాళ్ళ వేయడానికో, రిబ్బన్లు కత్తిరించడానికో అంటూ రుయ్యని తిరగగలరు. ప్రతిపక్షాలకు ఆ అవకాశం లేదుమరి! అయితే వారికి వుద్యమాలు వున్నాయి. ఇంతకాలం గుర్తురాని సమస్యలన్నీ యిప్పుడు తట్టాయి మెదడుకు! ఆ ఆవేశం, పట్టుదల చివరివరకూవుండి యేదైనా సాధించగలిగితే సంతోషమే! కాని అది సాధారణంగా యెన్నికల తర్వాత తుస్సుమని పోతుంటుంది.

ఏమైతేనేం- గౌతులచ్చన్న, రత్నసభాపతి ప్రగడ కోటయ్యాదులు వొకమంది వుద్యమమే చేపట్టారు. అన్నివిధాలా అణగిపోయివున్న 'వెనుకబడిన తరగతుల'వారిని సమీకరించి, వారి న్యాయమైన హక్కుల కోసం పోరాటంసాగించాలని తలపెట్టారు. లచ్చన్నఆధ్వర్యమున ప్రతిజిల్లాలో వెనుకబడిన తరగతుల సంఘాలు యేర్పాటవుతున్నాయి. అందులో భాగంగా 1 తేదిన నెల్లూరులో వొక సమావేశం, వొక బహిరంగసభ యేర్పాటుచేసి, నాయకులు వుపన్యాసాలుదంచి, తీర్మానాలుచేసి వెళ్ళారు. ఈ సభలకు మంత్రి అనగాని భగవంతరావుగారుకూడా వస్తారని ప్రకటించారుగానీ, ఆయన-యెందుకీ లేనిపోని వెతదలనుకున్నారేమో- రాలేదు. ఉదయం, మధ్యాహ్నం కోఆపరేటివ్ బ్యాంకి మిద్దెమీద జరిగిన వెనుకబడిన తరగతుల సమావేశంలో, సాయంకాలం వి. సి. విగ్రహంవద్ద జరిగిన బహిరంగసభలోనూ రత్నసభాపతి, గౌతులచ్చన్న, ప్రగడ కోటయ్య, వీరాచారి తదితరులు వుపన్యసించారు.

రాజ్యాంగంలో హరిజనులకు, గిరిజనులకు రక్షణ కల్పించారు. వెనుకబడిన తరగతులు అంటే యేమిటి అని యింతవరకు యెవ్వరూ నిర్వచనం యివ్వలేదు. 'తరగతులు' అనికాక, కులాలు- అని వుంటే యీ పరిస్థితి వుండేదికాదు. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల జాబితాను హైకోర్టు కొట్టివేసింది. సుప్రీమ్‌కోర్టుకు అప్పీలు చేయబడివుంది. రాజ్యాంగాన్ని సవరించాలి. హరిజనులకు, గిరిజనులకుమాదిరే వెనుకబడిన కులాలవారికికూడా రక్షణ కల్పించాలి. పెద్దకులాలవారు కొంతకాలం అధికారంనుండి తప్పుకోవాలి. అది స్వచ్ఛందంగా జరిగేది కాదుగనుక చట్టరీత్యా జరపాలి. దేశంలో వున్న 74 శాతం నిరక్షరాస్యులలో అధిక సంఖ్యాకులు వెనుకబడిన కులాలవారు. చరిత్ర పుట్టింది మొదలు నేటివరకూ వారు దోపిడి చేయబడుతున్నారు; అణగద్రొక్కబడుతున్నారు. కులాలు ధ్వంసం చేస్తామంటే ప్రయోజనంలేదు. ఎన్నిమతాల, పరిపాలనల ప్రభావం మనదేశంమీద పడినా కులభేదాలు రూపు మాసిపోలేదని చరిత్ర చెపుతూంది. పెద్దకులాలవారు కులాలుపోవాలని వొకవైపుచెప్తూ, మరొకవైపు తమతమ కులాలకు చెందినవారిని పైకి తెచ్చుకొంటున్నారు. ఎందుకీ ముసుగులో గుద్దులాట! ఇకనైనా బయటపడడం మంచిది. ఎవరి కులాన్ని వాళ్ళు అభివృద్ధి చేసుకోవడంలో తప్పులేదు. పాశ్చాత్య దేశాలమాదిరి యీ దేశంలో ఆర్థిక ప్రాతిపదిక మీదనే అభివృద్ధి జరగాలి. ఏ కులానికి చెందినవారు ఆకులంవారికే తోడ్పడుతున్నారు. వెనుకబడిన కులాలవారు కూడా సంఘటితంగా తమ హక్కుల కోసం పోరాడి, సాంఘికన్యాయం జరిగేట్లు చూడాలి- అని వక్తలందరూ వుద్ఘాటించారు.

నిజమే- ఆర్థికంగా వెనుకబడిన వారికందరికీ రాజ్యాంగం రక్షణ యివ్వాల్సిందే! ఆ లెక్కన చూస్తే యీ దేశమే వెనుకబడివుంది. అధికారాన్ని అంటిపెట్టుకొన్న కొద్దిమంది వారిని ఆశ్రయించుకొని వున్న మరి కొద్దిమంది, తరతరాలుగా సంపదలతో తులతూగుతున్న కొన్ని కుటుంబాలు తప్పించగలా జనాభాఅంతా వెనుకబడిందే కదా! కాబట్టి ప్రభుత్వం చూపుతున్నది కులప్రాతిపదిక మీదకన్నా ఆర్థిక స్తోమత పైన్నే యేర్పరచడం సముచితం. ఇక రాజ్యాంగ రక్షణ అంటారా- యీ ప్రజాస్వామ్య దేశంలో అది అవసరం లేదెవరికీ చెప్పండి!

నవంబర్ 1- కవిసమ్మేళనం

మన సమాచార పౌరసంబంధ శాఖవారికి ప్రతి నవంబరు 1వ తేదిన ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం జరిపి, కవులను పిలువడమే కొందరికి దీప్ శాలువాలు కప్పిపంపడమనే దురాచారమొకటి యేర్పడింది. ఆ కవులకు- సన్మానాలందుకోడానికి వచ్చినవారు కాబట్టి- ఆంధ్రదేశ సౌభాగ్యగరిమను, సర్వతోముఖాభివృద్ధిని పంచరత్నాల్లో పొదిగి, సుందర మదనష్టంగా పాడి వినిపించడం వొక దురలవాటు! వెరసి- యీ వుత్సవాల్లో కేవలం డిపార్టుమెంటాలిటీయే కనిపిస్తుందిగానీ, వుత్తేజం, వుత్సాహం మచ్చుకైనా కనుగలవు. ఈ నవంబర్ 1వ తేది టౌన్‌హాల్లో 16వ ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం కూడా అట్లానే నీరసంగా, నిస్తేజంగా జరిగింది. అయితే- కవిసమ్మేళన ప్రారంభకులు కలెక్టరు పి. వి- కె. వెంకట శివయ్యగారి రెండుపద్యాలు, ముదివర్తి కొండమాచార్యులు చదివిన పద్యాల్లో కొన్ని గంభీరంగా, రసస్ఫోరకంగా వున్నాయి. కె. యస్. రామనుజాచార్యుల సంస్కృత శ్లోకాలుకూడా సరళంగా, సరసంగా వున్నాయి. మిగతావన్నీ అంతంతమాత్రమే! ఈ యిద్దరు కవులుగాక, యింకా దీపాల పిచ్చయ్యశాస్త్రి, కోట సుబ్రహ్మణ్యశాస్త్రి, శివారెడ్డి, సవులూరు మాలకొండయ్య, కొండవీటి రామకృష్ణయ్య ఆకుల సుబ్రహ్మణ్యం పద్యాలుచదివి, శాలువాలు పొందారు.

జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు పి. పెంచలయ్య స్వాగతం తర్వాత, మునికుమారి గీసిన 'సమైక్య ఆంధ్రప్రదేశ్' వర్ణచిత్రాన్ని ('సమైక్య'యెందుకు- భుజాలు తడుముకొన్నట్టుగా?) కలెక్టరు శ్రీ వీరరాఘవన్ ఆవిష్కరించారు. ఆ బొమ్మ కూడా ఆ పంచరత్నాలమాదిరే వుంది. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలల్లో పెట్టిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆర్. డి. ఓ. శ్రీ బి. రామారావు బహుమతులిచ్చారు. నేషనల్ సేవింగ్స్ ఆర్గనైజర్ శ్రీ నరహరి వందన సమర్పణం చేశారు. తర్వాత పాటకచ్చేరి, నాటిక ప్రదర్శన జరిగాయి.

తెలుగు డాక్టరుకు సన్మానం

తరతరాలుగా దిక్కు దివాణం లేకుండా వెంకటగిరి దివాణం చీకటిగదుల్లో క్రుంగ్గుతూ, దుమ్ముకొట్టుకొని, చెదలుపట్టిపోయి యెవ్వరికీ వుపకరించని ఓణావస్థలో వున్న అపురూపమైన పుస్తకనిధిని వెలుగులోకి తెచ్చి, సాధించి, పరిశోధించి, తద్వారా తను 'తెలుగు డాక్టరు' కావడమేగాక నెల్లూరుజిల్లా సాహిత్య సంపదను లోకానికి యెరుకపరచిన యువక సాహిత్య పరిశోధకుడు డాక్టరు కాశీదాసు పురుషోత్తంను గత ఆదివారం ఆంధ్ర సభలో మదన మోహన మాలవీయ మండలి అతి నిరాడంబరంగా సన్మానించిరి. అంతకన్నా అభినందించదగినదేమీ లేదేమో! పోలూరు హనుమజ్జానకిరామశర్మ అధ్యక్షించి, పురుషోత్తంను ప్రశంసించి, ఆశీర్వదించారు. "వెంకటగిరి సంస్థాన సాహిత్యం: గోపినాథ వెంకయ్యశాస్త్రి" అనే విషయంపై తన పరిశోధనను పురుషోత్తం సంక్షిప్తంగా సింహావలోకనం చేశాడు. మరుపూరు కోదండరామరెడ్డి, యస్. యస్. కృష్ణమూర్తి, కె. యస్. రామానుజాచార్యులు సన్మానితుణ్ణి అభినందిస్తూ మాట్లాడారు. పురుషోత్తం యీ డాక్టరేట్‌తో ఇంతే సంగతులు అనకుండా పరిశోధనను యింకా కొనసాగిస్తున్నాడు. 'భానుమతీ పరిణయం' అనే గ్రంథాన్ని పరిశోధించి, విపుల వ్యాఖ్య వ్రాసి, ప్రచురించాలని తలపెట్టాడు. వెరిగుడ్ పురుషోత్తం- గో అహెడ్!

వి. ఆర్. కాలేజి విద్యార్థి యూనియన్లు

వి. ఆర్. కాలేజి విద్యార్థులు వొకవైపు సమ్మె చేస్తూనేవున్నారు; యింకోవైపు విద్యార్థియూనియన్లకు ప్రారంభోత్సవాలూ జరుపుకొన్నారు. సమ్మె అంటే చదువులకే పరిమితం అని నిర్వచనమేమో! 2వ తేది యీవెనింగ్ కాలేజి యూనియన్‌కు కలెక్టరు పి. వి. శ్రీ వెంకటశివయ్య ప్రారంభోత్సవం చేశారు. ఆహ్వానాల్లో వేసిన ప్రకారం ఆ పని చేయవలసిన కావలి కాలేజి లెక్చరరు, విప్లవకవి శ్రీ కె. వి. రమణారెడ్డి సభకురాలేదు. రావొద్దని ఆయనకొక టెలిగ్రాం పంపారట; అదీ యూనియన్ పంపినట్టుగా యెవరో ఫోర్జరీ చేశారని విన్నాము. సభకు యీవెనింగ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కె. జగన్మోహనరావు అధ్యక్షించారు. యూనియన్ అధ్యక్షుడు యస్. వీరప్రసాద్ స్వాగతం పలికారు. వెంకటశివయ్యగారు విద్యార్థి జనరంజకంగా, మెత్తమెత్తగా హితోపదేశం చేశారు. కార్యదర్శి జె. చంద్రశేఖర్ వందనసమర్పణ; తర్వాత సంగీతం.

. . .

డే కాలేజి విద్యార్థి యూనియన్ ప్రారంభోత్సవం 4వ తేది జరిగింది. సమ్మెప్రభావం కాబోలు వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. జె. రెడ్డిగారు యోగనామం పెట్టినారు. ఇంకేదో కారణంచూపి వచి రాజనుగోచనముగించారు. ఆ మెరక్ సినీదర్శకుడు సి. యస్. రావు ప్రారంభోత్సవం జరిపాడు. ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. యూనియన్ అధ్యక్షుడు సి. హెచ్. పెంచలరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పాడు సి. యస్. రావు ప్రసంగం ఫ్లాప్ అయిన సినిమాలాగా వుండింది. యూనియన్ కార్యదర్శి వి. చంద్రమౌళి వందనసమర్పణం చేశాడు. సినిమావాళ్లను పిలవడం యికనైనా మానుకోవడం మంచిది. వాళ్ల చెప్పేదీ యేమీవుండదు; విద్యార్థులు వినేది అసలేవుండదు.

మిద్దెయిల్లు అమ్మబడును

నెల్లూరు సంతపేట, వార్డునెం.10, డోర్ నెం. 709 గల రెండు అంతస్తుల మిద్దె, విక్రయించబడును. దానిలో ఇదివరకు 3 టౌన్ పోలీస్ స్టేషన్ వుంటూవచ్చినది. మొత్తము 40 అంకణముల అవరణము అందులో 35 అంకణములు కట్టుబడి, 5 అంకణములు ఖాళీ స్థలము. వలయువారు యీ క్రింది చిరునామా వారితో సంప్రదించవచ్చును.

దేవళ్ల శేషారెడ్డి,
యునైటెడ్ మోటర్సు,
ఫోన్ నెం. 858.
17/56 ట్రంకురోడ్డు, నెల్లూరు-1
ఇంటి ఫోన్ నెం. 358.

బందరు ప్రి. డి. ము. కోర్టులో

O. P. 42/71

1. మునుసూరి జగన్నాథరావు 2. కలగర శకుంతలదేవి 3 వీరపనేని సుశీలదేవి.

-పిటీషనర్లు.

ఈ పిటీషనర్ల తండ్రిఅయిన మునుసూరి నాగభూషణంగారికి రావలసిన బాకీలు రాబట్టుకొనుటకు వారసులు అయినట్లుగా సెక్షన్ సర్టిఫికేట్లు నిమిత్తం పై నెంబరున పిటీషను దాఖలుచేసియున్నాము. ఎవరికయినను ఆక్షేపణ వున్నయెడల సదరు తేదిఅయిన 12-11-71 తేది ఉదయం 10 గంటలకు హైకోర్టులో హాజరై చెప్పుకోవలెను.

—యస్. యం. ప్రసాద్,
పిటీషనర్ల అడ్వకేటు.

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 15-00
6 మాసములకు	రు. 8-00
విడిప్రతి	రు. 0-30

టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరి, పౌల్టరీ, సోయల్‌సైన్సు

గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రికగ్నయిజుడు డైరీ,పౌల్టరీ,ఫారమ్ మేనేజిమెంట్, ఎంటమాలజి, సోయల్‌టెస్టింగ్ సబ్జక్టులలో ట్రెయినింగు 8 మాసములు పొందుటకు S.S.L.C., S. S. C., P. U. C., H. S. C., Metric, Intermediate చదివిన అభ్యర్థిని, అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. సెలక్షన్ పైపరీక్షలలో వచ్చిన మార్కులపై ఆధారపడియుండును. ఏవిధమయిన సిఫార్సులు అంగీకరించబడవు. ట్రెయినింగ్ ప్యాసయినవారు డైరీ, పౌల్టరీఇన్‌స్పెక్టర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, సేల్సు అసిస్టెంట్లు హార్టికల్చరల్ ఇన్‌స్పెక్టర్లు, సెల్ఫ్ ఎంప్లాయ్ లభ్యగను నెల 1-8 రూ 210 లు జీతముపై కేంద్ర, రాష్ట్రప్రభుత్వపు వుద్యోగములు పొందెదరు. మెరిట్‌స్కాలర్‌షిప్పులు గలవు. అప్లికేషను, ప్రాస్పెక్టస్‌కొరకు రూ 1-50 పైసలు M. O. చేసి పొందవచ్చును.

1. సూపరింటెండెంట్,
టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరీ, పౌల్టరీ, సోయల్‌టెస్టింగ్ సైన్సు
డోర్‌నెం 28/46 పేట, కర్నూలు.

2. సూపరింటెండెంట్,
టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరీ, పౌల్టరీ, సోయల్‌సైన్సు,
House No. V 185 (upstairs)
నెహ్రూబజార్, మదనపల్లి.

ఇండ్ల స్థలం అమ్మబడును

నెల్లూరు రాంగోపాలపురం, అంబులా మోహను వర్క్‌షాపుకు తూర్పు దిశన షుమారు 53 అంకణముల ఇండ్ల స్థలము అమ్మబడును. మెయిన్‌రోడ్డుకు సమీపమున అన్నివసతులు కలిగివున్నది.

వివరములకు

దువ్వూరు జయరామిరెడ్డి.

17/408 తిప్పరాజువారివీధి - నెల్లూరు.

జనరల్ నోటీసు

అందుమూలముగ యావన్మందికి తెలియజేయడమేమనగా—కోవూరుతాలూక గంధవరం గ్రామ కాపురస్తుడైన దొంతి బాలయ్య గంధవరం, కొత్తవంగల్లు గ్రామములోని తనతాలూకు స్వార్జితపు ఆస్తిని తన వసుమలున్ను, మా కక్షిదారులున్ను అయిన దొంతి ప్రకాశం. దొంతి శ్రీనివాసులు గార్లకు తే 14-6-68 దీ రిజిష్టరు వీలునామా వ్రాయించియిచ్చి 1970 మార్చి నెలలో చనిపోయినారు. వీలునామా ప్రకారం సదరు ఆస్తి మా కక్షిదార్లకు సంక్రమించినది. మా కక్షిదార్ల తండ్రియైన దొంతి వెంకయ్యకు సదరు ఆస్తిలో యేలాటి హక్కులేదు. వెంకయ్య దుర్వ్యసనములకు లోనై సదరు ఆస్తిని విక్రయించుటకు ప్రయత్నించుచున్నాడు. అతనివలన యెవరైన సదరు ఆస్తినిగురించి విక్రయ పత్రములుగాని, మరి యేవిధమైన పత్రములుగాని వ్రాయించుకొన్నయెడల అవి చెల్లవు. అతను యేమైన ఋణములుచేసిన యెడల అవి మా కక్షిదార్లను బద్ధగించవు.

—కలికి కోదండరామిరెడ్డి,
అడ్వొకేటు.

గుంటూరు డి. ము. కోర్టులో

గూడూరు

D. M. C. OS 35/1966 (NewNo)
O. S 47 of 65 (Old No)

E. P. 114 of 70

Southern Traders Corporation, Nellore, a firm Carrying on business in Partnership at Nellore, through the partners- 1. Smt, Jowhar Begum, 2. Smt. Azeezmunnisa Begum.-D Hrs.

1. బొల్లారి వెంకటకృష్ణం, 2. బొల్లారి వెంకటసుబ్బారావు, 3. బొల్లారి వాసుదేవరావు. 4. బొల్లారి రంగారావు 5. బొల్లారి సాంబశివరావు. -J. Drs.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా వ్యతివాదుల తాలూకు స్థిరాస్తి పై కోర్టువారి వలన 22-11-71 తేది ఉదయం 11 గంటలు లగాయతు వేలం జరుపబడును. గాన యిందుమూలకంగా తెల్పడమైనది.

షెడ్యూలు: గుంటూరు రి॥ గుంటూరు సబ్ డి॥ పాత గుంటూరు గ్రామంలోని గుంటూరు మున్సిపాల్టీలో చేరిన పాతవార్డు నెం 7 కొత్తవార్డు నెం 12 బ్లాకు నెం 4 రు టి. ఎస్. నెం 421 అసెస్‌మెంటు నెంబరు 11460 రు గల రెండు అంతస్థుల మేడ యిల్లు స్థలముకు హద్దులు:- [తూ] ఎంగవల్లి సాంబయ్య వెంకటియిల్లు, [ద] గల్లి హద్దు, [ప] శిఖాకొల్లి లక్ష్మమ్మ యిల్లు, [ఉ] మెయిన్ రోడ్డు. యీ మధ్య 1311 చ. అ. స్థలం, యిందులోని రెండు అంతస్థుల మేడ అందుకు సంబంధించిన యావత్తు కలపసామాను, కప్పు, ద్వారబంధములు, కిటికీలు, అలమరలు సమేతం-

షరా:- పైఆస్తిని తే.దీలు 7-10-59 న బచ్చు సుబ్బారావుకు రూ 10,000 లకు నెల 1 కి 100 కి రు 0-12-6 లు చొప్పున వడ్డీకొసహా చెల్లించుటకు ఆస్వాధీనతనఖా వుంచినారు. సదరు తనఖాకు లోబడి వేలం కాబడును.

వేలం వాయిదా : 22-11-71
డిక్రీహోల్డరు కిమ్మతు : 30,000

—షేక్ యిమాం,
డిక్రీహోల్డరుతరపు అడ్వొకేటు

శివారెడ్డి పద్యాలు

చైనాసభ్యత్వం

ఐక్యరాజ్యసమితియందు సభ్యత్వమ్ము
పొందె చివరకెట్లొ పోరుగాడి
యిదొక తోక చైనీకిక జాయతదాక
యెగురు కుంటిదాక ఎజ్జగాక!

ఇండ్య దౌ తనమ్ము యిండ్రప్పజాపాచ్చు
ఎజ్జగొంగి చేతు వెతవచ్చు
ఐక్యరాజ్యసమితి కావత్తు యీపొత్తు
యిదొకమాత్ర మైన కెదురులేదు.

నానా రాజ్యసమితి ఏనాడొ సంగ్రామ
రంగమౌద్ది అవలరంగు మాసి
పోద్ది, చైనవల్లయ్యబుద్ది మంచిదిగాదు
మావొ చెడ్డపురుగు మనకు దెయ్యము!

కోరికోరి మంచి కొనితెచ్చుకోవాలి
కష్టమైన కొంత నష్టమైన,
పోరిపోరి చెడ్డ పోగొట్టుకోవాలి
కష్టమైన ఎంత నష్టమైన.

చేరి ఎదుటచైన చేసేది ఏముంది?
మంచిగానెవుంటు మాలొ చేరి
కుంగు శత్రువుకి కూల్చిపారెయ్యొచ్చు
గోత్రద్రవ్వి, రాజనీతి కుట్ర!

చెడ్డమంచి, మంచిచెడ్డను దైవమ్ము
కంటినిండజూస్తె కనికరిస్తె
యీశ్వరేచ్ఛ ప్రతిది, యీమాట నేనంటె
వొప్పుకోరు కొందఱిప్పుడోరు.

పాకిస్థాన్ దురాక్రమణ

పాకుచెట్టి యిండ్య సరిహద్దుకార్లలో
మోహరించె సైన్యమును చెర్చి
పాకి దౌరతనమ్ము. టాకీగ చెలిసింది
చెడ్డవార్త వొకటి చెవిబడింది!

పావలికి కెళ్ళి వగచెప్పుకున్నాము,
యీదనెందినాము యేటికెదురు,
అగ్గిగుండమందు అల్లమ్మదోశాము
అతికినొయ్యి, మంచి అవలుతప్పు.

శరణార్థుల విషయంలో
త్యాగపడి వేసింది తాను తప్పుకుడుగు యిం
దిరగాంధి మనసు మెత్తన
యిరుకున బడ్డాము వగచి యిక లాభంలా!

కొట్లాట ఇప్పు యిండ్యా
పొట్లాటకు దిగితె పెరిగిపోదాటాకి?
మాట్లా యుద్ధంబంటే,
యెట్లాజైన్యాల్నొ అవ్వ ఏమంటుందో?

పోరు అమెరికాతొ పొత్తు రష్యాతోటి
మంతనాలు, నేను మాటకంటి
చెంబుయిచ్చి ముంత చేకొన్నచందంబు
యిట్టిదేగ పరిత మెట్టిదేగ?

పెద్దానువ్వరి ధర్మసత్రం

కొన్ని లక్షలొడ్డి, కొడుకు శేషారెడ్డి
పిన్నతండ్రిగారి పేర ధర్మ
సత్రమొకటి గాను సమకూర్చనున్నట్టు
తాజావార్త, గుర్తు త్యాగమునకు.

అబ్బాయి శేషురెడ్డి!
యిట్లంటిగవుంటె చెప్ప యేంత్రాలే
డబ్బులు రానులరాసులు
దిబ్బల్లో ద్రవ్వితీస్తె దిగుమతిజేస్తా!

నెల్లూరుజిల్లా వ్యవసాయ శాఖాధికారి

అగ్రికల్చరంటె అపేక్ష, రైతంటె
అమిత పేమ, పలికి దన్నిజిల్లొ
'మాచనరము' బదిలిమూర్చి యీజిల్లాకు
కొట్టిగోటు, చూడు కొంతనైను.

కోవూరుహైస్కూలుల్యాబు

క్రొత్తదిప్పగాడ్జ్ కోవూరుహైస్కూలు
ల్యాబుకెళ్ళ ఫ్యాండు లాక్కపోతె,
కాల్చి బిచ్చిబుడ్డి కడిపైకి వదిలాడు
మరొకరొక్కు ఎంతమంది సైన్స్.

చెంచురామానాయుడు

చెలికాపు నీవు మంత్రిగ
తెలిసిందీమధ్య, పోల తిరుపతికింకా?
నలుపోతుల! జేసేటాయి
తలసిలాలిచ్చిరాండి తపము ఫలించెగా.

—

మంత్రి గోపాలనాయుడు

(5 వ పేజీకొరవ)

జిల్లాలో ఇప్పుడు సమస్యలుఎన్నోవుంటాయి. రవాణా అధికార్ల అశ్రద్ధలు, దోపిడీలు ఎన్నోవుంటాయి. వాటన్నిటిని మంత్రిగారి దృష్టికి తీసుకురావచ్చు; ఏమైనాచెయ్యమని అడగవచ్చు. కాని మొన్నటి సభలో ఆ ప్రస్తావనేలేదు. సోమశిల మొదలు శ్రీహరికోట వుద్యోగాల వరకు సకల సబ్బండు సమస్యలనగూర్చి వలువురు వక్తలు గంటలతరబడి వుపన్యాసాలిచ్చారు. వీటికి నిన్నకాక మొన్న మంత్రి అయినవాడు, అందులో రవాణాశాఖకు చెందినవాడు ఏమి జవాబుచెప్తాడు? ఆయనా అడిగిన వాటికి సంబంధంలేకుండా ఏదోవుపన్యాసం చేశాడు. ఈ పద్ధతి పోవాలి ఒక సభ పెట్టినా, సమావేశం జరిపినా దానికి ప్రయోజనం వుండాలి. విలువైన కాలాన్ని దండగచేయడమే పరమార్థం కారాదు.

గోపాలనాయుడుగారి సభలో మాట్లాడిన వారు చాలచాల విషయాలు చర్చించారు. సభకు సమితి ప్రెసిడెంట్లు, బస్ యజమానులు, అధికార్లు వచ్చారు. లెక్కదీస్తే అధికార్ల హాజరే ఎక్కువగా వుండవచ్చు! జి. వ. చేర్మెన్ శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి మంత్రిగారికి స్వాగతం చెప్తూ గోపాలనాయుడు గారిని పి. వి. పల్లకీపద్ది ఎక్కించుకపోయిందని; కలెక్టరు ద్వారా వర్తమానం వచ్చేవరకు ఆయనకు మంత్రిత్వం విషయమే తెలియదని; నాయుడుగారు చాలమంచివారని అన్నారు. సోమశిల కలగానే మిగిలిపోయేట్టుదని; మొన్న ఢిల్లీలో ముఖ్యమంత్రి పి.వి.కి మళ్లీ చెప్పడంకూడా జరిగిందని అన్నారు శ్రీ గోపాలకృష్ణారెడ్డి. నెల్లూరు జిల్లా వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో చేరిందని, కాని రాయలసీమ బోర్డులో చేర్చడానికి మాత్రం పనికిరాలేదని వ్యాఖ్యానించారు నెల్లూరు జిల్లా అన్నిరంగాల్లో, అన్నిస్థాయిల్లో అడుగున పడిపోతుందేమోననే భీతి కలుగుతున్నదన్నారు. వచ్చిన శ్రీహరికోట రాకెట్ కేంద్రం, రాబోయే అణుశక్తి కేంద్రం, బన్నాబంగ్లా దేశ్ కాందిశీకుల వసతి-డిపోల్నిటిలో నెల్లూరు జిల్లా ప్రజలు 'హోల్‌సేల్' గా లేచిపోవలసివస్తుందేమో అన్నారు శ్రీ గోపాలకృష్ణారెడ్డి. రోడ్డు-రవాణా ఈ రెండుశాఖలు ఒక మంత్రి కిందనే వుండాలని సూచించారు. బౌడిపో లను రెండింతలు చేయాలన్నారు; బియ్యం చాలినంతగా సరఫరా చేయాలన్నారు. జామనివారణ తదితర కార్యక్రమాల్లో రేట్లు షెడ్యూలు చాల తక్కువగా వున్నదని, అందువల్లనే కంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని చెబుతున్నారు. మేగోరె ప్రసంగం ఒడిదుడుకులు, వేగము, పూరకదంపుడు లేకుండా హాయిగా వుంటుంది.

కోటసమితి ప్రెసిడెంటు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి బిల్లకూరు చెరువు గండి మొదలు, సోమశిలవరకు అనేక విషయాలను ప్రస్తావించారు. ప్రతి విషయంలో, ప్రతిసమస్యలో ప్రత్యక్షానుభవంగల వ్యక్తి శ్రీ శ్రీనివాసులురెడ్డి. అందువల్లే ఆయన వేసే ప్రశ్నపరంపరకు, ఆయన లేవనెత్తే ప్రతి సమస్యకు పైవాళ్లు జవాబు చెప్పకతప్పదు.

ఎం. ఎల్. ఎ. శ్రీ అన్నదాత మాధవరావు వుపన్యాసంలో సాధారణంగా తీసివేయతగింది ఎక్కువగా వుంటుంది. మొన్న మాత్రం గట్టిగా మాట్లాడారు. జామీనవారణకు జామనికి గురియయ్యే నెల్లూరువంటి ప్రాంతాలకంటే, సంపన్నమైన కృష్ణా-గుంటూరు - గోదావరులకే ఎక్కువనిధులు కేటాయింపబడుతున్నాయని శ్రీ మాధవరావు విమర్శించారు. చేసినపనులకు కంట్రాక్టర్లకు డబ్బు ఇవ్వడంలేదనే విమర్శను ప్రస్తావించి, శ్రీ మాధవరావు, పని చెస్తేగదా ఇవ్వడానికి అని రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ విఠల్‌రావు అన్నట్టు వెల్లడించారు. బియ్యంధరలు పెరిగిపోవటాన్ని గూర్చి మాట్లాడుతూ - "ఇదే విధంగా ప్రభుత్వం నడిస్తే, ఇదేవిధంగా ధరలు పెరిగితే ఒకరోజు ఆందోళన (విప్లవమని మాధవరావు వుద్దేశ్యం కాబోలు -సం.) వచ్చితీరుతుంది; దాన్ని ఎవ్వరూ ఆపలేరు" అని హెచ్చరించారు శ్రీ మాధవరావు. జి. వ. వైస్ ఛైర్మెను, జిల్లా జనసంఘం ప్రెసిడెంటు శ్రీ జి. వరంధామరెడ్డి మాట్లాడుతూ సోమశిల సమస్య రాజకీయ వాదులకు 'ట్రంప్' కార్డు అయిపోయిందన్నారు. జిల్లాకొరకు, ప్రజలకొరకు చేస్తున్నారా అనే అనుమానం కలుగుతున్నదన్నారు.

తర్వాత కలెక్టరు శ్రీ వీరరాఘవన్ ఉపన్యాసకులు లేవనెత్తిన విషయాలు ఒక్కోదానికి జవాబుచెప్పారు. వీరరాఘవన్ గారు చాలశాంతంగా, నెమ్మదిగా వుంటారు. మాటలు తక్కువ. అందువల్ల ఆయన్ను అనాసక్తుడైన అధికారి అనుకుంటుంటారు. కాని ఆయనలో కనపడని క్రియాశీలత్వం, గట్టితనం ఎంతోవుంది. కాని తొణకడు, బెదిరిపడడు, అనవసర జోక్యాలకిపోడు. వీరరాఘవన్‌గారు ప్రస్తుతం జిల్లాకునెలకు వెయ్యి టన్నుల అక్కర్లు ఇస్తున్నారని, రెండువేల టన్నులైనా కావాలని చెప్పారు. ధర కంట్రోల్ కావలసిన అవసరంకూడా వున్నదన్నారు. ఈవిషయాలుప్రభుత్వానికి వ్రాశానన్నారు. శ్రీహరికోటలో 56 ఉద్యోగాలలో 51 అంధులకే ఇవ్వబడినాయన్నారు. నెల్లూరు నాలుమిల్లులో కేంద్ర ప్రభుత్వ పునరావాసశాఖ వారి పెట్టుబడి ఎక్కువ కాబట్టి, వారి ఆదేశంమేరకు బర్మా కాందిశీకులకు ఉద్యోగాలు ఇవ్వక తప్పలేదని; వుద్యోగాలిచ్చిన కాందిశీకులు తెలుగు వారేనని శ్రీ వీరరాఘవన్ వల్లగాచెప్పారు.

తర్వాత ఉదయగిరి సమితి ప్రెసిడెంట్ శ్రీ చెంచురామయ్య మాట్లాడారు. డెల్టా అనుకునే నెల్లూరులో ఎకరా పదివేలంటే వెంటనే కొనేవాళ్లుండరు. వెనుకబడిందనుకునే రాయలసీమలో ఇప్పై ముప్పయివేలవంతునక్షణంలో అమ్ముడుపోతుంది. ఎవరు వెనుకబడినవారు? ఏది వెనుకబడిన ప్రాంతం? అని శ్రీచెంచురామయ్య సూటిగా ప్రశ్నించారు.

మంత్రి గోపాలనాయుడుగారు వుపన్యసిస్తు-దశాబ్దాలుగా ప్రముఖ స్థానం వహించిన జిల్లా, డెల్టాఅని పేరుండే జిల్లా, ఎ.సి. సుబ్బారెడ్డివంటి పలుకుబడి గలిగిన నాయకులుండిన జిల్లా వెనుకబడిందని వింటుంటే చాల చిత్రంగా వుంది-అన్నారు.

మంత్రిగారి గౌరవార్థం ఆ మధ్యాహ్నం బస్ యజమానులు మంచి విందు చేశారు; ప్రెసిడెంటు శ్రీ కె. వి. ఆర్. యజమానుల పక్షంగా ఒక నివేదిక సమర్పించారు. బస్ చార్జి పైకి ఒక అరపైస పెంచవలసిందని; తమమీద పాలిస్‌వారికి అధికారం లేకుండా చెయ్యవలసిందని వగైరా కోర్కెలున్నాయి ఆ మెమొరాండంలో. సాయంకాలం శాసనసభ్యుడు శ్రీ వేమారెడ్డి వెంకటరెడ్డిగారు టీపార్టీ ఇచ్చారు. తర్వాత మంత్రిగారు సమితి సన్మానాన్ని అందుకోడానికి గూడూరు పోయారు. -హా. వి.

—

సోమశిల

(4వ పేజీకొరవ)

దీన్నిబట్టి చూస్తుంటే, 1863-1868 సంవత్సరాలమధ్య "మద్రాసు ఇరిగేషన్ కంపెనీ" అనే వారి ఆధ్వర్యంలో సోమశిల ప్రాజక్టుగూర్చి ప్రారంభమైన ఈ సర్వే కృషికి చాలాతక్కువ వెచ్చించినట్లూ, వారి ప్రాతిపదికరూపంలో ఈ ప్రాజక్టుకు వొక రూపకల్పన చేసినట్లూ స్పష్టమవుతున్నది. ఆ తర్వాత ఈ మధ్యలో ఎన్ని సార్లు సర్వేలు జరిగాయో చెప్పలేదు, ఎన్నిరాద్ధాంతాలు జరిగాయో అంతులేదు.

అప్పటికి ఇప్పటికి ఏవేవో మార్పులు జరిగినా సోమశిల పరిస్థితిలోమాత్రం మార్పు రానేలేదు. సోమశిలలో ఇప్పుడు మిగల బోయేనీరు (పెన్నపైన కట్టే ప్రాజక్టులకు పోగా ఇక్కడకు మిగిలేనీరు) చాలా తక్కువని అంటున్నారు కొందరు. అట్లాంటి పరిస్థితిలో శ్రీశైలం ప్రాజక్టులోనో, నాగార్జునసాగర్ ప్రాజక్టులోనో వృథాగామిగిలే నీరును ఇక్కడకు మళ్లించవచ్చునని, అప్పుడు నెల్లూరుజిల్లాకుపోను, కావలిస్తే మద్రాసుకుకూడా ధర్మం ఇవ్వవచ్చును అని కొందరు విషయజ్ఞులు ఉపాయం చెప్తున్నారు.

ఏమైనా ఓ సోమశిలా! ఇంత చరిత్ర వుండి నీకు చరితార్థత ఏర్పడలేదే అని నా బోటివాడిబాధ. వెలికితీసేవారుండాలగాని ప్రతిదానికీ మనకు బోలెడంత చరిత్ర వున్నట్లేవుంది. మన చరిత్రకారుల వంటి కుల దృష్టి ఇటు మళ్ళకపోవడంతో మన సమస్యలు ఇట్లా భూస్థాపితం అయిపోతున్నాయేమనని బాధ. అంతే సోమశిలా.

—

పంచాంగం

కార్తీక కృష్ణపక్షం

నవంబరు 3 తేది మొదలు 17 తేది వరకు కార్తీక కృష్ణపక్షం.

ధరలు

ధాన్యాదులు ధరలధికం. బంగారు వెండి ధర నిలకడ.

కుజ శని వీక్షణ

71 డిసెంబరువరకు కుజ, శనులు విశేష చతుర్థ దశమ దృష్టిచే చూచు కొనుట భారత దేశమునకు విషాద గోచరము యేర్పడనున్నది.

విశాఖకార్తె

నవంబరు 6 తేది తెల్లవారుజామున గం 4-42 ని. లకు విశాఖకార్తెప్రవేశం.

నవంబరు తిధులు

6 శని	పవిది రా. 7-02 గం. వ.	
7 ఆది	పంచమి రా. 6-06	,,
8 సోమ	షష్టి సా. 5-38	,,
9 మంగళ	సప్తమి సా. 5-42	,,
10 బుధ	అష్టమి రా. 6-14	,,
11 గురు	నవమి రా. 7-13	,,
12 శుక్ర	దశమి రా. 8-35	,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

—

నెల్లూరు సబ్‌జడ్జివారి కోర్టులో

O. S. 147/68 I. A. 470/70

Wakf Board -పిటిషనరు

1. షేకు కాశీసాహెబు 2. అ. సాహెబాసాహెబు 3. అ. గలిసాహెబు 9. యస్. పెదపావమ్మ 19. సూరం నాగమ్మ. -రెస్పాండెంట్లు.

పైనెంబరు పిటిషన్లో 1 నుండి 3, 9 మరియు 19 రెస్పాండెంట్లకు నోటీసు నిమిత్తం 2-12-71 తేదికి వాయిదా వేయబడియున్నది. గనుక పై వాయిదారోజున 10 గంటలకు హాజరుకావలయును లేనియెడల మీపరోక్షమందు తీర్మానించబడును.

—ఆర్. వి. కృష్ణమూర్తి,
పిటిషనరు అడ్వొకేటు.

కవితాగానం

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా నెల్లూరు పౌరసంబంధ శాఖ కవిసమ్మేళనం జరిపి, కవులను సన్మానించింది. సమ్మేళనంలో కొందరి కవితాగానాలు దిగువ ఇస్తున్నాము

-సం.

ముదివర్తి కొండమాచార్య

ఆణిముత్యాలవంటివా రైతుకోట్ల
ప్రజల కడుపార గన్నట్టి పసిడితల్లి
కామితార్థము లీడేర్చు కల్పవల్లి
ఆంధ్ర భూమాత కతికక్తి నంజలింతు.

శాతవాహను లిక్ష్వాకు చక్రవర్తు
లమల చాళుక్య కాకతీయాన్వవాయ
తురవ కుల పార్థివాములు కొలిచినట్టి
తెలుగు పుడమికి కేలుమోడ్పు ఘటింతు.

గౌతమి కృష్ణవేణ్యాది పూతనదుల
సార నీరంబు కలిమి ముక్కారుపండు
పంట పొలములు గలిగిన భాగ్యలక్ష్మి
అన్నపూర్ణావతి మా ఆంధ్రధాత్రి!

భక్తి మర్త లిచ్చి బ్రోచు శేషాచల
శేఖర ప్రభుండు శ్రీగిరీంద్ర
శ్రీశైల పతులు పరిధలైరు తావు
తెలుగుజాతి పుణ్యములకు తావు.

మానంబు దక్షత మగసిరి గల జాతి
నీతి మార్గంబున నెగడు జాతి
త్యాగ భోగములకు తార్కాణ యగుజాతి
వంచనం బెఱుగక వరలు జాతి
పలికిన మాటలు పాటింపగల జాతి
తలచిన దానినే పలుకు జాతి
తమలోన నిత్యయుద్ధములు మానని జాతి
ఆవేశ పూరితమైన జాతి
గద్దె నెక్కిన మిన్నులు గనెడు జాతి
పొగడితకు పొంగి నిందకు పొగలు జాతి
తాను భాషించు భాష చందమున మిగుల
తేట తెల్లని జాతి మా తెలుగు జాతి.

కోడిపిల్లల డేగ కొదమల దాడ్పున
రిపుకోటి కళ్ళ మర్దించినారు
తిమురు చేపల గుంపు తీతువులం బలె
మదవిరోధుల తలల్ చిదిమినారు
చింబోతు మూకల చిరుతగండుల మాడ్కి
అరులను వెంబర లాడినారు
గండ్రచీమల భల్లుకమ్ముల పోలిక
వైరి బారుల పీల్చి వైచినారు
తెలుగు బోదుల వీరంబు తెలిసికొనుట
కుతుకతయున్న చదువుమా! ఒక్కసారి
రక్త ముడికించు కాటమరాజు కథను
పౌరుషము రేపు పలనాటి భారతమును.

నన్నయ తిక్కన పోతన
మున్నుగ కవులిచ్చినట్టి మాటల గాదే?
విన్నాణములో భూభువ
నోన తి త్రైలింగరాజ్య మొప్పగబడెసెన్.

నరస సంగీత సాహిత్య సారవేది
త్యాగరాజాంధ్ర పదకర్త ద్రవిడజాతి
తొగరు పెదవుల నమృతబిందువులు చింద
కారణంబయ్యె; మనకెంత గర్వరేఖ!!

ఎంత గొప్పదేశ మెంత తియ్యని భాష
ఎంత మంచి జాతి ఎంత నీతి
గతచరిత్ర చదువ కాయంబు పులకించు
కనుల హర్ష బాష్ప కణము లురలు.

అంచిన కన్నడముల కనుగు జెల్లెలు మన
తెనుగు నేల నేఁడు దీప్తిచెందె;
తెలుగు వెలుగు దిక్కు దిక్కుల వెదజల్ల
మనము మందిదారి మనల వలయు.

కలహాగ్ని జ్వాలలలో
కలతమ్మలుగాక దేశ సౌభాగ్యమునై
తెలుగు ప్రజ శ్రేయచిత్రత
మెఁగన్ వలె ఎగురుపారగు
మెచ్చెదురికన్.

విడి యాకులతో గట్టిన
వెతలుపు విస్తరిని చింపి వెవ్వేరుగనే
కుడువ తెలుగు లొండొరులకు
విడాకు లిచ్చిందు కొనుట వెఱ్ఱితనమగున్.

కుల మత వర్గ ద్వేషపు
వలలోనన్ తగులుపడక వర్తనలోనన్
కలుషమ్మున్ బొరసియుక
కలకాలం బాంధ్రభూమి గ్రాలెడుగాతన్!

కె. వెంకటశివయ్య

జీవనరాగమందు సహ
జీవన నాదము లేకి మాధురీ
రావము వెల్లు విచ్చ సుమ
రాజ విరాజిత వల్లికాసునం
భావిత కోకిల ధ్వని
భావము వెల్లు సుగంధ పుష్పసం
సేవిత షట్పద ధ్వని
శివ్షతల వెల్లు అగమ్మెరుంగగా

సహజీవనము లేక సాధింప గల్గునే
అంగమత్యమ్ము దేహాంగ సమితి
సహజీవనము లేక సాధింప గల్గునే
సంగీతకళ స్వర సప్తకమ్ము
సహజీవనము లేక సాధింప గల్గునే
ఆనందవాణి వాగర్థ సమితి
సహజీవనము లేక సాధింప గల్గునే
పదకవిత్వము లయభావ యుగళి

పంచభూత సమైక్యతా బంధనమ్మో
జగతి క్రమగతి వర్తన సాధనమ్ము
వివిధ మతజాతి సహన వివేక గుణమె
దేశ సౌభాగ్య సాధన దీపకమ్ము

శివారెడ్డి

ఆంధ్రరాష్ట్రమెట్లు ఆవిర్భవించిందో
వివిధంగ మనకు విర్పడిందో
పాఠకులకు తెలుసు, పారాయణముచేస్తె
వర్లివేస్తేలేదు వచ్చెసుఖము

పుణ్యభూమిలోన పుట్టాము పెరిగాము
భారతీయులమయ్యి బ్రతికినాము
యిూప్రతిష్ఠలాలు యిదెమాకు పదివేలు
కూడుగుడ్డలేంటి కుక్కదింద?

అయినవాడు మాకు అలసానిపెద్దన్న,
ఆతుకూరి మొల్ల అప్పచెల్లి
కవులకింతకంటె కనకాభిషేకమ్ము
అవసరంల, రాదు ఆశ పడితె!

కవినిగాకపోయిన కావ్యాలు సృష్టింప
లేకపోయిన చేతగాకపోయిన,
వానకాలమొస్తె వస్త్రాలు పెదతాడు
పెంచలయ్య చెప్పుతుంటా వాడ!

రామనన్నగారి రాజ్యంలో నెల్లూరు
మండలంలో జరిగె మందికొంత
రచయితలను కవుల రావించి తలదాచ
కొనగ నెలవటంచె కొంత మెఱుగు!

అన్నా వెంకటశివుడా!
[illegible]
[illegible]
మన్ననగైసెను నీవు మందిర దేవా!

ఆరోజుల చూపు అంతంతమాత్రమ్ము
పత్రికలాలెకికి పట్టవగనె,
రాత్రివేళ నన్ను రచ్చకెక్కించారు
కొద్దిపైమ, కాస్త కొసరు మొగ్గు!

—కారవ 11 వ పేజీలో

లోకవృత్తం

(3 వ పేజీకారవ)

-వల్ల కొన్ని పాఠాలు నేర్చు కుం టే మంచిది. కాస్తంత అధికారం రాగానే, దానిని దుర్వినియోగం జేసి, నలుగురు నోళ్ళల్లో నాని, నానా కంగాళీచేసి, దిగిపోయేనాడు ఒక్కరైనా వీడ్కోలుకు రాకుండా చేసుకునే మహానుభావులు గదా మన వారిలో చాలమంది! ఈ పద్ధతి మారడం దేశానికీ మన రాజకీయాధికారులకూ ఉభయత్రా శ్రేయస్కరం.

• • •

ఇంతకూ రష్యా-చైనా సంబంధాలివ్వ డెట్లా వున్నాయనే ప్రశ్న ఒకటి వచ్చింది. కెనడాలో పర్యటిస్తూ రేడియో ద్వారా ప్రసంగించిన రష్యా ప్రధాని కోసిగిన్ ముఖతః ఆ ప్రశ్నకు సమాధానం ఇందాం: "చైనాతో రష్యా సంప్రదిస్తున్నది. మా మధ్యగల పేచీలన్నీ శాంతియుతంగా పరిష్కారం కావాలని కోరుతున్నాము. రెండేండ్ల నుండీ ఈ చర్చలు సాగుతున్నవి. కాని చెప్పదగిన అభివృద్ధి ఏమీలేదు."

అమెరికాతో రష్యా సంబంధాలనుగూర్చి ఆ ప్రసంగంలోనే కోసిగిన్ అట్లన్నాడు: "నిగ్సన్‌తో చర్చలవల్ల చాలవరకు సమస్యలు తేలిపోగలవా అని అడుగుతున్నారు. కొంచెమో, గొప్పో, మొత్తాన సమస్యల పరిష్కారం అవుతుందను కుంటాం. నిరాయుధీకరణ, యూరప్ రక్షణ సమావేశం చర్చిస్తాం."

ఈ ధోరణి చూస్తే, చైనాతో కంటె సులభంగా అమెరికాతో సమాధానం కుదురుతుందని రష్యా భావిస్తున్నట్లున్నది.

• • •

యూరప్‌లో తనకు సమస్యలు వుండకూడదని రష్యా తీర్మానించు కున్నట్లుంది. జర్మనీతో సమాధాన పడింది. ఇప్పుడు ఫ్రాన్సుతో ఒప్పందంచేసుకున్నది.

మోటారుకార్లు, కంప్యూటర్లవంటి సాధనాలు, అనేక పరిశ్రమల సముదాయ సంస్థలు - వీటి నిర్మాణంలో రెండు దేశాలు కలిసి పనిచేస్తవి. ముడిసరకు, పెట్టుబడి, యంత్రాలు, ప్రజ్ఞ-అన్నీ వినిమయం కాగలవు. పదేండ్ల పరిమితి ఒప్పందానికి!

ఇంకా ఇతర రాజకీయ వ్యవహారాలను ఈ ఒప్పందం సమయంలో సోవియట్ నాయకుడు ఫ్రెంచి అధ్యక్షుడు చర్చించారు.

ఒక ఎర్రటి సీమ, ఒక బూర్జువా సీమ కలిసి పరిశ్రమలు స్థాపించి, ఆర్థికంగా పొందు గల్పుకోగల్గితే, దీని ప్రభావం మార్క్సిస్టు తత్వం మీద ఎట్లా వుంటుంది?

ఫ్రాన్సులో, ఇటలీలో పెద్ద కమ్యూనిస్టు పార్టీలున్నవి. ఫ్రాన్సుతో రష్యా చేసుకున్న ఈ ఒప్పందం ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాన్నీ, స్వభావాన్నీ మారుస్తుందా?

చూదాం ఏమవుతుందో!

కాని, సైబీరియా అభివృద్ధికి జపాన్ సీమను పొత్తుకు పిల్చిన రష్యా ఫ్రాన్సుతో ఒప్పందం ఆర్థికంగా చేసుకోవడానికి ఇంక వలసిన పనిలేదు.

——

గమనించారా?

● యూదుల సమస్య క్రైస్తవ దేశాలలో క్లిష్టమై నాజీ రాజ్యములో మహాఘోరమైన పరిణామాన్ని పొందింది. అదే ఇజ్రాయిల్ స్థాపనకు పునాది వేసింది. అంతట అరబ్బీ సీమలలో యూదులపై క్రోధం పెరిగింది. పర్యవసానం ఎరుగుదుము. కాని కమ్యూనిస్టు సీమలలోకూడా యూదుల సమస్య వుందనే వున్నదని వింటూవచ్చినాము. కాగా, ఇటీవల రష్యాలోని కొన్ని సంఘటనల వలన కమ్యూనిజం అనే మహా మానవ సమానత్వ ధర్మాన్ని స్వీకరించిన తావునకూడా జాతివివక్షత పోలేదని తెలుస్తున్నది. కొందరు యూదులు రష్యా వదలి వెళ్ళడానికి అనుమతి నడిగితే ఇవ్వ లేదు. వీరు ఇజ్రాయిల్ వెళ్ళితే అపాయకరమని రష్యన్ అధికార్లలో కొందరు అభిప్రాయపడినారు. ఈ గందరగోళం వ్యాపించి, ఇతర దేశాలలో సోవియట్ కార్యాలయము మీద ప్రేలుడు బాంబులు యూదులకు చెందిన సంస్థలు వేయించినవనే వదంతి ప్రాకింది. రష్యా ఈ సమస్యను జాగ్రత్తగా పరిష్కరించుకొని, దేశాన్ని విడి వెళ్ళదలచిన యూదులకు అనుమతి నివ్వడం మంచిది. త్వరలోనే ఈ పరిష్కారం జరగవచ్చును.

——

ఇదివిన్నారా?

(5 వ పేజీకారవ)

కరుణానిధి పేరు పెట్టవలసిందని సూచించింది.

ఒక అఖిలపక్ష విద్యార్థి కార్యాచరణ సంఘంకూడి అక్టోబర్ 28న నిరసన దినాన్ని జరిపింది. అరవిందయోగి పేరుకు ఆక్షేపణ!

అందు మీదట, అరవిందాశ్రమానికీ, విశ్వవిద్యాలయానికీ సంబంధం లేదనీ, ఇతర కేంద్ర విశ్వవిద్యాలయాలైన కాశీ, అలిఘడ్, జవహర్‌లాల్ వగైరాల వంటి విశ్వవిద్యాలయంగానే వుంటుందనీ అభయమివ్వబడినది!

ఆ పుదుచ్చేరిలోనే అరవిందాశ్రమం అపర్వ ప్రాయమైన విద్యా కేంద్రాన్ని నడుపుతున్నది. ఆరోవిల్ అనే ఒక నూత్న మానవ నివాస కేంద్రాన్ని ఆశ్రమం అంతర్జాతీయమైన ఆశీస్సులతో అద్భుతంగా నిర్మాణం చేస్తున్నది. ఇంతకూ దీపంకిందే చీకటి కాబోలు!

● పార్లమెంట్‌లో సోషలిస్టు పార్టీ నాయకుడైన మధుదండావతే గారిని విమానయాన పరిశీలనకై రావలసిందని పిల్చారు. ఎకానమీ క్లాసులో ప్రయాణం జరిగేటట్లుంటే ఆయన వస్తానన్నాడు. సాధారణంగా పెద్దలను పిల్చినపుడు మొదటి తరగతిలో ప్రయాణం చేయించి, ఇంకా వారికి చేసే మర్యాదలలో చాలా దుబారా చేస్తారు. అదంతా పనికిరాదని దండావతే అభిప్రాయం. ఈయన సూచనకు అధికార్లు మొదట అంగీకరించగా, ఇతరులు వత్తిడిచేసి ప్రయాణపు తరగతిని మార్చిస్తున్నారని తెలిసింది. అట్లయితే నేను రాను-అని గట్టిగా దండావతే పల్కినాడు. రాష్ట్రపతి భవనంలో విద్యుత్ దీపాల ఖర్చు క్రింద మూడు లక్షల చిల్లర సాలుకు అవుతున్నదని కనిపెట్టి దండావతే దానినికూడా ఆక్షేపించాడు. ప్రజలమీద భారాలు మోపే వారు తాము చేసే దుర్వ్యయాలను అరికట్టవద్దా? మన వైభవ విరోధికి జయము, జయము, జయము!

● మన ప్రధానమంత్రి ఆస్ట్రియాలో పర్యటించినపుడు నేతాజీసుభాషచంద్రబోస్ సతీమణిని, కీ. శే. నథపాయ్ (రాజ్యాంగ సవరణ ప్రతిపాదనను ప్రథమంగా ప్రవేశపెట్టిన సోషలిస్టు నాయకుడు) భార్యను కలుసుకున్నది. ఆ మహిళా మణులిద్దరు ఆస్ట్రియావారు. మనకూ-ఆస్ట్రియా ప్రజలకు ఇదిగౌరవ కారణం, గర్వ కారణం! ఆస్ట్రియాలో వుంటున్న గాంధి శిష్యురాలు మీరా బహెన్‌ను కూడా ప్రధాని కలిసింది.

● పశ్చిమ జర్మనీలో చేరే సమయానికి తండ్రికి క్షయ, తల్లికి పక్షవాతం రాగా, వారిని సేవిస్తూ, తమ్ముళ్ళనూ చెల్లెండ్రనూ పోషించడానికై ఒక యువతి కాయకష్టం చేస్తూవచ్చింది. ఇది కేరళలో కన్ననూరు జిల్లాలో జరిగిన ఘటన. ఈ సంగతి తెలియగానే ఆ కుటుంబానికి సాయం పంపి, ఆమ్మాయిని కాలేజీలో చేర్చినారు. ప్రధాన మంత్రి శ్రద్ధవలన ఇది జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం సహకరించింది.

——

మద్రాసులో
పింక సుఖం

★

నెల్లూరు రుచులతో భోజనం,
నెల్లూరు పరిచయస్తులు,
నెల్లూరి మర్యాద,
అంతా నెల్లూరు వాతావరణం

★

దయచేసి
విడిదిచేయండి

హోటల్ నవయుగ
బోర్డింగ్ & లాడ్జింగ్

1 బిషప్ అవెన్యూ రోడ్డు
మైలాపూరు
మద్రాసు-4.

టెలిఫోన్: 76'64.

అమ్మకానికి- లేక లీజుకు

ఇండస్ట్రియల్ ఏరియాలో

50 H. P. కరెంటు లైసెన్సు కలిగియున్న సుమారు 65 అంకణములు A.C. Sheet కప్పు గల బిల్డింగ్, సుమారు 225 అంకణముల విస్తీర్ణముగల ఖాళీజాగా అమ్మకమునకు, లేదా బాడుగకు యివ్వబడును.

వలయువారు-

శ్రీ జయలక్ష్మి ఆయిల్ మిల్లు,
విజయగోపాలపురం - నెల్లూరు-2.
ఫోన్: 92, 896 లేక
867 పి. పి- పి. నాగేశ్వరరావు.

ఆత్మకూరు డి. ము. కోర్టులో

O. P. 2 of 71

1. పొన్నవోలు వెంకటశేషరెడ్డి 2. పొన్నవోలు రాజగోపాలరెడ్డి -పిటీషనర్లు.

In The matter of the Estate of late Sri Vakati Narasimha Reddy,

General Notice:-

పైనెంబరున పిటీషనర్లు (లేట్) వాకాటి నారసింహారెడ్డి గారికి రావ-సియున్న 4% Andhra State Development Loan, 1968. Bond for Rs 1000 తాలూకు గవర్నమెంటువారి వద్దనుండి రావలసియున్న మొత్తము తాము రాబట్టుకొనుటకుగాను సదరు నారసింహారెడ్డి గారికి తాము వారసులైనట్టుగా సక్సెషన్ సర్టిఫికేటు యిప్పించవలసిందిగా కోరుచూ పై పిటీషన్ దాఖలుచేసియున్నారు. ఇందు విషయమై ఎవరికైనా యేమైనా ఆక్షేపణ ఉన్నయెడల తే 15-11-71 దిని పగలు 11 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపవలెను. లేకున్న సదరు విషయము ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

—కోట శ్రీరాములు,
పిటీషనర్ల వకీలు.

నెల్లూరు 1వ అడిషనల్ డి. ము. కోర్టులో

Sc. 113/1971

వి. సుబ్బయ్య -వాది
జి. వేమయ్య -ప్రతివాది

గొల్లపోతు వేమయ్యగార్కి

వాది నిరుడ చేసిన దావాలో నీకు నోటీసుకుగాను 26-11-71తేదికి వాయిదా వేయబడినది. సదరు తేది పుదయం 11 గంటలకు పైకోర్టుకు హాజరయి నీ యొక్క ఆక్షేపణలు తెల్పుకోవలెను. లేనియెడల సదరువిషయం నీ పరోక్షమున తీర్మానించబడును.

—యస్. వి. శర్మ,
వాది అడ్వకేటు.

నెల్లూరు సబ్ కోర్టులో

E. P. 12/1971 O. S. 13/1968

చిన్న ప్రమీల -వాది (డి. హో.)

3. కొప్పోల సత్యనారాయణమూర్తి- వగైరా. సౌత్ గోపురంవీధి, రంగనాయకుల పేట, నెల్లూరు.

-ప్రతివాదులు (జె. డెట్టర్సు)

ఈ నెంబరున వాది డిగ్రీ పై డబ్బు లు దాఖలా స్థిరాస్తి యేలమునకు కోరియున్నందులకు 3 వ ప్రతివాదికి సేలు నోటీసు నిమిత్తం 18-11-71 తేది వాయిదా వేయబడి యున్నది. కావున సదరు ప్రతివాది ఆ నాడు పగలు 10 గంటలకు కోర్టులో ఉన్ననుగాని, వకీలుద్వారాగాని హాజరయి యేదైన ఆక్షేపణలున్నయెడల తెలుపుకొనవలయును. లేనియెడల పరోక్షమున తీర్మానించబడును.

— కె. సుబ్బరామయ్య.
వాది అడ్వకేటు.

నెల్లూరు ప్రి. డి. ము. కోర్టులో

E. P. 150/1966 O. S. 149/1956

నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్- పిటిషనరు.
మహమ్మద్ ఇబ్రహింసాహెబు-రెస్పాడెంటు

ఈ డిక్రీ బాకీకిగా నెల్లూరు గ్రామం సి. ఎ. ఎస్. నెం 482-1 య 1-82 టు, సి. ఎ. ఎస్. నెం 482-2 య 2-33 టు కుల్లు య 4-15 టులో య 1-17 టు 16-11-71 తేదిన పై కోర్టునద్ద యేలం వేయబడును.

—మేనకూరు మోహనరామరెడ్డి.
పిటిషనరు అడ్వకేటు.

చీరాల డి॥ము॥ కోర్టులో

O S 13/70 E P 71/70

ముప్పా కృష్ణమూర్తి. -వాది.
ముప్పా సీతయ్య. -ప్రతివాది

ఒంగోలుజిల్లా చీరాల తాలూకా కారుమాను సబ్ డి॥లో చేరిన రమణాయపాలెం గ్రామములో ప్రతివాదికి హక్కు గలిగి జప్తు అయి వేలము కావలసిన ఆస్తి వివరం:

(1) డి॥నె 545/2 య 10-68 టులో హద్దులు: (తూ) ముప్పంగి శింగయ్య (ద) నల్లమోతు వెంకటసుబ్బమ్మ (ప) సర్కారు కాల్వ (ఉ) నాగుబడి వెంకటసుబ్బయ్య. యీ లోని య 1-67 సెంట్లు మెట్ట.

(2) డి॥నె 702/1 య 6-18 సెంట్లలో ప్రతివాదికి హక్కుగల భూమికి హద్దులు: (తూ) నాగుబడి వెంకటసుబ్బయ్య (ద) ముప్పా అంకమ్మ (ప) డొంక (ఉ) వీర్లం వీరారెడ్డి యీలోని య 3-9 సెంట్లు మెట్ట.

(3) డి॥నె 702/4 య 9-16 సెంట్లలో ప్రతివాదికి హక్కుగల భూమికి హద్దులు: (తూ) యాదర అరెయ్య (ద) కారుమూరి కుమారస్వామి (ప) ముప్పా అంకమ్మ (ఉ) కళ్లం వెంకటరెడ్డి యీ లోని య 1-80 సెంట్లు మెట్ట.

(4) డి॥ నె 598/1 రు య 4-92 సెంట్లలో ప్రతివాదికి హక్కుగల భూమికి హద్దులు: (తూ) కొమ్మనేని హనుమంతరావు వగైరాలు (ద) వాది తాలూక భూమి (ప) నారబడి రంగయ్య వగైరా (ఉ) ముప్పంగి తిరుపతమ్మ యీలోని య 2-46 సెంట్లు మెట్ట.

(5) డి॥నె 574/3 రు య 1-77 సెంట్లలో ప్రతివాదికి హక్కుగల య 0-88 సెంట్లు. హద్దులు: (తూ) రావి చలమయ్య వగైరాలు (ద) ముప్పా చిన కృష్ణమూర్తి (ప) కొమరినేని వెంకటసుబ్బయ్య (ఉ) కొమరినేని వీరయ్య యీ లోని య 0-88 సెంట్లు మెట్ట.

షరా: యీ 1 నుండి 5 అయిటములు భూములలో ప్రతివాదికి హక్కుగల జాయింటున సగం భూమి వేలం కావలెను.

వేలం వాయిదా: 15-11-71

— కె. వెంకటేశ్వర్లు చౌదరి
వాది అడ్వకేటు.

ఆంధ్రప్రదేశ్ పరిస్థితి : పరిశీలన-2

కొత్తప్రభుత్వం కొత్తసీసాలో పాతసారాయి కారదు!

వ్యవసాయం

రాష్ట్రం భూమి విస్తీర్ణం 2,75,000 చదరపుమైళ్లయితే, ఇందులో 22.3 శాతం అడవుల క్రింద వుంది. 7.7 శాతం ఎందుకూ పనికిరానిభూమిగావుంది. మిగిలిన 70 శాతం భూమిలో 32.12 మిలియన్ల ఎకరాలు సాగవుతున్నాయి. ఇందులో రకరకాలపైర్లు వేస్తున్నారు. బియ్యం ఉత్పత్తిచేస్తున్నదేశం మొత్తం సాగులో ఆంధ్రదేశం మూడవది. దాదాపు 8.6 శాతం, ఇతర రాష్ట్రాలకు 10 లక్షల టన్నుల బియ్యాన్ని ఆంధ్రప్రదేశ్ ఎగుమతి చేస్తూంది. వెనుకబడినప్రాంతాల నుండి ప్రవహిస్తున్న పెన్నా-వంశధార, నాగావళి నదుల నీటిని ఇరిగేషనుకు వాడగలిగినా, అనేక వాగులు - వంకల నుండి చెరువులకు నీటివసతి కలిగించినా, పూడిన చెరువులలో నీరు నిలిచే అవకాశం కలగ చేసినా- నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాజెక్టుల క్రిందికి వచ్చే కొత్త నీటిసాగు కాక-కనీసం 20 లక్షల ఎకరములు నీటి సాగు క్రిందికి రాను అవకాశంవుందని నిపుణుల అంచనా. దీనితోడు భూగర్భనీటిని వాడను విద్యుచ్ఛక్తిని జోడించితే మరింత అభివృద్ధిని సాధించవచ్చును.

పుగాకు, చమురుగింజలకు ఆంధ్రప్రదేశ్ ప్రసిద్ధి. దేశంలోపండే పొగాకులో ఆంధ్రప్రదేశ్ వాటా 42 శాతం. వర్జీనియా పొగాకు ఉత్పత్తిలో 98 శాతం ఆంధ్రదేశం నుండే వస్తుంది. దేశంలో లభించే ఆముదపు గింజలలో 46.5 శాతం ఆంధ్రప్రదేశ్ నుండే వస్తుంది. ఇవిరెండూ విదేశాలకు ఎగుమతయి-విదేశ మారకద్రవ్యం ప్రోగుచేస్తాయి కావున వీటి అభివృద్ధికి ఎంతో అవకాశంవుంది. చెరుకు ఉత్పత్తిని అభివృద్ధిచెయ్యను ఎంతో అవకాశం వుంది. దేశంలో ఉత్పత్తి అవుతూన్న చెరుకులో ఏడుశాతం ఆంధ్రప్రదేశ్ లో అవుతుంది. అంటే 1.3,000 హెక్టార్లు సాగవుతుంది. ఇరిగేషన్ వసతులు పెంచితే చెరుకు ఉత్పత్తిని పెంచను చాలా అవకాశాలు వున్నాయి.

కరువు ప్రాంతాలు

రాష్ట్రంలో ఇంత విస్తృతంగా కరువు పరిస్థితులు ఏర్పడడం మొదటిసారి అని కొందరంటారు. ఏమాత్రం వర్షాభావం తగిలినా ఆంధ్రప్రదేశ్ లో కరువుక్రింద మారిపోవడానికి కారణం ప్రధాన ఉత్పత్తిరంగం వ్యవసాయం కావడం. 52 శాతం ఆదాయం వ్యవసాయంనుండే వస్తుంది కావున వ్యవసాయం అస్తుబిస్తు అయితే ప్రజలు తల్లడిల్లిపోతుంటారు. కోటి ఆరు లక్షల మంది రాష్ట్రంలో కూలిపనిపై బ్రతుకుతున్నారు. వారిలో 70 శాతం వ్యవసాయ కార్మికులు కావున కరువు పరిస్థితులలో ఈ వర్గం తీవ్రమైన బాధలకు గురిఅవుతుంది. ఈ సంవత్సరం కరువు మరింత విస్తృతమైంది. రాష్ట్రంలోనున్న 21 జిల్లాలలో 171 తాలూకాలలో కరువు పరిస్థితులు ఏర్పడినాయి. (కేంద్రప్రభుత్వ విచారణ రిపోర్టు. రాష్ట్రం మొత్తం 197 తాలూకాలు) అంటే 66 శాతం గ్రామాలు 67 లక్షల మంది వ్యవసాయకూలీలు నానాఅవస్థలకు గురిఅయినారు. 152.48 లక్షల ఎకరాలు, 86.88 లక్షల ఎకరాలలో పైర్లు మాడిపోయినాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారమే యిందువలన నష్టం 600 కోట్ల రూపాయలన్నారు.

భూకమతాలు

రాష్ట్రంలో నున్న 4 కో. 30 లక్షలా 44 మందిలో సగానికి పైన వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఒక కోటి 60 లక్షల మంది వ్యవసాయంపై ఆధారపడిన కూలీలు – చాలీచాలని భూమి వున్న పేదలూను. సెంటు భూమిలేని వ్యవసాయ కూలీలు 38 లక్షలున్నారు. ఇక 90 లక్షల మంది వ్యవసాయకులు చిన్న రైతులు. మిగిలిన వారు 10 ఎకరములకు పైన బడిన వారు. ఆంధ్రప్రదేశ్ లో భూసంస్కరణలు ఎప్పుడో వచ్చాయి. సీలింగ్ కుటుంబానికి కాక వ్యక్తులకు అన్వయించారు. అధిక హద్దు తెలంగాణాలో 364 ఎకరాలున్నదంటే యీ సంస్కరణ బండారం బయటపడుతూంది. దీని తర్వాత సర్కారుజిల్లాలో వ్యత్యాసాలు అధికంగా వున్నాయి. 1970-71 లో యీ చట్టానికి వుండిన కొన్ని వసతులు తీసివేసినా 24 వేల ఎకరములు మాత్రమే పంపకానికి వచ్చింపంటే ఇది సంస్కరణ కానేరదని తేలిపోయింది. ఇక పట్టణాలలో ఆర్థిక వ్యత్యాసాలు విపరీతంగా పెరిగినాయి. యీ దృష్టినుండి చూచినప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు—వస్త్రమిల్లో పని చేసే వారి మధ్యన హైవాని తేడా అనూహితంగా పెరిగింది. విద్యా విధానంలో వడిదుడుకులు అనేకం వున్నా-చదువుకున్న వారికి ఉద్యోగాలు లేవు. విద్యతోపాటు నిరుద్యోగం ప్రబలుతూంది.

క్లుప్తంగా ఆంధ్రప్రదేశ్ వాస్తవిక పరిస్థితి ఇది. దేశమంతటి చిత్రముకూడా ఇంతే వుంది. వ్యవసాయ అభివృద్ధికి ముందు వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. తరచు కరువు నివారణకయ్యే ఖర్చులు వృథా కాకుండా చూడాలన్నా ఇది అవసరం. విస్తృతమైన పారిశ్రామిక అభివృద్ధికి పూనుకోవడంద్వారా నిరుద్యోగాన్ని పరిష్కరించాలి. ఆర్థిక తాహతులేని వారికే వుద్యోగాలు అనే ధర్మమును నెరవేర్చను వృత్తులను, కుటుంబ ఆదాయాలను లెక్కకు తీసుకోవాలి. మిగిలిన నదులపై వీలున్న ప్రాజెక్టులతోపాటు- విద్యుచ్ఛక్తిని వెనుకబడిన ప్రాంతాలకు వ్యక్తీకించాలి. ఇతర రంగాలలో ఇన్ష్యూరెన్సు వున్నట్లు క్రాపు ఇన్ష్యూరెన్సు స్కీము చేపట్టాలి.

ఇక ప్రాథమిక న్యాయమైన ఆర్థిక సంస్కరణలు నినాదాలతో-కాగితాలపైన కాకుండా ప్రమాణకరమైన విధంగా చేపట్టాలి. వ్యక్తిని కాకుండా కుటుంబాన్ని నిర్వచించి-భూసారమునుఅంచనావేసి తీవ్రమైన భూసంస్కరణలు అమలుజరపాలి. మిగిలిన భూమిని సమష్టిగా లేనివారు పనిచేసుకొనను ప్రభుత్వం తోడ్పడాలి. అలాగే పట్టణాల ఆస్తులు - ఇతర వృత్తులలోని ఆదాయాలను ఖచ్చితంగా, కఠినంగా సీలింగు పెట్టి కంట్రోల్ చెయ్యవలసి వుంటుంది. యీ సందర్భంలో పల్లెలకు - పట్టణాల ఆస్తుల పరిమితికి వ్యత్యాసాలు వుంచి అన్యాయం జరగకుండా చూడాలి. అలా కాక కులాలు-ప్రాంతాలు, ముఠాలు-వ్యక్తుల ప్రాతినిధ్యంతో మంత్రిమండలిని ఏర్పరచడమో-పార్టీని ఏర్పరచడమో సరిపోతుందని - నినాదాలు, శ్రీమతి గాంధీ ప్రభావం ఓట్లు తేగలవని భ్రమించితే బోల్తాపడక తప్పదు. ధరలు చుక్కలంటుతున్నాయి. బియ్యం అధికంగా పండించే ఆంధ్రలో కొరకదు. దానికే ధరలు అధికం కావడానికి కారణాలేమిటో విచారించాలి తాతియ

శ్రీ జి. సి. కొండయ్య

త్పర్యంగా తయారయి-తుదకు మీసేష్టరను సహితం వీధికెక్కించిన లంచాలు-పర్మిట్లు-లైసెన్సులు-కోటాలు-కంట్రాక్టు వగైరాల్లో దగా పిదికథలై పోయినాయి. కావున యీ విషయాల నిజానిజాలు తేల్చను నూతన ప్రభుత్వం ధైర్యంలో ముందుకు రావాలి. విచారణ సాగింది వాస్తవం ప్రజలు అర్థం చేసుకొనేట్లు చెయ్యాలి. అప్పుడే నూతన వుత్సాహం - తీవ్రమైన సాంఘిక, ఆర్థిక సంస్కరణలకు అవసరమైన ప్రజాబలం స్థానిక నాయకత్వం పార్టీకి, ప్రభుత్వానికి లభిస్తుంది ఇది జరగనప్పుడు కొత్త సీసాలో పాత సారాయిగా తయారయితే తిరిగి ప్రాంతీయ వైషమ్యాలు-కుల-ముఠా వైషమ్యాలే రాజకీయాలయి అరాచకానికి దారితీస్తుందని నూతనమంత్రివర్గం గుర్తించగలదని ఆశిద్దాము.

—

పుస్తక స్వీకారం

1. వేదాంత దేశికాచార్యులు
2. మేలుకొలుపు

(ప్రబోధ గేయం)

3. కట్టమ్మస్తోత్ర నక్షత్రమాల

పై మూడు లఘు కృతులు 'భాషా భూషణ' టూమాటి రామానుజులురెడ్డి గారిచే రచింపబడినవి. రెడ్డిగారు తిరుపతికి ఉత్తరమున 9 మైళ్ల దూరమునగల చివ్వాడ (శివవాడ) గ్రామవాస్తవ్యులు. బాల్యము నుండియు సాహితీ క్షేత్రమందు కృషి సాగించి దాదాపు 20 గ్రంథముల రచించినవారు.

1. శ్రీ వేదాంత దేశికాచార్యులు. వెల 0-65 పైసలు. ఇది కవితార్కిక సింహులు, విశిష్టాద్వైత మతోద్ధారకులు అగు శ్రీ వేదాంత దేశికుల జీవిత సంగ్రహము. వారి జననము, బాల్యము, విద్యాభ్యాసము, గ్రంథరచన, మతప్రచారము మొదలగు విషయములు సంగ్రహముగ చదువరుల కర్థమగునట్లు వచనములో వ్రాయబడినది. ఎల్లరు చదువదగినది. ఎడ నెడ అచ్చుతప్పులను కలవు.

2. మేలుకొలుపు. వె: 15 పైసలు. ఇది తెలుగు బిడ్డలను ప్రబోధించు మేలుకొలుపు పాటలరీతిలో వ్రాయబడిన 23 చరణములు గల గేయము. ఇందు ప్రాచీనాంధ్ర రాజ్యములు, ఆ రాజులు, వారి శౌర్యము, ఆంధ్రకవులు, కవయిత్రులు, సంఘ సంస్కర్తలు, స్వాతంత్ర్య సమర యోధులు మొదలగువారి నామములు స్మరింపబడినవి. 'ఆంధ్రప్రభ' సచిత్ర వారపత్రికనుండి పునర్ముద్రితము. గేయము ఆంధ్రబాలబాలికలకు కంఠస్థము చేయుదగి ఉత్తేజకరముగానున్నది.

3. కట్టమ్మ స్తోత్ర నక్షత్ర మాల. అమూల్యము: ఈ గ్రంథము నిజముగా అమూల్యమైనదే. ఇది రెడ్డిగారు తమ అభిజనమగు చివ్వాడ గ్రామ దేవతయగు 'కట్టెమ్మ'ను స్తోత్రముచేయుచు వ్రాసిన 27 గీతపద్యములుగల లఘుకృతి. ఆదిశక్తియగు పార్వతి వివిధ పట్టణాలలో, గ్రామల్లో కామాక్షి, కనకదుర్గ, త్రిపుర సుందరి, రాజరాజేశ్వరి, కాళి మొదలగు సంస్కృత నామములతో, పోలేరమ్మ, అంకాళమ్మ, ముత్యాలమ్మ, ముత్యాలమ్మ, కలగోలమ్మ, చెంగాళమ్మ మొదలగు తెలుగు పేర్లతో వెలసియుండుట అందరికెరిగిన విషయము. అట్లే చివ్వాడలో వెలసిన పార్వతియే కట్టమ్మతల్లి. ఇందలి 27 పద్యములకు కట్టెమ్మతల్లి అనునది మకుటమగుటచే ప్రతిపద్యమును నాల్గవచరణమున ద్వితీయాక్షరము ద్విత్వ మకార ప్రాసాక్షరముగా కూర్పవలసి వచ్చినది. ఇందు ప్రతిపద్యము కట్టెమ్మతల్లి మహిమను చాటుచు భక్తిరస పూరితమై యున్నది. ఇందు రెండవపద్యము 'నిన్ను లంక హృదిజ నిన్ను త్రిశోధ' అను మొదటిచరణమందు యతి తప్పినది. అట్లే 19 వ పద్యము 'బకమత్స్యము చెడగొట్టి, వ్యక్తిద్వేష' అను పాదమందు గణము తప్పినది. కొన్నిచోట్ల స్త్రీ లింగములకు పుంలింగ రూపములే కూర్చబడినవి. మొత్తముమీద తారావళి అప్రాంతీయులకేకాక, తదితరులకును పారాయణ యోగ్యముగ నున్నది.

కట్టెమ్మతల్లి మహిమను చాటుటకు రెండుపద్యములు—

హిందువుల దేవతల జూచి హేళనమ్ము
జేయు దొర క్రైస్తవుండు నిబెంతకరుగ
వెంది 'యారాతికాపూజ' యుందు రేగి
బొమ్మలాడె మదించి కట్టెమ్మతల్లి.

"ఏమిగర్వమో? నీవయినెక్కి త్రొక్కి
చింపులాడి యింటికి వాడు సేరగానె,
పక్షవాతాన కాల్చేయి పడి, నొగులుచు
నమ్మలించంగ దొడగె కట్టెమ్మతల్లి.

—కేసరి సుందరరామశర్మ.

★ ★ ★

తెలుగు సినిమా డైరీ-71

సినిమాజర్నలిస్టు శ్రీవాసిరాజుప్రకాశం 1971 సంవత్సరానికి తెలుగు సినిమాడైరి ప్రచురించారు. పుస్తకం అట్ట-గిట్ట,అచ్చు-గిచ్చు ముచ్చటగా వున్నాయి. పుస్తకంలో సినిమా తారల బొమ్మలుకూడ ఆకర్షకముగా వున్నాయి. తారల అభిప్రాయాలు, కొన్నివ్యాసాలు చదువతగినవే వున్నాయి. ప్రతివ్యాసం దగ్గర "బాపు" గీచిన బొమ్మలు సందర్భానుసారంగా, భావగాంభీర్యంతో నిండి ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయి.

సినిమాడైరి అన్నప్పుడు వ్యాసాలకంటే సినిమా పరిశ్రమకు సంబంధించిన సమాచారం ఎక్కువగా వుండటం అవసరం. ఆ అవసరం ప్రకాశం గుర్తించివుంటె బాగుండేది. 1971 కి సంవత్సరం ప్రారంభంలో డైరిని విడుదల చెయ్యటంలో అర్థముందిగాని, సంవత్సరం చివరిలో విడుదల చెయ్యటంలో ప్రకాశం అభిప్రాయం అర్థం కావటంలేదు.

డైరి వెల రూ 1-50. ప్రాప్తిస్థానం. కవితా ఇన్ డిస్ట్రిబ్యూటర్సు, 16.గోవిందు స్ట్రీట్, మద్రాసు-17.

—గ్రి. గో. రా.

—

పల్లెల వార్తావళి

(1వ పేజీకొరవ)

పొందాలని సంపోయిర్నారు. 1971-72లో వ్రత్తమంగా వ. జేసినవారికి తాను బంగారు పతకాన్ని బహూకరింగలనని శ్రీ వెంకట రామరెడ్డి వ్యక్తపరిచారు. జిల్లాపరిషత్ హెల్తు విజిటరు పి. వెంకమ్మ, పొన్నపూడి ఎ. ఎన్. ఎం. సంతోషమ్మగార్లకు సమితి ప్రెసిడెంటు బహుమతులు పంచారు.

ప్రారంభంలో ఫామిలీ ప్లానింగ్ డాక్టరు శ్రీ బి. అదిశేషారెడ్డి స్వాగతం చెప్పగా మెడికల్ ఆఫీసరు డాక్టర్ సుంకన్న వందన సమర్పణం చేశారు.

, , ,

కోవూరు సన్నకారు రైతులకు స్టేట్ బ్యాంకు రుణాలు పంపకంచేసే సందర్భంలో ఒకసభ జరిగింది. నెల్లూరు స్టేట్ బ్యాంకి టవున్ బ్రాంచి ఏజంటు శ్రీ ఎ. బి. గణేశన్ అధ్యక్షత వహిస్తూ, బ్యాంకు దత్తతపథకాన్ని వివరించారు. ఈపథకం ప్రకారం దత్తత తీసుకున్న గ్రామాల్లో వ్యవసాయానికే కాకుండ, చదువులు, పెండ్లిండ్లు, పరిశ్రమలు మున్నగువాటికి కూడా అప్పులివ్వాలనేది ఆశయమన్; కాని ప్రస్తుతానికి వ్యవసాయానికి మాత్రం ఇవ్వగలుగుతున్నామని శ్రీ గణేశన్ చెప్పారు. కోవూరు సమితిలో స్టేట్ బ్యాంకి పది గ్రామాలను దత్తతీసుకున్నదని, పదిలక్షల వరకు అప్పులివ్వనున్నదని వెల్లడించారు.

కోవూరు పంచాయితీ ప్రెసిడెంటు శ్రీ అత్తిపల్లి సుందరరామరెడ్డి మాట్లాడుతూ నాట్లు ఆలస్యంగా జరిగాయనే నెపంతో ఎకరాకు రూ 250 ల బదులు రూ 200 లే మంజూరుచేయడం జరిగిందని, ఇది రైతులకు నిరుత్సాహం కల్గించిందని విమర్శించాడు. నాట్లు ఆలస్యమైతే రైతులకు ఖర్చు ఎక్కువని, ఇకమీదనైనా ఈ విధంగా నిరుత్సాహం కల్గించవద్దని శ్రీ సుందరరామరెడ్డి స్టేట్ బ్యాంకివారికి విజ్ఞప్తిచేశారు.

ఫీల్డ్ ఆఫీసరు శ్రీ సుబ్రహ్మణ్యంకూడా ప్రసంగించాడు.

నాగమాంబాపురం రోడ్డు

రేబాల - నాగమాంబాపురంరోడ్డు వైభవాన్నిచూచి వి కిశోర్‌కుమారరెడ్డికి కవిత్వమే పొర్లివచ్చినట్లుంది! మన రోడ్లను, మన పరిస్థితులనుచూస్తే ఏడుపు, ఆ ఏడుపులోనే కవిత్వం వస్తుంటుంది- ప్రతిఒక్కరికీ!

అందరూ బస్‌వాళ్లను తిడుతుంటారు. ఈ కిశోర్‌మాత్రం ఆ దరిద్రపురోడ్డుమీద నడుస్తున్నందుకు ఆ బస్సుపట్ల సానుభూతి చూపుతున్నాడు! ఎలక్షన్ సంవత్సరం కాబట్టి ఆ రోడ్డును బాగుచేయడానికి గుంటలు తోలివున్నారట. గుంటలకు ఈ గుట్టలు తోడై రాకపోకలకు చాల ఇబ్బందిగావున్నదట. వాటిని తొలగించి పుణ్యంకట్టుకో మంటాడు. చెయ్యవలసినవారెవరో దయచేసి వినండి ప్రభూ!

"తాజ్‌మహల్‌ను చూచిన దానికంటే సంతోషంగావుంది!"

అమెరికాలోని 663 రోటరీజిల్లాకు చెందిన 6 మంది రొటేరియన్లు, వారి మిత్రులు మరో అర్గురు మొన్న 28 తేది విద్యానగర్‌ను, వాకాడు సంస్థలను సందర్శించి, ఎంతో ఆనందాన్ని వ్యక్తంచేశారు. పిల్లసూరూరుకు వచ్చేటప్పుడు ఏదో ప్రమాదం జరిగిందట. దాంతో గందరగోళమైపోయి, వాకాడు కార్యక్రమాన్ని రద్దుచేసుకున్నారట. కాని ఆఖరుకు వచ్చారట. ఆ సంస్థలన్నిటినిచూచి, అన్నివేల మంది విద్యార్థినీ విద్యార్థులు అంత క్రమబద్ధంగా అతిశీఘ్రంగా భోజనం చేయడం చూచి- మేము ఇక్కడకు రాకుంటే, చూడదగిన మహోన్నత సంస్థలను 'మిస్'చేసివుండే వాళ్ళం అన్నారట. వారిరాక సందర్భంలో జరిగిన సభలో ఈ రోటరీబృందం నాయకుడు శ్రీ లెస్లీ పి మేయర్ మాట్లాడుతూ "తాజ్‌మహల్‌ను చూచినదానికంటే ఈ సంస్థలను చూడడం మాకు ఎక్కువ సంతోషంగావుంది" అన్నాడు. ఇంతమంది విద్యార్థులను, అందులో పేదవిద్యార్థులను ఇండియాలోకాని, ప్రపంచంలో మరెచ్చటకాని చూడబోమేమోనని కూడా శ్రీ మేయర్ వెలిబుచ్చారు. ఆ బృందంలోని శ్రీ స్పార్‌సిల్ అనే ఆయన కూడా ఆ విధమైన ప్రశంసావాక్యాలే పలికారు.

బాలకృష్ణారెడ్డి - జనార్దనరెడ్డి ఇనవుని బాధ్యతలు పీకంగా నిర్వహిస్తున్న శ్రీపద్మనాభరెడ్డి ఈ బృందానికి స్వాగతం చెప్పి, సంస్థలన్నిటినీ చూపించి, పాట ఆటలతో వారికి ఆనందాన్ని గూర్చాడు. ప్రిన్సిపాల్ శ్రీ విశ్వనాథంగారు పద్మనాభరెడ్డికి బాసటగా వుండినారు.

కావలి సంతాపం


కావలి - ఎ. ఎన్. ఆర్. సాంస్కృతిక సంఘం వారు ప్రఖ్యాత కూచిపూడి నాట్యాచార్యుడు, చిత్రదర్శకుడు శ్రీ వేదాంతం రాఘవయ్య మృతికి సంతాప సభజరిపారు. శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారు అధ్యక్షించిన ఈ సభలో ఎన్. ఆర్. కుమారస్వామి, ఎ. కల్లయ్య, వద్దివులు సు వెంకటేశ్వర్లు రాఘవయ్యగారి ప్రతిభావిశేషాలనుగూర్చి ఉపన్యసించారు.

ఎక్కడైనా ఖర్చుకాని నిధులుంటే హరిజనవాడ మంచినీటిబావికి, జరగనుగుల్లి ..... ఎక్కనైనా ఖర్చుకాని నిధులుంటే పూరికివ్వండి, మేమునకాలంలో వినియోగం చేస్తామని కోరాడు. కోటసమితికి అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళిక ఒకటుంటుంది. నిధులిస్తే చేయగలిగిన శక్తి, సమర్థత వారికున్నాయి.

మంత్రిని తమ ప్రాంతంలో తిప్పడం, పరిచయం పెట్టుకోడమే వుద్దేశ్యం కాని, కార్యక్రమాలకేమంత ప్రాముఖ్యతలేదు. సమాజ మంటపాల ప్రారంభోత్సవం, ఎలిమెంటరీస్కూళ్ల వార్షికోత్సవాలు అంత ముఖ్యమైనవి కాదుగదా! మంత్రిగారు మెట్టు, అల్లంపాడు, పెంటపాడు, తక్కవరం, నెల్లిపూడి, వెంకటరెడ్డిపాళెం, పాలిచర్లవారిపాళెం సందర్శించారు. 36 హరిజనవాడలలోని ఫిల్టర్ పాయింట్ల ప్రారంభోత్సవ చిహ్నంగా మంత్రిగారు జ్యోతి వెలిగించారట. ఈ పర్యటనలో నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, పాదిలేటి వెంకటస్వామిరెడ్డి, బద్దెపూడి పేరారెడ్డి, పిట్ల వెంకటసుబ్బయ్యగారలుకూడా పాల్గొన్నారట.

, , ,

కలెక్టరు శ్రీ వీరరాఘవన్ 3 తేది కోట సమితిలోని కొన్ని కార్యక్రమాలలో పాల్గొన్నారు. వట్రగుంట రోడ్డుకు, కడివేడు హరిజనవాడ మంచినీటిబావికి, జరగనుగుల్లి పఠన మందిరానికి, పుచ్చారువారి పాళెం సమాజ మంటపానికి వీరరాఘవన్‌గారు ప్రారంభోత్సవం జరిపారు.



కొండుపాళెం శ్రీ దొడ్డి రామిరెడ్డి కుమారుడు ఆయుష్మంతుడు గోపాలరెడ్డి; మణ్ణేముత్తూరు శ్రీ బచ్చల రామరాఘవరెడ్డి కుమార్తె సౌభాగ్యవతి సుమతి.

వీరి వివాహం గత 29 తేది గూడూరులో జరిగింది.

, , ,

కావలి- అక్కినేని నాగేశ్వరరావు సాంస్కృతిక సంఘానికి శ్రీ ఎ. కల్లయ్య అధ్యక్షులుగ, శ్రీ బి. బి. బి. కృష్ణరావు కార్యదర్శిగా ఎన్నుకోబడినారు.

జన్నవాడ యువకులు

హరిజన దినోత్సవ సందర్భంలో యువక మండలి ప్రారంభించబడింది. ఆ సభలో బి. డి. ఓ. శ్రీ కె శ్రీనివాసరావు, బ్లాకు పౌరసంబంధ శాఖాధికారి శ్రీ ఎం. రామమూర్తి, వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ మోహనరావు యువకుల నుద్దేశించి మాట్లాడుతూ, సంఘాన్ని రిజిస్టరు చేసి, సేవా కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా వుద్బోధించారు.

యువకమండలికి శ్రీ పి. వి. సత్యనారాయణ అధ్యక్షులుగ, శ్రీ కె. వెంకటరామయ్య కార్యదర్శిగా ఎన్నుకోబడినారు.

కోట సమితిలో మంత్రి

రవాణా మంత్రి శ్రీ గోపాలనాయుడు 2 తేది కోటసమితిలో పర్యటించారు. కోట సమితి కార్యక్రమాలంటే పూసిన నలవ ఉంటావుంటాయి. ఇంకో విశేషమేమంటే- ఏసమయంలో ఎవరొచ్చినా, ఎంత రొచ్చినా ప్రారంభోత్సవానికో, పునాది రాయికో తయారుగా ఏదోఒకటి వుంటుంది. 2 తేది సభల్లో ఒకదానిలో సమితి ప్రెసిడెంటు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ, ...

సమితిరాజా శ్రీ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఓబిలి పంచాయతీ భవనానికి అర్థవిరాళం ఇచ్చేం కట్టినా అర్థరు రాలేదని కలెక్టరుగారి దృష్టికితెస్తూ, ఓడూరు పంచాయితీ భవనానికికూడా పర్మిషన్ ఇవ్వవలసిందిగా విజ్ఞప్తిచేశారు. సమితిలోని హరిజనవాడలకు ఎన్ని సమాజబావులు శాంక్షన్‌చేసినామార్చిలోగా పూర్తి చేయగలమనికూడా శ్రీ నివాసులు రెడ్డి చెప్పారు. ఇంకా అనేక కోర్కెలు కోరారు.

కాకుటూరు శివాలయం

ఇటుకరాయి చేకూరింది, ఇక్కనసన్నీ కావాలి. భక్తులైన దాతలు ఈ దైవకార్యానికి వుదారంగా సహాయపడ మని శ్రీ దండు వెంకురెడ్డి (కాకుటూరు పోస్టు, నెల్లూరు తాలూకా) విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంటికొక పుష్పమైనే ఈశ్వరునికొకదండ. తలా రూపాయి యిచ్చినా ఈ భగవత్కార్యం పూర్తి అవుతుంది.

జనవాణి

(2 వ పేజీకొరవ)

"శ్రీ వెంకటేశ్వర సుప్రభాతము" పదకవితా పితామహుండు శ్రీ అన్నమాచార్యులవారు రచించినది.

"శ్రీ వెంకటేశస్తోత్రము", ప్రతివాది భయంకర విరుదాంచితులయిన ఒక ఆచార్యులు రచించినది.

"శ్రీ వెంకటేశ ప్రపత్తి" లోని "ఈశానాం జగతోస్య వేంకటపతేః" అనే ప్రారంభ శ్లోకం వైష్ణవులలో వడగల సంప్రదాయ ప్రవర్తకులైన శ్రీ వేదాంత దేశికులవారి కనక ధారాస్తవంలోని మొదటి శ్లోకం. తక్కిన భాగమంతా వైష్ణవులలో తెంగల సంప్రదాయ ప్రవర్తకులైన శ్రీమణవాళ మహాముని వారి శిష్యులెవరో రచించినది.

"మంగళాశాసనం" శ్రీ మణవాళ మహామునులవారు రచించినది.

శ్రీ వేంకటేశ్వర సన్నిధిని విశ్వరూప సందర్శన సేవలో పఠించే ఈ స్తోత్ర చతుష్టయం మూడు నాలుగు సంప్రదాయాల సముచ్చయం. ఈ దేవాలయ నిర్వహణలో పూర్వం తెంగల వడగల పోట్లాటలు న్యాయస్థానాల కెక్కి, క్రమంగా తెంగలవారి పాలుపత్తే ఎక్కువయినప్పటికీ, విశ్వరూపసేన స్తోత్ర పద్ధతి అనూచానంకావడం వల్లనో ఏమో పూర్తిగా తెంగలవారి పద్ధతిగా మారలేదు.

వెంకటగిరి టవున్

-- రామావఝుల శ్రీశైలం.

200 రోజులైంది!

మేము టి ఎస్. ఎల్. సి. పరీక్షలు వ్రాసి నేటికి (నవంబరు 2 తేదికి) 200 రోజులు, అనగా 4800 గంటలైంది. రాష్ట్రంలో వున్నవి 36 స్కూళ్ళు; ఐనా మొత్తం విద్యార్థులు 1800 లకు మించి వుండరు. 170 వే మంది పదవతరగతి విద్యార్థుల పరీక్షా ఫలితాలు 60 రోజులలోనే వచ్చాయి. నూరవవంతుకూడాలేని మా ఫలితాలు ఇంతవరకు రాలేదు. 200 గంటలలో చంద్రమండలం పోయివస్తున్న రోజులివి. కంప్యూటర్లు మార్కులు వేస్తున్న దినాలివి. కాని మా ఫలితాలకుమాత్రం దిక్కడివాఱంలేదు. ఎంత దురదృష్టవంతులమండీ మేము!

—ఒక టి. ఎస్ ఎల్. సి. విద్యార్థి

కవితాగానం

(9 వ పేజీకొరవ)

అయ్యో రామచంద్ర, అసలు శ్రీరామన్నే
విస్మరించ కవిని విడిచిపుచ్చ
ఆంధ్రరాష్ట్రమునకు ఆ అయ్యబెట్టాడు
భిక్ష, లేకపోతె మోక్షమేః!

ఎత్తిపాడిదినారు ఏమేమొ అన్నారు
ఆడిపోసినారు అర్థగర్భి
తెంగ భావకవుల, తర్జనభర్జనల
అవసరంల, వారు ఆదికవులు!!

చదువులంతవమ్ము, శాస్త్రాలు గీస్త్రాలు
వల్లెవెయ్యవమ్ము వందలాది,
చెవికి యింపులేని కవనమ్ము కవనమ్మ?
రసవిహీనమైన రచన రచన?

కట్టు బొట్టు మార్పు. కాలేజి చదువల్లో
పెద్దమార్పు ప్రజల బుద్ధులందు
మార్పు ప్రతిదిగూడ మారితీరాల్సి వె
పాతప్లాను తీసి పారనూరు!

దేవుమావుగూడ కాఫీఫలారాలు
విందభోజనాలు నందపోరు,
పొడవు పొనవటంచు ప్రార్థనన్మానవమ్ము
అంధ్ర దొరతనమ్ము- ఇదొకపిచ్చి.

ప్రాంతాలాడబాక మగబిడ్డకోసంగ
వాయవెమ్మబాక, వరసపెట్టి
పురిటి అడగుంపు పోతావు కడతేరి
పామవు నేర్చుకోక పొమ్మురార!

అప్పనప్పులిస్తె డైపి వెడ్తేస్తారు,
దోచుకారు పెట్టె నాదిపెట్టె,
సేవచేసుకుంటె సేంట్సుర్యాంటిలా
అంతకంత బీకటింత లేదు!

నెల్లూరు సబ్‌జడ్జికోర్టులో

Ses. No. 358/68 E. P. 34/69

రాపూరు వెంకటసుబ్బారెడ్డి -వాది.

శిద్దన పెంచులురెడ్డి -ప్రతివాది.

ఈ నెంబరు డిక్రీబాకీగాను ప్రతివాది తాలూకు యిందు క్రింద వుదహరించిన షెడ్యూలుదాఖలా స్థిరాస్థిని పైకోర్టువద్ద 15-11-71 తేదిన పగలు 12 గం. మొ॥ 5 గం. లోపల యాలం జరుపబడును.

షెడ్యూలు:

నెల్లూరుజిల్లా ఆత్మకూరు తా॥ కచ్చిరి దేవరాయపల్లి మజరా ముత్తుకూరుగ్రామంలో కోరుమాగాణి నె 415 రుపట్టా సర్వే నెం. 627 యు 1-08 ట్లుకు సరియగు 0 417 హెక్టారులు.

వాదికిమ్మతు	రు. 1,000/-
అమీనా కిమ్మతు	రు. 2,000/-

—ఆర్ వి కృష్ణమూర్తి. వాది అడ్వకేటు.

నెల్లూరు సబ్‌కోర్టులో

O. P. No. 39/1970

పెరాళం తులశమ్మ -పిటిషనరు

1. యరతాల కొండమ్మవగయిరా -రెస్పాండెంట్లు

(4) మాదాల వెంకటస్వామి గారికి

యీనెంబరున పిటిషనరును పాపరుగా డిక్లేరు చేయమని దాఖలుచేసిన పిటిషన్ 26-11-71 తేదికి వాయిదాగాన సదరు తేది వుదయం 11 గం. హాజరయి ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల సదరు విషయం మీపరోక్షమున తీర్మానించబడును.

— కె. వి. రమణయ్య. పిటిషనరు అడ్వకేటు.

హుజూర్‌నగర్ డి.ము.కోర్టులో

E P. 21/1971 in O.S. 106/1969

కుక్కడపు బచ్చయ్య -డి హో.

అనంతు సైదయ్య -జె డి.

పై ఇ. పి. లో ప్రతివాదితాలూకు యీ క్రింద షెడ్యూలులో వివరించిన ఆస్తి 26-11-71 తేదిన పైకోర్టువారిచే పైకోర్టు ఆవరణలో బహిరంగముగా వేలం వేయబడును.

షెడ్యూలు:

నల్లగొండజిల్లా హుజూర్నగర్ తాలూకా సర్వవరం గ్రామంలోని పట్టానెం. 553, సర్వేనెం. 481/3 యు 1-98 ట్లు 0.80 హెక్టార్ల వల్లంభూమి. దీనికి హద్దులు: [తూ] కాల్వ. [ద] కొంతగాని మట్టయ్య భూమి. [ప] దోశేపల్లి నాగయ్యభూమి. [ఉ] ముక్కా దినగోపయ్య భూమి.

—ఎం.ఎం. నరసింహారావు, డి. హో. అడ్వకేటు.



పెంకటగిరి కాలేజి

(మొదటిపేజీకొరవ)

వ్యవహారం చలపతిరావు జూన్ 30 వతేది తర్వాతకూడా ప్రిన్సిపాల్‌గా కొనసాగాడు. అక్టోబరు 6 తేదిని హైకోర్టు చలపతిరావు రిట్ తోసివేసింది.

అదిమొదలు యుద్ధం! ఏదో విధంగా వెంకటగిరి కాలేజి ప్రిన్సిపాల్ పదవిని అంటిపెట్టుకొని వుండాలని చలపతిరావు; ఎట్టా అయినా విద్యార్థులగీకరం పాడాలని నరసింహారావు! హైకోర్టు తర్పు 18 వతేది చేరింది. దాన్నాధారం చేసికొని, లెక్చరర్ ఎ. ఎస్. కృష్ణారావును యిన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా నియుక్తుడిస్తూ ఆర్డరు పంపాడు నరసింహారావు. సోషైటి వుపాధ్యక్షుడు మాకాని వెంకటస్వామి ఆ ఆర్డరు చలపతిరావుకు జారీచేయడానికి, కృష్ణారావుకోటిని, కాలేజికి వెళ్ళారట. మందు వెంకటస్వామిగారు– అసలు నీవెవరు– అని అడిగాడట చలపతిరావు. ఆ తర్వాత కాసేపటికి ఆర్డరు తీసికోడానికి అంగీకరించాడట. వెంకటస్వామిని, కృష్ణారావును గదిలో కూచోబెట్టి, అయనవెళ్ళి స్టూడెంట్సును పిలిచి, వారికాల లెక్చరర్ చందాడట. స్టూడెంట్స్ రెచ్చిపోయారు. ఇదంకా చూచి వెంకటస్వామి, కృష్ణారావు ప్రిన్సిపాల్ గదిలోంచివెళ్ళి లైబ్రరీలో కూచున్నారట. అ లైబ్రరీ వారు చికిటికొట్టు. కొందరు విద్యార్థులు గబగబావచ్చి, ఆ లైబరీకి తాళంవేసికొని వెళ్ళిపోయారట. అతాళం ప్రిన్సిపాల్ గదికి వేసేదని, దబ్బిట అపుకి ప్రిన్సిపాలే ప్రోహ్రంది షంటాడని ఆకోపిస్తారు. ఏమైనేనేం– ఎడ్యుకేషనల్ సర్వీస్ సైకైట్ వైస్‌ప్రెసిడెంటు ఆచార్య ప్రిన్సిపాల్ విధార్థుంచేత వాళ్ళ చీకటి కొట్టులో బంధించడ్డారు. ఘర్షణలో పొట్టిపోయింది. ఎవరో వెళ్ళి ఎస్. ఐ. కి తెలియజేశారట. యస్. ఐ. కాలేజికివచ్చి తలుపులు తీయించాడట. ఈ రచ్చల్లో కొందరు విద్యార్థులు గిద్దర్ అనే లెక్చరర్ మీద చేయిచేసుకొన్నారటకూడా.

ఆ సమయంలో యూనివర్సిటీ పరీక్షలు జరుగుతున్నాయి. యూనివర్సిటి తరపున చీఫ్ కంట్రోలర్, యింకొకరు వచ్చి వున్నారు. వాళ్ళువుండగానే యీ ఘర్షణాంతమంతా జరిగింది. ఇంతకూ యిప్పుడీ కాలేజికి ప్రిన్సిపాల్ యెవరు, యెవరి పేరిట వ్యక్తపత్రాలు పంపాలి– అనే ధర్మసందేహం వాళ్ళకు కలిగింది. ఎందువల్లనో చలపతిరావునే ప్రిన్సిపాల్‌గా గుర్తించి, ఆయనకే పేర్లు పంపాలని తీర్మానించారట.

ఈ విధంగా పరిస్థితి చెయ్యిదాటిపోయింది. విద్యార్థుల దౌర్జన్యం యెప్పుడైతే యేర్పడిందో, అప్పుడిక యెవరూ అదుపు చేయలేనిపరిస్థితి అయింది. 14వతేది నుండి 18 వరకూ కాలేజి మూసివేస్తున్నామని కమిటీ నోటీసు పంపింది. ఆ నోటీసుచూచి, చలపతిరావు 25 తేదిదాకా కాలేజిలేదు అని యింకొక నోటీసు ఆర్డరు పంపించాడు; ప్రిన్సిపాల్ గదికి తాళం వేసుకొని వెళ్ళిపోయాడు; మళ్ళీ హైదరాబాద్ ప్రయాణం కట్టాడు.

19వతేది కాలేజితెరిచారు. ప్రిన్సిపాల్ గదిమాత్రం మూసివేసివుండింది. కాలేజి తెరిచినా విద్యార్థులందరూ రాలేదు ఈలోగా చలపతిరావు హైదరాబాద్‌లో ది. పి. ఐ. చుట్టూతిరిగి తనకు అనుకూలంగా ఒక ఆర్డర్ తెచ్చుకొన్నాడు. జి. ఓ. 1472-71 ప్రకారం, ది. పి. ఐ. లోగడ పంపిన వుత్తర్వు ప్రకారం చలపతిరావు ప్రిన్సిపాల్‌గా కొనసాగవలసింది– అని ది. పి. ఐ. ఆర్డరు వేశాడు. ఆ జి. ఓ. వ్యాకరం ప్రిన్సిపాల్‌ను వూడతెసే అధికారం కాలేజి కమిటీకి వుండదు. అయితే ఆ జి. ఓ. పుట్టింది సెప్టెంబరు 16 వతేది. అంటే చలపతిరావుకు కమిటీ వుద్వాసన శ్రీముఖం పంపడానికిముందే; కబట్టి అది మాకు అన్వర్తించదని వాదించాడు.

25 తేది కాలేజి రిటైపెట్టి అక్షయుందని నోటీసుబోర్డులోవేసిన చలపతిరావు 27 సాయంకాలం హైదరాబాదునుండి దిగాడు. తీరాగా కమిటీకార్యాలయమున కొంచరువెళ్ళి తాసిల్దారుకు పరిస్థితి వివరించారు. తాసిల్దారు చలపతిరావుకు వెళ్ళిపంపాడట. అయన తనప్రతి ధుంగా డెప్యుటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్, బి. సత్యనారాయణ అనేలెక్చరర్లను పంపాడట. ది. పి. ఐ. వత్తర్వులను ఖాతరుచేసేదిలేదు– అని నరసింహారావు లిఖితపూర్వకంగాయిస్తే చలపతిరావు కాలేజివదలి వెళ్ళిపోతాడని అయిద్దరు లెక్చరర్లు చెప్పారట. ది. పి. ఐ. ఆర్డరు మాకు అన్వర్తించదుగనుక దాన్ని అమలు జరిపేపుకు పీల్లేదని వెంకటస్వామి చెప్పాడట శాంతిభద్రతలకు భంగం వాటిల్లే ప్రమాదం యేర్పడవచ్చునని తాసిల్దారు సెలవులు పొడిగించారు. వేస్తవారం (4తేది) కాలేజి తెరవవలసివుండినది కాని మళ్ళీ యింకోవారం పొడిగించారని తెలుస్తూంది. చలపతిరావు హైకోర్టుతీర్పుమీద అప్పీలు ప్రయత్నాలు చేస్తున్నాడని వింటున్నాము.

–వాది.

★ ★ ★

చలపతిరావు ప్రిన్సిపాల్‌గా సవర్ధడని, కాలేజిఅభివృద్ధికి ఆయశక్తులా కృషి చేసినవాడనే పేరువుంది వ్యతిసంవత్సరం మంచిఫలితాలు వస్తున్నాయి. నిజానికి స్వల్పకాలంలో వెంకటగిరి కాలేజికి మంచి పేరుప్రతిష్టలు వొ గూడాయంటే అందుకు చలపతిరావు ముఖ్యకారకుడని చెప్పకోవాలి. అయన వ్యతిరేకులుకూడా అనూటకాదనడంలేదు. అయితే యిప్పటి అరాచక పరిస్థితికి అయన కారకుడౌతున్నాడు. అయన ప్రిన్సిపాల్‌గావద్దింది పర్మనెంట్ అనికాదు. మూడేళ్ళ లీవుమీదవచ్చాడు. లీవు అయిపోతానే అయనకు కాలేజిలో పర్మనెంట్ వుద్యోగం వుండనేవుంది; వెళ్ళిపోచ్చు. కాదు; వుండాలనుకొన్నాడు– సంకటికిగాదుమార్గం.కమిటీతో స్నేహంగావుండి, కమిటీ సుహృద్భావాన్ని మూరగొనవుండవచ్చు. తనను తీసిపారేస్తారేమోననే అనుమానం అయన్ను రాలాకాలం పీడిస్తున్నట్టుంది. అప్పటినుండీ అంతకు విరుగుడు కనిపెట్టడంలోనే అయన నిమగ్నుతయిఉన్నాడు. కాలేజి నిర్వహణలోవున్న లోపాలను డి. పి. ఐ. కి తెలుపుతానని వెదిరించాడట. ఇట్టా ట్టాక్ మెయిల్ చేస్తే లొంగిపోతారని అనుకొన్నట్టుంది. డి. పి. ఐ. కి పిటిషను పెట్టాడో, లేక పెట్టించాడోనని కొంద రంటున్నారు. డి. ఇ. ఓ. విచారణకు వచ్చాడట. అయితే అప్పుడు చలపతిరావు కాలేజికి వ్యతిరేకంగా యేమి చెప్పలేదు

వెళ్ళిపోవడానికేమిఅభ్యంతరంలేదు కాని, కమిటీకి నా వాదం వినిపించడానికి అవకాశం కావాలి– అంటాడట. ఎందువల్లనో కమిటీ అందుకు సుముఖంగాలేదు. కమిటీ సభ్యుల పట్ల చలపతిరావు దిగ్భ్రమ్మ వైఖరి చూపుతున్నాడని, అపరిచితతో వ్యవహరిస్తున్నాడని నరసింహారావువర్గం నుండి విన్నవించేరోపణలు. అక్కాధిక్యతా క్రాంతితో చలపతిరావు కమిటీ సభ్యులను చులకనచేసి మాట్లాడాడని వారికినుక.

పోతే, యిదంతా చలపతిరావు, కమిటీ తేల్చుకోవలసిన విషయం ఇందులో విద్యార్థుల పోక్యం అనవసరమే అయినా, చలపతిరావు విద్యార్థులను రెచ్చగొట్టాడం అంటున్నారు. చలపతిరావుమీద విద్యార్థుల్లోనే గాదు, టౌన్‌లోకూడా సానుభూతి వుంది. దాన్ని అయన దుర్వినియోగం చేస్తున్నాడేమోననే అభిప్రాయంకూడా వుంది.

హైకోర్టు తీర్పు యిలావుంది–

"The Petitioner has a lien in the parent College from which he was taken. He is entitled to go to the original institution where he has got a lien. If he finds that the order of termination is not valid he is at liberty to file a suit for damages." కోర్టును వెళ్ళించి చలపతిరావు. కాబట్టి కోర్టు తీర్పును అయన శిరసావహించవలసింది.

★ ★ ★

నరసింహారావుగారైనా కాస్త లౌక్యం మెరిగి మెలుకువగా వ్యవహరించివుంటే ఇంతరచ్చకెక్కేదికాదేమోనని కృష్ణజ్ఞులంటారు. విన్ పీరియడ్ పూర్తిగాకమునుపే నెలతీతం యిచ్చివంపవలసిననేరం చలపతిరావు ఏమిచేశాడుఅని విరప్రశ్నిస్తారు. చలపతిరావు వైఖరిని అర్థం చేసికొన్నతర్వాత, కావలి ఓల్వేరయ వారికో సంప్రతించి చల్లగా మెల్లగా గౌరవప్రదంగా చలపతిరావును వదిలించుకొని వుండవలసిందని మీరు అభిప్రాయపడుతున్నారు. పెద్ది పట్టు చలపతిరావే నంస్థ ప్రతిష్ట బుగ్గిపాలవుతుందనే విషయాన్ని నరసింహారావు గమనించలేకపోయాడని కాలేజి హితైషులు చెప్పుతున్నారు. కాలేజి స్థాపనకు, నిర్వహణకు తపస్సు చేసిన నరసింహారావు, ఈనాయి ఈ సమస్యను క్లిష్టంచేశాడనే అపవాదును గురియవుతున్నాడు. కాలేజి శ్రేయోభివృద్ధినైనా – ఇంకొక సంకల్పరమో అనుకొంటాం ప్రిన్సిపాల్‌గా చలపతిరావునుభరించివుంటే పోయేదేమిటని అడుగుతున్నవాళూ లేకపోలేదు.

★ ★ ★

ఇందులో కావలి విశ్వేశ్వరయ్యవారిపాత్ర కూడా సరళంగా వున్నట్టులేదు. వెంకటగిరి కాలేజి ఎంతగానో హృదయపూర్వకంగా కోరుకున్నవారైతే ఈగొడవంతా జరుగకుండా చూచివుండవచ్చు. చలపతిరావు లీన్ పీరియడ్ పూర్తి అయింది గనుక అయన్ను వెంటనే వెంకట్రమ్మగారి అదే శించివుండవచ్చు. అట్టా చేయకుండా, సైలెంట్‌గా చలపతిరావులీన్ పరోక్ష సంవత్సరం పొడిగించి, వాళ్ళానాళ్ళు జుట్టుపట్టుకొంటుంటే తమాషా చూస్తూ కూచున్నారు. తమకు అనుబంధసంస్థగా యేర్పడిన వెంకటగిరి కాలేజిమీద సవతి తల్లి ప్రేమనే ప్రదర్శించింది కావలి విశ్వేశ్వరయ్య.

★ ★ ★

ది. పి. ఐ. వైఖరికూడా అంతుబట్టకుండా వుంది. హైకోర్టు రిట్‌లో యేమో యెక్స్ పార్టీ అయ్యాడు. తర్వాత హైకోర్టు తీర్పు వచ్చినా దానికి విరుద్ధంగా ఆర్డర్లు జారీ చేశాడు.

–ఈ సమస్య యెట్టా పరిష్కారంకాలో తుందోగాని, ప్రస్తుతానికి వెంకటగిరి కాలేజి వ్యాపిష్ట గంగలో కలిసింది కొందరు కలెక్టరును కలుసుకొన్నారట. అమన గూడూరు సబ్‌కలెక్టరును వంపారట. గూడూరు సబ్‌కలెక్టరు రాజీ ప్రయత్నాలు చేస్తున్నారట్టగానీ, అవి ఫలించేట్టు లేవని వింటున్నాము. కాలేజి తెరవాలంటేముందు ప్రిన్సిపాల్ యెవ్వరైందీ తేలాలి. చలపతిరావు 'యిప్పటికీ నేనే ప్రిన్సిపాల్ను' అంటున్నట్ట – రైల్వే లో డ్రు చేశ్శిక గడగడలాడిరాగా!

★ ★ ★

ఒక సామాన్యుడు తన కుమార్తెపెళ్ళికి గాను దాచిపెట్టుకున్న వెయ్యిరూపాయలు ఈకాలేజికివిరాళమిచ్చి, రసీదుకాపీనుంచి పెళ్ళి చేయించిన వుదంతం యిక్కడ గుర్తుకు తెస్తున్నాము. అట్టా అతిసామాన్యులు మాన్యులై, వుదారంగా ఓదార్లిస్తే యేర్పడిన సంస్థ వెంకటగిరికాలేజి. స్థానికంగా అందరికి వ్యతిరేకత వుండినా, నరసింహారావువంటి కార్యకర్తల అకుంఠిత దీక్ష, అకామర్షియా కాలేజి పునాదులైనాయి; పరం పూస్తుందనే ఆశిద్దాము. ఇన్నాళ్ళు కాలేజి అభివృద్ధికి గమనిస్తూ వచ్చినందాము. కాని యీవారు అంతాకాలి పోయే ప్రమాదం యేర్పడింది వ్యక్తుల స్వార్థంతో పవిత్రమనస్థలి అంతమైపోయే దుర్గతి ప్రాప్తించింది. వ్యక్తులు ఎంతగొప్పవారైనా, యెంతసేవ చేసినవారైనా–సంస్థ శ్రేయస్సుకు ప్రమాదం వాటిల్లనివ్వకుండా తప్పుకోవడం మంచిది. అంతేకాని యీ పరిస్థితిలో అదంత సులభంగా జరగుతుందని అనుకోలేకున్నాము. ఎవరైనా పుణ్యాత్ముడు ఇరువురిమధ్య సామరస్యం సాధించి, ఈ విషమస్థితినుండి ఆసంస్థను కాపాడగలిగితే ప్రజలు సంతోషిస్తారు. విద్యాసంస్థలు మైనా విద్యార్థుల్లోనే రేగిన అలజడి వల్లాదిన తర్వాతే సాధ్యము, మందిది. దురదృష్టకరమైన ఈ పరిస్థితికి కారకులైనవారందరూ ఆవేశాలకు లోనుకాకుండా వ్యశాంతచిత్తంతో ఆలోచిస్తే సంస్థ బాగుపడుతుంది.

In the Court of the Dist. Munsiff of Chittoor.

E. P. No 105 of 71

O. S. No 163 of 60

Kodaganti Salamma ... D.H. M. Dasappa and another J Ds.

Take notice that the properties mentioned hereunder belong to the J Ds will be sold in court auction on 8-11-1971. Bidders are intend to bid.

SCHEDULE

Chittoor Dt. Chittoor Sub Dt. Chittoor Taluk property at Gollapalle near Ramapuram.

	Wet	S.No	Ex.	Cist.	Het
1.	,,	23/3	0-40	6-34	0-162
2.	,,	23/4	0-49	7-49	0-199

T. S. CHELLAPPAN,
Advocate for Decree holder.

కాకినాడ 1వ అడిషనల్ సబార్డినేట్ జడ్జివారి కోర్టులో

O S 31/1971

పానుగంటి సీతమ్మవెంకమ్మమ్మ సతళ్ళు; కాబ్బాపల్లి represented by its Executive officer. –వాది.

1. కంకణాలవల్లి సత్యనారాయణమూర్తి 2. సీతం సూరమ్మమ్మ సా॥ గోనేడ; 3. మండపాక పాపారావు సా॥ రామవరం.

వాదిగారి దేవస్థానంనకు ప్రతివాదులు 1967-68నుండి 1970-71సంవత్సరాలకు చెల్లవలసిన మర్రాబకాయి రాబట్టుకొనుటకుగాను వాదిగారు యీ నెంబరున దావాచేయగా, ప్రతివాదుల నవస్మరణార్థం 30-11-71 తేదికి వాయిదావేసినారు గాన 8వ ప్రతివాదికి ఏమైనా అక్షేపణ వున్నయెడల సైన్ధవారియెదుట బవాబుదారీతన కవసరం 10 గంటలకు స్వయముగాగాని లేక వకీలుద్వారాగాని హాజరై తెలియవర్చుకోవలెను. లేనియెడల ఎక్సపార్టీగా తీర్మానం చేయబడునని తెలియవర్చడమైనది.

—జి. యస్. గోపాలస్వామిశెట్టి

వాది అడ్వకేటు.

హైదరాబాదు లేఖ

(మొదటిపేజీకొరవ)

రెడ్డికి కాకతమకు విశ్వాస పాత్రుడైన అనగాని భగవంతరావుగారికి ఇచ్చారు. ఏ. మదన మోహన్ డాక్టర్ చెన్నా రెడ్డికి దూరమై చాలాకాలమైంది. అతనిని మంత్రి వర్గంలో చేర్చుకోడానికి కారణమేదో అనడంలో సందేహంలేదు.

జీవన బ్రహ్మానందరెడ్డి వర్గంలో సంచలనం కలిస్తున్నది. ప్రదేశ్ కాంగ్రెసు తమ చేతల్లోనుంచి పోయింది. అడ్‌హాక్ కమిటీలో ఎవరున్నా, వారి అనుకూలమైన వారు మాత్రం ఉంటారు. నూతి హోంమంత్రి జలగం వెంగళరావుగారికి పదవి పోయినా ఆంధ్ర ప్రాంతం శాసన సభ్యులలో చలుకు బడి పెద్దింది. రెడ్డివర్గ పు కాంగ్రెసు అధినాయకులు వ్యతిరేకులు కనుక వెంగళరావుగారికి ఈ వర్గం నాయకత్వం దక్కలు పరచబడినా ఆశ్చర్యపడ నవసరముండదు. ఈ మధ్య వెంగళరావుగారు బ్రహ్మానందరెడ్డిగారు సంప్రదింపులు చేస్తున్నారని తెలుస్తున్నది. వెంగళరావు కాంగ్రెసు అధ్యక్షుడు సంజీవయ్యగారికి కూడా సన్నిహితులుచ్యారు. దీన్ని దృష్టియోగంచుకొని వెంగళరావుగారిని ముందుకు త్రోయడానికి రెడ్డివర్గం తీర్మానించుకొని ఉండవచ్చును. ఈమధ్య వెంగళరావుగారికి ముఖ్యమంత్రి నరసింహారావుగారికి మధ్య స్నేహ సంబంధాలను పెంపొందించడానికి, అయన్ను మంత్రి వర్గంలో చేర్చించడానికి సంజీవయ్యగారు చాలా ప్రయత్నం చేసి విఫలుడయ్యారు వెంగళరావుగారు తమ మంత్రి వర్గంలో తమపట్ల అవచంచలమైన విశ్వాసం కలిగి ఉంటారన్న నమ్మకం నరసింహారావుగారికి లేదు. సంజీవయ్యగారు సూచించిన నన్నపనేని వెంకటరావుగారిని ప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ సమావేశ కర్తగా నియమిస్తే అది వెంగళరావు రాజకీయంగా బలాన్ని పుంజుకొనడానికి దోహదమవుతుందన్న సందేహం ముఖ్యమంత్రి మనసులో వున్నదనుకోవచ్చును. అందుకే నన్నపనేనిపల్ల ముఖ్యమంత్రి అంకగా అసక్తి చూపలేదంటున్నారు. ఈ విషయాన్ని ప్రధానమంత్రికాని, ఉమాశంకర్ దీక్షిత్ కాని ఏవిధంగా పరిష్కరిస్తారో చూడవలసి ఉంటుంది.

★ ★ ★

అడ్‌హాక్ కమిటీ సభ్యులపేర్లు వెలువడిన తరువాత మరో యిద్దరిని మంత్రి వర్గంలో చేర్చుకోవాలని ముఖ్యమంత్రి అఖిలపిస్తున్నట్టు తెలుస్తున్నది. ఇందులో ఒకరైనా తెలంగాణాకు చెందివుంటారు, మరొకరు అంధ్ర ప్రాంతానికి. ఈసారైనా నెల్లూరు జిల్లాకు ప్రాతినిధ్యం లభిస్తుందో లేదో తెలియదు. నెల్లూరు జిల్లానుంది ముఖ్యమంత్రిని కేంద్రంలో అధినాయకులను కలసుకున్నవారిలో హెచ్చుమంది వారిని చేర్చుకొనవద్దని చెప్పినవారేనట. గుంటూరునుంది చేబ్రోలు హనుమయ్య గారిని చేర్చుకునే అవకాశంకూడా లేకపోలేదు.

★ ★ ★

మంత్రి వర్గం ఇప్పుడిప్పుడే రాష్ట్ర సమస్యలగూర్చి శ్రద్ధ వహించడం ప్రారంభించింది. దీని నెదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య మళ్ళీ కలంధసలకు సంబంధించినది. ఒకవైపు తెలంగాణా ప్రభుత్వోద్యోగులు ఈ విషయమై హైకోర్టు తీర్పును అమలు చేయాలని కోరుతూవుండే, మరోవైపు ఆంధ్రోద్యోగులు తమ భవితవ్యంపట్ల ఆందోళన చెందుతున్నారు. అప్పుడే బ్రాన్చ్ పర్లు జరగనున్నాయని, తమ సీనియారిటీ ను తిరిగి తోడబోతున్నారని, ఈ చర్యలు తమకు హానికరమని వాపు దాస్తున్నారు. వారిలో కలిగిన అసంతృప్తిరిబ్బి చూస్తే, రెండేళ్లక్రితం తెలంగాణా ఉద్యోగులలె, వీరుకూడా పెద్ద పెట్టున ఉద్యమాన్ని లేవదీసినా ఆశ్చర్యపడ నవసరంలేదు ఉద్యోగుల ప్రాంతీయకరణ ఈ సమస్యకు పరిష్కారంగా బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం భావించింది. కాని దానితో ప్రాంతీయ విద్వేషాలు పెరుగుతాయేగాని సమగ్రభావం విస్మరణ చెందదు. ఇది చాలా సున్నితమైనసమస్య. దీని పరిష్కారం రాష్ట్ర ప్రభుత్వానికే కాక కేంద్రానికి గడ్డపరీక్ష.

Edited Printed and Published by N Sree Ramamurthy at The Zamin Ryot Press 170 Thipparajuvari Street, Nellore (A. P.)